08-05Pg1exHMNWJQE:Layout 1 08/05/23 1:17 AM Page 1

సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం fb.com/vaartha
PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 97, పేజీలు : 08+4 వెల : 6.50

మేఘాలయ అధికారపార్టీలో పిడిఎఫ్ విలీనం

చత్తీస్‌గఢ్‌లో 2వేల కోట్ల మద్యం అవినీతి

5లో

## బిజెపి, కాంగ్రెస్ హోరాహోరీ




అధికారాన్ని నిలబెట్టుకోవాలని బిజెపి, ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కర్ణాటక క్షేత్రంలో హోరాహోరీ పోరాడు తున్నాయి. ప్రధాని మోడీ, అమిత్‌షా, సోనియా గాంధీ సహా ఉభయులకు చెందిన అతిరథ, మహారథులందరు కర్ణాటకలోనే తిష్టవేసి తమ బల ప్రదర్శన చేస్తున్నారు. అసలు పరీక్ష ఇక రెండు రోజుల్లోనే.. ప్రచారానికి సోమవారంతో తెరపడుతోంది.

### కర్ణాటకలో పోటాపోటీగా ప్రచారం

### బెంగళూరు నగరం చుట్టేసి వచ్చిన ప్రధానిమోడీ

### డెలివరీబాయ్ వేషం కట్టి ప్రచారం నిర్వహించిన రాహుల్

### ఎన్నికల ప్రచారంలో రాహుల్ వెంట నడిచిన సోనియా

**బెంగళూరు, మే 7:** కర్ణాటక అసెంబ్లీ ఎన్ని కలకు ప్రచారగడువు సమీపిస్తున్న కొద్దీ ప్రధా న పార్టీలప్రచారం తారస్థాయికి చేరింది. భార తీయ జనతాపార్టీకే మళ్లీ అధికారం సాధించుకునే దిశగా బిజెపి ఆమూలాగ్రం తన బలం బలగాలను ఉపయోగిస్తోంది. మరోపక్క బిజెపి ప్రచార స్టార్‌గా రంగంలోకి దిగిన ప్రధానిమోడీ ఏకంగా రెండురోజుల పాటు 23 నియోజకవర్గాల్లో సుడి గాలి ర్యాలీ నిర్వహించారు. ముందురోజు 26 కిలోమీటర్లమేర 13 నియోజకవర్గాల్లో ఎన్నికల ర్యాలీ నిర్వహించిన ప్రధానిమోడీ ఆదివారంసైతం పదికిలోమీటర్లమేర మరో పదినియోజకవర్గాల్లో చుట్టివచ్చారు. అనంతరం నాలుగు బహిరంగసభల్లోకూడా ప్రసంగించారు. ఈసారి పర్యట నల్లో అభివృద్ధి అజెండాను పక్కనపెట్టి పార్టీలపై విమర్శలు పెరిగాయి. సుమారు వారంరోజులపాటు కర్ణాటకపైనే ఫోకస్‌పెట్టిన ప్రధానిమోడీ తన ప్రచారాన్ని మరింత ఉధృతంగానిర్వహించారు. ప్రచారానికి 48 గంటలముందు గడువు ముగుస్తున్నదశలో కాంగ్రెస్, బిజెపిలు రెండూకూడా పోటాపోటీగాప్రచారంనిర్వహించాయి. సోమ వారం సాయంత్రం ఐదుగంటలతోనే ప్రచారగడువు ముగుస్తుండటంతో ప్రధాన పార్టీలనేతలు తెరవెనుక ≫2

## టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

**పెండ్లిమర్రి, మే 7, ప్రభాతవార్త:** పెండ్లిమర్రి మండలం మాచనూరు గ్రామానికి చెందిన పొలతల అనూష అనే బాలిక శనివారం వచ్చిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో తను ఫెయిల్ అయినందుకు మనస్తాపంతో చెంది ఆదివారం ఉదయం తన ఇంట్లోని బాత్‌రూంలో ఉరి వేసుకొని చనిపోయింది. ఈ అమ్మాయి చౌటపల్లెలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతూ ఉంది. దుర్ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం రోజు వారి పనులకు వెళ్లి వచ్చి తల్లిదండ్రులు ఆంజనేయులు, తల్లి శాంతకుమారి కన్నీరు మున్నీరుగా విలపించారు. బాలిక ఆత్మహత్య గ్రామస్థులను కలచివేసింది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ రాజు సంఘటనా స్థలానికి వెళ్లి వారిని విచారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మణిపూర్ నుంచి తెలుగు విద్యార్థులు వెనక్కి

### ప్రత్యేక విమానాల్లో తరలింపునకు చర్యలు

### ఢిల్లీలో ఎపి విద్యార్థుల సహాయానికి కంట్రోల్ రూమ్

### విద్యార్థులను కాపాడుతామన్న మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,మే7,ప్రభాతవార్త ప్రతినిధి:** మణిపూర్‌లో భయానక పరిస్థితుల్లో ఉన్న ఏపీ విద్యార్థులను రాష్ట్రానికి రప్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలు చేపట్టాయి. అక్కడ వున్న తెలుగు విద్యార్థులను రాష్ట్రానికి రప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. మణిపూర్‌లో 150మంది తెలుగు విద్యార్థులున్నట్లు ప్రభుత్వం వద్ద సమాచారం ఉందని ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు భయపడాల్సిన పనిలేదని తెలిపారు. మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. అక్కడి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో హింస చెలరేగింది. గిరిజనులు, గిరజనేతరులమధ్య హింసాత్మక ఘర్షణలతో ఆ రాష్ట్రం అట్టుడుకుతొంది. ప్రార్థనా స్థలాలు, వాహనాలకు నిరసన కారులు నిప్పంటించి భారీగాఆస్తి, ప్రాణనష్టం కలిగించారు. మణిపూర్ ఎన్ఐటీ క్యాంపస్‌లో 150 వరకు ఏపీ, తెలంగాణాకు చెందిన తెలుగు విద్యార్థులు ఉన్నారు. వారిలో 70 మంది వరకు ఏపీకి చెందిన వారున్నట్లు అక్కడి విద్యార్థులు మీడియాకు సామాజిక మాధ్యమాల ద్వారా తెలిపారు. వారంతా అక్కడ దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. తమను ఆదుకోవాలని, కనీసం తాగేందుకు నీరు దొరకడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. వారి విజ్ఞప్తికి స్పందించిన ఏపీ సీఎం జగన్ ఇచ్చిన ఆదేశాలకు స్పందించి అధికార యంత్రాంగం తక్షణ సహాయక చర్యలు చేపట్టింది. ఇటు కేంద్రంతోను, మరో వైపు మణిపూర్ ప్రభుత్వం సంప్రదింపులు జరిపారు.. తెలుగు విద్యార్థులకు ప్రత్యేక విమానాల్లో ఢిల్లీ తరలించే ఏర్పాట్లు చేసారు. మణిపూర్ ఘర్షణలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ చదువుతున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు సహాయం అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసింది. మణిపూర్ ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నామని, అక్కడున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఏ


ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి బొత్స

సమాచారానికైనా కంట్రోల్ రూమ్‌లోని 011-2384016, 011-23387089 హెల్ప్‌లైన్ నెంబర్లకు ఫోన్ చేయుచ్చునని ఏపీ భవన్ అధికారులు సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు హెల్ప్‌లైన్ల నెంబర్లకు ఫోన్‌చేసి తమ పిల్లల సమాచారం అందజేయ వచ్చని పేర్కొన్నారు. మణిపూర్ అధికారులను సైతం సంప్రదించవచ్చని వెల్లడించారు. వారి ఫోన్ నెంబర్లు ఈ విధంగా ఉన్నాయి. మణిపూర్ అధికారులను సైతం సంప్రదించవచ్చని వెల్లడించారు, ఎంఎన్ మైఖేల్‌అకోమ్. ఐఆర్ఎస్ -839988292, రెహానుద్దీన్‌చౌదరి, జాయింట్‌సెక్రటరీ(హోంశాఖ) 9436034 077, పీటర్ సాలం, జాయింట్ సెక్రటరీ(హోంశాఖ)- 7005257 760, డాక్టర్ టీహెచ్ చరణ్‌జీత్‌సింగ్ .జాయింట్ సెక్రటరీ(హోంశాఖ) 87944 75406, డాక్టర్ మెయింగ్‌బమ్ వెటోసింగ్ డిప్యూటీ సెక్రటరీ(హోంశాఖ) 8730931414, ఎస్. రుద్రనయన్ సింగ్ డీఎస్పీ- 70855 17602 నెంబరుల్లో సంప్రదించవచ్చునన్నారు. ప్రభుత్వం ఇప్పటికే పౌరవిమానయాన శాఖను ఒప్పించి ప్రత్యేక విమానం సర్వీసు ద్వారా మణిపూర్‌లో ఉన్న ఏపీ విద్యార్థులను రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

## అమెరికాలోని మాల్‌లో కాల్పులు

### పోలీస్ అధికారి సహా 8 మంది మృతి

**వాషింగ్టన్, మే 7:** అమెరికాలోని ఓ మాల్‌లో దుండగుడు జరిపిన కాల్పులకు ఓ పోలీస్ అధికారిసహా 8మంది చనిపోగా, ఏడుగురు గాయపడ్డారు. అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసులు తెలిపారు. ఎదురుకాల్పుల్లో దుండగుడు కూడా హతమయ్యాడని పోలీసులు తెలిపారు. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్ నగరశివారు అలెన్‌లోని ప్రీమియర్ మాల్‌లో ఈఘటన జరిగింది. దుండగుడి ఆకస్మిక చర్య అక్కడ షాపింగ్ చేస్తున్నవారిని ఉక్కిరిబిక్కిరి చేసింది. అమెరికా కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం 3..36 సమయంలో ఓ వ్యక్తి మాల్ బయట కారు ఆపి కాల్పులు జరుపుతూ లోనికి ప్రవేశించాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు దుండగుడిపై కాల్పులు జరపడంతో అతడు చనిపోయాడు. మృతుల్లో ఐదేళ్ల చిన్నారి నుంచి 61 యేళ్ల వయసువారున్నారని పోలీసులు తెలిపారు. గాయపడినవారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు.

## విద్యుత్ బకాయిల ఫైల్స్ ఇవ్వండి

### కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నడుస్తున్న వివాదంపై తెలంగాణ హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న విద్యుత్ బకాయిలకు సంబంధించిన ఫైళ్లను సమర్పించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. ఏప్రాతిపదికన తెలంగాణ విద్యుత్ సంస్థలు బకాయిల సొమ్మును ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చారో వాటి వివరాలతో కూడిన ఫైళ్లను అందచేయాలని తెలిపింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సంబంధిత బకాయిల ఫైళ్లను అందచేసిన తదుపరి వాటిని పరిశీలించాకే తెలంగాణ పిటీషన్‌పై విచారణ చేస్తామని ≫2

## 'నీట్' పాట్లు! విద్యార్థులకు కనిపించిన చుక్కలు

### తనిఖీల పేరుతో నానా అవస్థలకు గురిచేసిన నిర్వాహకులు

### చెవికమ్మలు, ముక్కుపోగులను సైతం కత్తిరించిన వైనం



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నీట్ పరీక్షా కేంద్రాల వద్దలు ఆదివారం పలు పాట్లు పడ్డారు. అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించడానికి పలు నిబంధనలను పెట్టడంతో వారు పలు ఇబ్బందులు పడ్డారు. దేశవ్యాప్తంగా499 కేంద్రాల్లో వైద్యవిద్యలో ప్రవేశానికి నీట్ పరీక్షలను ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5.20గంటల వరకు నిర్వహించారు. ఏపీలో విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి పరీక్షా కేంద్రాల్లోను తెలంగాణాలో హైదారాబాద్, వరంగల్, కరీంనగర్ లోని పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్షలు జరిగాయి. పరీక్షా కేంద్రాల్లో ప్రవేశానికి వచ్చిన విద్యార్థులు ఆయా కేంద్రాల నిర్వాహకులు చుక్కలు చూపించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసి విద్యార్థులను లోపిలికి పంపించారు.
ఎవరైనా విద్యార్థులు లోహాలతో తయారు చేసిన ఉంగరాలు, ముక్కుపుడకలు ధరించి వస్తే వాటిని తొలిగింప చేసారు. విద్యార్థినీలకు పుట్టకతో వేసి, దాదాపు శరీరంతో అతుక్కుపోయే స్థితిలో ఉన్న చెవికమ్మలు, ముకు పోగులు కత్తిరించిన తరువాత లోపలకు పంపించారు.
విద్యార్థుల దుస్తులు, లోదుస్తులు కుడా విప్పి తనిఖీ చేసిగాని పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. ఈ పరిస్థితుల పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. నీట్ పరీక్షలకు విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించలేదు. పరీక్షలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగాయి.

## గ్రామ సచివాలయాల ద్వారా పౌర సేవల విస్తరణ



- ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు
- ప్రజల అర్జీలపై తక్షణ స్పందన ఉండాలి
- నిర్దేశిత వ్యవధిలో పరిష్కరించాలి: సిఎం జగన్

**విజయవాడ, మే7,,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ సచివాలయ వ్యవస్థద్వారా పౌర సేవలను మరింతగా విస్తరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణను అమలు చేస్తోంది. అన్ని సచివాలయాల్లో మీసేవలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ప్రతి రోజు లబ్దిదారుల అవసరతలను గుర్తించి, సంబంధిత దరఖాస్తులను నిర్దిష్ట వ్యవధిలో పరిష్కరించాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలు సమగ్రమైన దిశలో ప్రజలకు సేవలందించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రభుత్వం ఆర్థిక అడ్డంకులను, ఇతర సమస్యలను అధిగమించడానికి పాలనా వ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణలే కారణమన్నారు. రైతు భరోసాకేంద్రాలకు అనుసంధానంగా వాలంటీర్లను అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలిపారు. గ్రామాల్లో, అర్బన్ ప్రాంత వార్డుల్లో సచివాలయ వ్యవస్థ అమలులోకి వచ్చిన తరువాత సమర్థవంతంగా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకుని వెళ్తున్నామన్నారు. రేషన్ బియ్యం పంపిణీపై పర్యవేక్షణ, వివిధ రకాల పెన్షన్లు అందజేత, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు గ్రామ/వార్డు వాలంటరీ వ్యవస్థ వినియోగిస్తున్నామన్నారు.
మరింత మెరుగైన రీతిలో గ్రామీణ సచివాలయ వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్రంలో పాలనా వ్యవస్థలో మౌలిక మార్పులు, గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థల పనితీరు తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల రాష్ట్రం సుస్థిర సమగ్రాభివృద్ధిని సాధించేందుకు ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17లక్ష్యాలను అందుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నారు. ఈ లక్ష్యాలను చేరకునే క్రమంలో ఐక్యరాజ్యసమితి, అనుబంధ విభాగాలు సహా ప్రపంచస్థాయి సంస్థల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ప్రజల ముంగిటకు పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చే క్రమంలో గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తున్న పాత్ర అపూర్వమన్నారు. ఇందుకు గ్రామ వాలంటీర్లు స్వచ్ఛందంగా అందిస్తున్న సేవలకుగాను వారిని గౌరవించుకోవాల్సి వుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశలో ముందుకు సాగాలన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ సచివాలయాల్లో డేటా క్రోడీకరణను ఒకరికి అప్పగించాలన్నారు. గ్రామ సచివాలయాల్లో ఉండే డిజిటల్ అసిస్టెంట్‌కు ఈ బాధ్యతలను అప్పగించాలన్నారు. మండల స్థాయిలో ఉన్న ఉద్యోగి దీన్ని పర్యవేక్షించాల్సి వుంటుందన్నారు. ఇది ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కీలకమైన నిరంతర ప్రక్రియగా జరగాల్సి వుందన్నారు. రైతు భరోసా కేంద్రాల పట్ల డేటా క్రోడీకరణ అంశంపై పూర్తి దృష్టిని పెట్టాలన్నారు. రైతుభరోసా కేంద్రాల్లోచేస్తున్న ఈ- క్రాపింగ్ వంటి డేటానుకుడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ-క్రాపింగ్‌పని తీరును తెలుసుకోవచ్చునన్నారు. ఆయావ్యవస్థల పాలన, పనితీరు సమర్థవంతంగా ≫2

## వానముంపులో 'వెలిగొండ'


ఆదివారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఆదిమూలపు

### సొరంగాల వద్ద నిలిచిన వర్షపు నీటిని మరికొన్ని మోటార్లు పెట్టి తోడివేయండి

### కరెంట్ మరమ్మతులు చేసి నిలిచిపోయిన సొరంగం పనులు పునరుద్ధరించండి

### వెలిగొండ ప్రాజెక్టు అధికారులను ఆదేశించిన మంత్రి ఆదిమూలపు సురేష్

**పెద్దదోర్నాల, మే 7, ప్రభాతవార్త :** శ్రీశైలం ప్రాజెక్టు డ్యాం ఎగువ భాగంలో ఉన్న కొల్లం వాగు వద్ద ఎగువ అటవీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వెలిగొండ ప్రాజెక్టు సొరంగాల ద్వారా వచ్చి చేరిన వర్షపు నీటిని యంత్రాలతో తోడువేసి కరెంటు మరమ్మత్తులు చేసి నిలిచిపోయిన వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. పెద్దదోర్నాల మండలం కొత్తూరు వద్ద వెలిగొండ ప్రాజెక్టు మొదటి, రెండు టన్నెల్‌ను శనివారం సందర్శించి వరద నీటిని పరిశీలించారు. వర్షపు నీరు ఇలా రావడం ఆనందం కలిగించినప్పటికి ఒక వైపున ఈ కారణాలతో నిలిచిపోయిన పనులతో ఆందోళన కలిగిస్తుందని, కేవలం వర్షపు నీరు మాత్రమే ఎక్కడో కొల్లం వాగు నుంచి సొరంగాల ద్వారా రావడం ఆనందం కలిగిస్తుంది అన్నారు. అదే శ్రీశైలం డ్యాం కు చేరుకున్న వరద నీటితో హెడ్ రెగ్యులేటర్ ద్వారా వరద నీరు వస్తే ఎంతో సంతోషం కలిగిస్తుందని ఆయన తన్మయం వ్యక్తపరిచారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొల్లం వాగు వద్ద నుంచి ≫2

## విలువల రాజకీయాలకు స్ఫూర్తి రోశయ్య

### తెనాలి విగ్రహావిష్కరణలో మంత్రి నాగార్జున


ఆదివారం తెనాలిలో రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి మేరుగ తదితరులు

**తెనాలి, మే 7, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజకీయాల్లో విలువలతో కూడిన రాజకీయాలకు స్ఫూర్తి కొణిజేటి రోశయ్య రాజకీయ జీవితమేనని రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మెరుగ నాగార్జున కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పేర్కొన్నారు. వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన సత్రం కమిటీ చైర్మన్ నూకల వెంకట వేణుగోపాలరావు పర్యవేక్షణలో కమిటీ సభ్యుల సహకారంతో ఆలయానికి ఆగ్నేయం వైపున జిలేబి కొట్ల బజారు, బోసురోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన మండపంలో అపరచాణుక్యుడు కొణిజేటి రోశయ్య నిలువెత్తు కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం ప్రజాప్రతినిదులు, ఆర్యవైశ్య ప్రముఖులు సమక్షంలో ఆది ≫2

08-05Pg2exHMNWJQE:Layout 1 08/05/23 1:21 AM Page 1





ఆదివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన జరుపుతున్న రెజ్లర్లకు మద్దతునిచ్చిన రెజ్లర్ వినేష్ ఫోగట్

# రాజకీయాలకు స్ఫూర్తి రోశయ్య

≫వారం ఉదయం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పంచామృతాలతో రోశయ్య కాంస్య విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన క్రమంలో రోశయ్య పెద్ద కుమారుడు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జునలు రోశయ్య కాంస్య విగ్రహానికి గజమాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో కొణిజేటి రోశయ్య రాజకీయ ప్రస్థానం ఆదర్శ వంతంగా కొనసాగిందన్నారు. తన నియోజకవర్గంలో ప్రాధాన్యతను సంతరించుకున్న రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటులో తోడ్పాటు నందించిన నూకల వెంకట వేణుగోపాలరావు, నంబూరు కృష్ణమూర్తి జన్మస్థలం కూడా తన నియోజకవర్గమే కావడం తనకు ఆనందంగా ఉందన్నారు.

తెనాలిలో అపరచాణుక్యుడు రాజకీయ మేధావి కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరమని ఈ ప్రాంతం నుంచి రాజకీయాల్లో రాణించాలనుకునే వారికి పార్టీలు ఏవైనా రోశయ్య రాజకీయ ప్రస్థానం స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఆదర్శ ప్రజానాయకుడు కొణిజేటి రోశయ్య ఆశయాలను ఆర్యవైశ్య సంఘీయులు ముందుకు తీసుకువెళు తున్న తీరు ముదావహమన్నారు. ఆదర్శ ప్రాయమైన రాజకీయ జీవితం గడిపి తనకు లభించిన పదవులకు వన్నె తెచ్చిన కొణిజేటి రోశయ్య మాలాంటి వారికి ఆదర్శప్రాయులన్నారు. జెబిటి కొట్ల బజారు జన నుండి కొణిజేటి రోశయ్య మార్గంగా పిలవబడుతుందని ఈ మార్గానికి ముఖద్వారం ఏర్పాటు చేయడంలో కూడా తన వంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. స్వతం కమిటీ ఛైర్మన్ నూకల వెంకట వేణు గోపాలరావు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట చేయాలన్న తలంపు రావడంతో నంబూరు వెంకట కృష్ణమూర్తి వితరణతో విగ్రహాన్ని ఇవ్వడం జరిగిందని, మందిర నిర్మాణం తన వంతుగా చేపట్టడం జరిగిందని అన్నారు. విగ్రహ ఏర్పాటు విషయంలో జెబిటి కొట్ల బజారును కొణిజేటి రోశయ్య మార్గంగా కౌన్సిల్ లో తీర్మానించే విషయంలో తోడ్పాటును అందించిన ఎమ్మెల్యే శివకుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు రోశయ్య కాంస్య విగ్రహానికి వెంత పుష్పులలు నివాళులర్పించారు. అదే విధంగా టిడిపి నాయకులు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పొన్నూరు నాగసూర్య శేఖర్, గాంధీ ఆత్మీయ వ్యవస్థాపకులు వజ్జల రామలింగాచారి, సంగిరెడ్డి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేసు శ్రీనివాస రావు, ఉప్పల వరదరాజులు, మద్దాలి శేషాచలం, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పార్టీలకు అతీతంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# హోరా హోరీ

≫రాజకీయాలు షురూచేస్తున్నారు. ఓటు బ్యాంకును పటిష్టంచేసుకునేందుకు తాపత్రయపడుతున్నారు. నియోజకవర్గాలవారీగా అభ్యర్థులతోపాటు బాధ్యులకు ఎన్నికల విధులు అప్పగించారు. ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు మాజీ ఎంపి రాహుల్‌గాంధీ సైతం నియోజకవర్గాలను చుట్టివస్తున్నారు. అన్నింటికంటే సుదీర్ఘకాలం పాటు ఎన్నికల ప్రచారానికి ఆరోగ్యకారణాలరీత్యా దూరంగా ఉన్న ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈసారి కర్ణాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్‌తో పాటు పాల్గొన్నారు. ఆమెతోపాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, కెపిసిసి చీఫ్ డికెశివకుమార్, ఎఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్, మాజీ సిఎం సిద్ధరామయ్యఇతర అగ్రనేతలందరూ ప్రచారంలో తోడునిలిచారు. ఓటర్లను ఆకర్షించేందుకు రాహుల్ డెలివరీ బాయ్ వంటివేషాలు కూడా కట్టి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంచేసారు. ఇక ఇతర పార్టీలపరంగా ప్రచారం జరిగినా ప్రధానపోటీ ఈరెండు పార్టీలమధ్యనే జరిగింది. ఇక మూడోపార్టీగా ఉన్న జెడిఎస్ ఈసారి ప్రచారంలో వెనుకబడిందనే చెప్పాలి. పార్టీ అధ్యక్షుడు మాజీ సిఎం కుమారస్వామి, మాజీ ప్రధాని దేవెగౌడ తదితరులతోపాటు ఇతర కీలక నేతలుప్రచారంచేస్తున్నారు. పలువురు కన్నడ నటులు కూడా ఈ రెండుపార్టీలతరపున అభ్యర్థులకోసం ప్రచారంనిర్వహించారు. ఏపార్టీ అధికారంలోకి వచ్చినా తమ పార్టీ మద్దతు తప్పదని సంకీర్ణ ప్రభుత్వం ఖాయం అన్న ధీమా జెడిఎస్‌లో వ్యక్తంఅవుతోంది. ఎన్నికల సర్వేలు ఓపక్క కాంగ్రెస్‌పార్టీకే ఓటర్లు అనుకూలంగా ఉన్నారని బాహాటంగానే చెప్పాయి. దీనితో బిజెపి ఫోకస్ మరింతపెరిగింది. కర్ణాటకలో ప్రభుత్వంపై వ్యతిరేకత భారీ ఎత్తున ఉన్నట్లు గుర్తించింది. దీనికితోడు ఓటర్లలో నెలకొన్న నిరుద్యోగం, పేదరికం కూడా పార్టీని ఓటమి పాలుచేయగలవన్న భావన వ్యక్తం కావడంతో వేలకోట్లు ప్రాజెక్టులరూపంలో కుమ్మరించి ఉపాధికల్పనకు పెద్దపీటవేసింది. మొత్తం 224 అసెంబ్లీస్థానాలకు ఒకేరోజు ఎన్నికలు నిర్వహిస్తుండటం, 12వ తేదీనే ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిర్ణయించడంతో ఇపుడు ప్రధానపార్టీలన్నీ తమ ఓటుబ్యాంకును పరిరక్షించుకునే కార్యక్రమంలోపడ్డాయి. ప్రస్తుత అసెంబ్లీలో భారతీయ జనతాపార్టీకి 119 మంది ఎమ్మెల్యేలుండగా కాంగ్రెస్‌పార్టీకి 75, జెడిఎస్‌కు 28 స్థానాలున్నాయి. ఇపుడు పార్టీప్రతిష్టాత్మకంగాతీసుకుంటున్నందున ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అత్యంత కీలకంగా మారాయి. మెజార్టీమార్కు 113 స్థానాలు దాటి కనీసం 120 స్థానాలైనా దక్కించుకోవాలనే కృషిలో ఇపుడు పార్టీలు తహతహలాడుతున్నాయి. గతంలోజరిగిన తిరుగుబాటుతరహా ఎదురయినా కూడా ప్రభుత్వానికి ఢోకాలేని విధంగా సీట్లు సాధించే లక్ష్యంతో ప్రధానపార్టీలు కృషిచేస్తున్నాయి. కర్ణాటక గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలన్నీ కూడా ఇపుడు పార్టీల జెండాలతో రెపరెపలాడుతున్నాయి. మోడీ పర్యటన సందర్భంగా బెంగళూరు నగరాన్ని కాషాయ మయం చేసేసారు.

# నేడు హైదరాబాద్‌కు ప్రియాంకగాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే7:** ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ టూర్ షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నాయి. సోమవారం సాయంత్రం 3.30 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేటకువస్తారు. బేగంపేట నుంచి రోడ్డు మార్గాన ఎల్బీనగర్ చౌరస్తాకు చేరుకుంటారు. అక్కడ శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళి అర్పిస్తారు. ఎల్బీనగర్ నుంచి సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకుంటారు. సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ సంఘర్షణ సభలో ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ఇటీవలి కాలంలో వివిధ ప్రామాదాల్లో చనిపోయిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు బీమా సాయం అందించనున్నారు. ప్రియాంక ప్రసంగం 20 నుంచి 25 నిమిషాల పాటు ఉంటుంది. సభ ముగిసిన తర్వాత... బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనమవుతారు. ప్రియాంకగాంధీకి తెలంగాణలో ఇది తొలి రాజకీయ సభ కావడంతో విజయవంతం చేసేందుకు పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ఉన్న ప్రియాంక ఆ రోజు తనకున్న టైట్ షెడ్యూల్‌తో అతి తక్కువ సమయం మాత్రమే తెలంగాణకు కేటాయించగలిగారు. ఒక విధంగా ఆమె సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మొత్తంగా సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే యువ సంఘర్షణ సభలో ప్రియాంకగాంధీ 45 నుంచి 50 నిమిషాల పాటు గడపనున్నట్లు వెల్లడించారు. ప్రియాంక సమక్షంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, పిసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారు. బట్టి పాదయాత్ర ముగింపులో ఉంది. ఆదివారం రాత్రి నగరంలోని ఎల్‌బినగర్‌కు చేరుకుంది. సోమవారం ఉదయం ఎల్‌బి నగర్ నుంచి సరూర్‌నగర్ వరకు పాదయాత్ర చేస్తారు.



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం కర్ణాటకలోని కమలాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చిత్రం

# ఫైల్స్ ఇవ్వండి

≫ స్పష్టం చేసింది. అనంతరం విచారణను జూన్ 9వ తేదీ నాటికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారంజీలతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి విద్యుత్ వినియోగానికి సంబంధించి బకాయిల రగడ ఇరు రాష్ట్రాల మధ్య ఏర్పడింది. విద్యుత్ వినియోగించినందుకుగాను తమకు తెలంగాణ ప్రభుత్వం దాదాపు 7 వేల కోట్ల రూపాయల మేర బకాయిలను చెల్లించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. విద్యుత్ ఉత్పత్తి సరఫరా నిమిత్తం చెల్లించాల్సిన బకాయిలు తాలూకా అసలు 3,441.78 కోట్ల రూపాయలు, దీన్ని చెల్లించకుండా జాప్యం చేసినందుకుగాను సర్ చార్జి తదితర వాటికింద మరో 3,315.14 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 6,756.92 కోట్ల రూపాయలను చెల్లించాలని తెలంగాణ విద్యుత్ సంస్థలకు 2022 అగస్టు నెలలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులపై తెలంగాణ విద్యుత్ సంస్థంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం కూడా హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటీషన్ ఇటీవల విచారణకు వచ్చింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ కేంద్రానికి బకాయిల వివరాలను సమర్పించాలని ఆదేశించింది.

# పది నియోజకవర్గాల్లో మోడీ ఎన్నికల మెగార్యాలీ!

**బెంగళూరు, మే 7:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ ప్రధానిమోడీ తన ఫోకస్ మొత్తం రాష్ట్రంపైనే పెట్టారు. ముందురోజు 26 కిలోమీటర్లమేర ర్యాలీ నిర్వహించి 13 నియోజకవర్గాలను కవర్‌చేసిన ప్రధానిమోడీ ఆదివారం కూడా పదినియోజకవర్గాలపరిధిలో ఎన్నికల ర్యాలీనిర్వహించారు. నీట్ పరీక్ష జరుగుతుండటంతో విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ర్యాలీని కుదించారు. పదికిలోమీటర్లమేర ర్యాలీని ఆదివారం నిర్వహించారు. పోలింగ్‌కు మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్న తరుణంలో బిజెపి రాష్ట్రంలో తన పట్టును ఎలాగైనా కొనసాగించేందుకు తాపత్రయ పడుతోంది. మరోపక్క కాంగ్రెస్‌పార్టీకి ఎన్నికల్లో ఆదరణ పెరుగుతోందని ప్రభుత్వ వ్యతిరేకత ప్రజలను కాంగ్రెస్‌వైపు మళ్లిస్తోందన్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మోడీ తనవంతుగా విస్తృత ప్రచారంనిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం పది గంటలకు కెంపెగౌడ విగ్రహం వ్దనుంచి బయలుదేరింది. హెచ్ఎఎల్ రెండో స్టేజ్, ఓల్డ్‌మద్రాసురోడ్డుమీదుగా ట్రినిటీ సర్కిల్‌కు చేరి 11.30 గంటలకు ముగిసింది. బెంగళూరు వ్యవస్థాపకుడు కెంపెగౌడ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం సెంట్రల్ బెంగళూరులో ర్యాలీనిర్వహించి ఐదునియోజక వర్గాలను చుట్టుముట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై మోడీ ర్యాలీతీసారు. కేంద్ర సహాయ మంత్రి రాజ్‌చంద్రశేఖర్, బెంగళూరు సెంట్రల్ ఎంపి పిసి మోహన్‌లు మోడీ వెంట పర్యటనలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం బిజెపి ఏర్పాటుచేసిన నాలుగు బహిరంగసభల్లో ప్రసంగిస్తారని బిజెపి నేతలు వెల్లడించారు. కర్ణాటక ఎన్నికలకు మే పదవ తేదీ వెళుతుంది. లెక్కింపు మే 13వ తేదీ నిర్వహిస్తారు.

## SINGAM KUIL BLUE SUNDAY

DrawDate on:07/05/23

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:185 | DAY - KUIL SERIES Dr No:185 |
| 1st Prize Rs.100000/- 639752 | 1st Prize Rs.100000/- 485623 |
| 2nd Prize Rs.7000/- 84137 | 2nd Prize Rs.7000/- 69042 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12719 17221 17453 19597 24218 | 11361 11441 13744 29538 37191 |
| 25152 28184 61293 73963 77854 | 46308 56968 81813 86250 91977 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0272 1416 2391 5410 6177 6562 6695 | 0130 1258 3516 4679 5475 6099 6184 |
| 7234 9809 9984 | 6838 6918 9271 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0454 4745 6432 6653 7318 7512 7805 | 2202 2276 4911 5545 7410 7678 8144 |
| 7948 8252 9629 | 8511 8792 9273 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0358 0948 2467 4719 5934 7535 8894 | 0117 1808 2993 4991 6059 7526 9249 |
| 0418 0964 2834 4814 6079 7677 9205 | 0271 1867 3044 5153 6100 7566 9345 |
| 0459 1070 2973 4893 6259 7755 9343 | 0322 1899 3099 5252 6332 7656 9362 |
| 0558 1313 3004 4934 6531 7764 9361 | 0360 1984 3267 5273 6431 7707 9407 |
| 0601 1339 3088 4962 6666 7938 9411 | 0393 2004 3323 5334 6512 8023 9625 |
| 0609 1516 3109 5047 6741 7986 9535 | 0429 2014 3388 5445 6522 8026 9661 |
| 0610 1538 3111 5269 6939 8083 9627 | 0606 2364 3486 5464 6667 8053 9669 |
| 0640 1793 3714 5272 7026 8240 9745 | 0646 2521 3616 5566 6724 8269 9776 |
| 0714 1836 4016 5338 7136 8303 9815 | 0755 2535 3719 5631 6881 8423 9894 |
| 0717 2179 4124 5398 7153 8584 9830 | 0899 2751 3844 5722 7019 8434 9954 |
| 0767 2194 4145 5661 7198 8670 | 0926 2758 4339 5727 7174 8506 |
| 0787 2214 4370 5819 7228 8680 | 1296 2774 4381 5746 7202 8821 |
| 0800 2233 4453 5833 7383 8719 | 1458 2901 4412 5757 7311 8911 |
| 0864 2238 4560 5842 7408 8742 | 1587 2960 4443 5800 7363 8998 |
| 0895 2313 4659 5851 7502 8745 | 1644 2964 4591 5842 7462 9157 |

## ROSA DEAR SILVER SUNDAY

DrawDate on:07/05/23

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:185 | DAY - DEAR SERIES Dr No:185 |
| 1st Prize Rs.100000/- 779387 | 1st Prize Rs.100000/- 536244 |
| 2nd Prize Rs.7000/- 54907 | 2nd Prize Rs.7000/- 47736 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07682 14903 15467 47743 51573 | 03474 12476 21150 25707 40370 |
| 56100 59288 61760 81304 99168 | 53083 65249 82466 85404 90826 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0466 1742 1834 3022 3181 4586 6149 | 0177 2023 2487 2852 3087 4033 4335 |
| 8136 8437 9268 | 6568 7166 9617 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0875 3329 4544 5027 5261 7677 7855 | 0348 1439 4441 7137 7320 7367 8025 |
| 8134 8442 9884 | 8392 9423 9934 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1565 2556 3707 5432 7569 9002 | 0027 1608 3213 4579 5885 7384 9127 |
| 0312 1659 2646 3739 5472 7607 9016 | 0077 1793 3283 4589 5926 7470 9203 |
| 0348 1672 2665 3935 5750 7643 9057 | 0316 1865 3358 4803 6002 7625 9272 |
| 0380 1750 2881 4092 5989 7756 9172 | 0435 2010 3391 4834 6012 7775 9393 |
| 0431 1842 2926 4130 6115 7792 9237 | 0479 2124 3415 4886 6061 7931 9454 |
| 0440 1976 2960 4173 6165 7831 9762 | 0615 2233 3496 5138 6110 8121 9455 |
| 0513 2033 3078 4237 6279 7852 9791 | 0747 2465 3539 5271 6161 8181 9753 |
| 0617 2060 3303 4423 6305 7873 9833 | 0895 2468 3636 5543 6219 8188 9767 |
| 0667 2111 3451 4647 6412 8178 9849 | 0901 2489 3679 5559 6326 8290 9890 |
| 0751 2223 3465 4717 6551 8253 9944 | 0920 2563 3729 5566 6339 8399 9894 |
| 1131 2293 3466 4807 7056 8278 | 0997 2805 3849 5610 6574 8401 |
| 1261 2350 3516 4859 7397 8430 | 1159 2935 3933 5683 7051 8402 |
| 1373 2473 3518 4870 7430 8607 | 1196 2982 4113 5719 7103 8528 |
| 1394 2501 3573 5110 7479 8870 | 1368 3061 4255 5746 7115 8794 |
| 1468 2539 3621 5115 7489 8899 | 1592 3094 4533 5860 7374 8934 |

## THANGAM VAIRAM EFFORT SUNDAY

DrawDate on:07/05/23

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:185 | DAY - VAIRAM SERIES Dr No:44 |
| 1st Prize Rs.100000/- 116980 | 1st Prize Rs.50000/- 964645 |
| 2nd Prize Rs.7000/- 42199 | 2nd Prize Rs.7000/- 93478 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16621 34787 43855 44609 46852 | 01417 17006 32808 46273 51662 |
| 56161 57235 72267 87084 93824 | 53539 55382 56924 81216 99227 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1788 2213 4228 5477 5820 6225 6365 | 0442 0836 3203 4004 5325 5518 5546 |
| 6777 8261 9778 | 6145 7892 8489 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0858 1510 2144 2605 4972 5212 6197 | 0997 1397 1586 1623 4433 6245 7232 |
| 8238 9365 9543 | 8854 9325 9621 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0117 1450 3297 4813 6444 7878 9506 | 0157 1457 3334 4275 5403 6753 8475 |
| 0173 1504 3409 4836 6474 8078 9517 | 0288 1561 3336 4355 5429 7037 8576 |
| 0368 1586 3471 4856 6531 8345 9526 | 0390 1570 3350 4481 5432 7416 8628 |
| 0444 1881 3512 4904 6538 8406 9588 | 0409 1765 3468 4516 5503 7494 8817 |
| 0484 2271 3516 5024 6550 8413 9652 | 0525 1916 3532 4520 5539 7496 8836 |
| 0503 2408 3658 5091 6834 8427 9756 | 0696 2024 3580 4585 5611 7571 9181 |
| 0518 2456 3702 5102 6853 8456 9771 | 0710 2113 3779 4700 5754 7651 9441 |
| 0549 2643 3806 5313 6929 8511 9850 | 0763 2230 3914 4799 5794 7741 9705 |
| 0653 2651 3821 5690 7037 8513 9868 | 0952 2459 4026 4800 5867 7765 9794 |
| 0718 2855 3993 5863 7069 9024 9978 | 1047 2887 4056 4912 5900 7789 9901 |
| 0801 2918 4008 5969 7172 9044 | 1110 2965 4135 4959 6087 7862 |
| 0855 3146 4014 6011 7267 9183 | 1128 3075 4190 4985 6202 7887 |
| 0962 3179 4233 6064 7529 9225 | 1248 3102 4229 5039 6313 8061 |
| 1162 3263 4427 6263 7593 9373 | 1292 3240 4235 5055 6665 8142 |
| 1394 3273 4641 6276 7723 9374 | 1400 3304 4274 5348 6716 8368 |

## NALLANERAM MANI EFFORT SUNDAY

DrawDate on:07/05/23

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:185 | DAY - MANI SERIES Dr No:44 |
| 1st Prize Rs.50000/- 267217 | 1st Prize Rs.50000/- 885329 |
| 2nd Prize Rs.7000/- 82049 | 2nd Prize Rs.7000/- 75617 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02599 04159 13567 16964 23340 | 10442 11693 19007 19996 41103 |
| 27176 44040 62097 66283 79835 | 55766 66566 73395 78903 99066 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2796 3345 4332 4564 6643 7316 7519 | 0611 2532 3936 4125 5756 6432 7121 |
| 8313 9493 9569 | 8086 8373 8626 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2012 2397 2832 2855 4206 5023 5100 | 0077 1248 3376 5688 6094 6680 7757 |
| 5341 6146 6759 | 7894 7917 9505 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1324 3126 4546 5861 7983 9087 | 0302 1807 3317 4726 6675 7750 9340 |
| 0011 1477 3314 4604 6168 8048 9137 | 0308 1879 3485 4728 6690 7780 9379 |
| 0040 1673 3357 4630 6173 8107 9221 | 0393 1918 3633 4930 6696 7788 9450 |
| 0214 1680 3370 4723 6229 8119 9263 | 0443 1927 3685 4939 6862 7876 9490 |
| 0328 1803 3429 4838 6241 8310 9433 | 0596 2070 3823 5131 6937 7989 9555 |
| 0387 2106 3488 4929 6469 8340 9489 | 0768 2114 3837 5630 6997 7993 9564 |
| 0481 2197 3553 5046 6525 8407 9522 | 0862 2115 3983 5657 7073 8056 9593 |
| 0654 2266 3638 5049 6578 8474 9540 | 0940 2137 4000 5711 7157 8107 9683 |
| 0719 2342 3724 5211 6819 8630 9712 | 1368 2202 4105 5742 7243 8729 9838 |
| 0748 2493 3842 5230 7134 8632 9818 | 1407 2344 4219 5760 7343 8973 9972 |
| 0856 2859 3880 5258 7570 8884 | 1521 2726 4287 5899 7425 9082 |
| 1070 2981 3894 5591 7585 8986 | 1562 2778 4304 6048 7508 9095 |
| 1117 3008 4072 5631 7714 9012 | 1620 2874 4450 6294 7639 9143 |
| 1311 3032 4315 5659 7810 9013 | 1627 3047 4527 6480 7645 9164 |
| 1319 3118 4369 5684 7936 9031 | 1675 3213 4621 6562 7663 9322 |

## KUMARAN VISHNU THUNDER SUNDAY

DrawDate on:07/05/23

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:185 | DAY - VISHNU SERIES Dr No:185 |
| 1st Prize Rs.50000/- 669618 | 1st Prize Rs.50000/- 135712 |
| 2nd Prize Rs.7000/- 45330 | 2nd Prize Rs.7000/- 73921 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10970 18233 21983 45597 48383 | 02330 09161 15090 17027 69501 |
| 78749 79383 80858 82305 95658 | 74255 75370 77582 81775 93346 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1070 1315 1874 2435 4574 4665 5349 | 2171 2970 3601 4405 4559 6314 6712 |
| 6136 6405 9129 | 7665 8523 9874 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1619 2059 3215 4722 6288 6541 6614 | 1185 1406 1848 1979 2488 5233 6684 |
| 7067 8598 9186 | 6812 7341 9516 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1852 2892 4136 5348 6892 9117 | 0082 1844 3402 4916 6564 7794 9410 |
| 0121 1946 2950 4208 5360 7286 9190 | 0085 1993 3584 5340 6915 7873 9439 |
| 0204 2036 2971 4255 5361 7442 9219 | 0441 2141 3701 5362 6964 7893 9580 |
| 0395 2180 2994 4356 5395 7488 9330 | 0508 2228 3777 5391 7064 8088 9640 |
| 0523 2329 3023 4504 5484 7494 9478 | 0604 2243 3820 5394 7124 8385 9680 |
| 0580 2330 3073 4568 5495 7761 9588 | 0722 2261 3949 5514 7309 8386 9735 |
| 0984 2382 3110 4606 5578 7777 9629 | 1004 2364 3986 5592 7325 8582 9817 |
| 1149 2457 3174 4687 5888 7786 9782 | 1033 2557 4186 5757 7380 8588 9843 |
| 1216 2496 3359 4755 6209 7917 9853 | 1122 2558 4234 5872 7411 8625 9856 |
| 1309 2567 3506 4866 6233 8010 9940 | 1396 2572 4409 5945 7522 8724 9950 |
| 1343 2676 3599 4948 6254 8290 | 1451 2598 4439 6097 7558 8768 |
| 1532 2679 3600 5024 6633 8439 | 1477 2711 4487 6267 7696 9213 |
| 1704 2772 3642 5058 6764 8581 | 1722 2940 4634 6320 7699 9249 |
| 1747 2785 3650 5093 6822 8917 | 1765 3251 4641 6452 7723 9287 |
| 1805 2825 3918 5269 6837 8969 | 1838 3349 4794 6499 7781 9310 |

## SWARNALAXMI LION RUBY SUNDAY

DrawDate on:07/05/23

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:185 | DAY - LION SERIES Dr No:44 |
| 1st Prize Rs.50000/- 351703 | 1st Prize Rs.50000/- 859328 |
| 2nd Prize Rs.7000/- 62619 | 2nd Prize Rs.7000/- 61121 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16721 27846 38228 38738 49589 | 15858 26407 26851 37692 48949 |
| 51144 62228 73428 84960 95412 | 59648 61650 72795 83570 94407 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1195 2155 2765 3211 3299 6182 6439 | 1116 1656 2328 3635 4009 4312 5040 |
| 6680 7305 9990 | 7504 8537 9835 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0489 2425 2885 5291 6551 6586 6879 | 0875 1008 2361 3463 7283 7503 7648 |
| 8678 8685 8862 | 9352 9759 9940 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0099 1732 2815 5023 6534 7732 9276 | 0002 1193 2610 4597 5982 7924 8959 |
| 0201 1807 3025 5137 6644 8070 9301 | 0143 1218 2664 4710 6025 7986 8976 |
| 0272 1902 3140 5150 6654 8141 9476 | 0163 1397 2918 4862 6235 8007 9565 |
| 0511 1949 3234 5265 6774 8172 9492 | 0212 1513 3055 4920 6421 8013 9573 |
| 0564 1970 3388 5319 6815 8180 9499 | 0354 1657 3180 4998 6736 8117 9599 |
| 0580 2082 3519 5353 6846 8287 9530 | 0596 1734 3449 5185 6793 8161 9612 |
| 0704 2294 3749 5749 7047 8531 9610 | 0610 1836 3476 5352 6945 8300 9823 |
| 0971 2344 3787 5764 7205 8533 9762 | 0822 1995 3829 5361 6969 8463 9970 |
| 1113 2371 3958 5829 7230 8633 9840 | 0842 2119 3859 5374 6973 8492 9972 |
| 1322 2428 3969 5923 7313 8646 9886 | 0877 2223 3899 5509 7658 8505 9986 |
| 1346 2457 4050 6111 7357 8817 | 0911 2245 3943 5743 7708 8513 |
| 1416 2467 4081 6188 7376 9058 | 0916 2258 3952 5795 7731 8514 |
| 1475 2634 4105 6245 7472 9070 | 1143 2377 4023 5833 7886 8645 |
| 1498 2780 4366 6302 7639 9137 | 1164 2412 4417 5899 7907 8798 |
| 1556 2785 4691 6361 7678 9151 | 1166 2464 4451 5922 7911 8932 |

# వానముంపులో 'వెలిగొండ'

≫హెడ్‌రెగ్యులేటర్ ద్వారా వరద నీటి ప్రవాహం 18 కిలోమీటర మేర ప్రయాణించి టన్నల్ 1, టన్నల్ 2 ఎగ్జిట్ పాయింట్ల వద్దకు చేరుకుని 15 అడుగుల ఎత్తు ఐదుమీటర్ల మేర ఒక లక్ష 73 వేల క్యూబిక్ మీటర్ల వర్షపు నీరు నిలిచిపోయిందని దీంతో సొరంగాల లోపల వేసిన విద్యుత్ సరఫరా సైతంఅంతరాయం కలగడంతో సొరంగం పనులు నిలిచిపోయాయని అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి వెలిగొండ ప్రాజెక్టు సొరంగం పనులు పునరుద్ధరించాలని మంత్రి సురేష్ అధికారులను ఆదేశించారు. 15 అడుగుల ఎత్తు ఐదు మీటర్ల వరకు వ్యాపించి నిలిచిన వరద నీటిని 485 హార్స్ పవర్ గల 9 మోటార్ల ద్వారా వెలుపలికి పంపుతున్నట్లు అధికారులు గుత్తేదారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నీటిని తోడేందుకు మరో వారం రోజులు పడుతున్నప్పటికి అధికారులు యుద్ధప్రాతిపదికన ఈ 9 మోటార్లతో పాటు మరో 9 మోటార్లు ఏర్పాటు చేసి రేపు లేదా ఒకటి, రెండు రోజుల్లో నిల్వ నీటిని పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. వచ్చిన వరద నీటితో సొరంగాల్లో నీరు ఉండటం వలన రైలు పట్టాలు, యంత్రాలు నీటిలో మునిగిపోయాయని, దీంతో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయని మంత్రిసురేష్ తెలిపారు. ఏది ఏమైనప్పటికి మరమ్మత్తు పనులు రేపటిలోగా చేసి సొరంగాల పనులు యధావిధిగా జరుగులాగున గుత్తేదారులు అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఇక్కడి పరిస్థితులను జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకే అనుకున్న సమయానికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి సురేష్‌తో పాటు ప్రాజెక్టు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు షేక్ అబుతాలిం, మెఘా ఇంజనీరింగ్ ప్రతినిధి కృష్ణారెడ్డి, పెద్దదోర్నాల వైఎస్సార్సీ మండల కన్వీనర్ ఘంటావెంకటరమణారెడ్డి, వైఎస్సార్సీ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు అమిరెడ్డి రామిరెడ్డి, ఘంటా గురవారెడ్డి, షేక్ అబ్దుల్ మజీద్, కొత్తూరు ఎక్కంటి వెంకటేశ్వరరెడ్డి, అల్లు రాంభూపాల్‌రెడ్డి, పులి వేముల గాలయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పౌర సేవల విస్తరణ

≫ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్. యునెస్కో వంటి సంస్థలతో కుడా భాగస్వామ్యాన్ని కలుపుకుని మనం ముందుకు నడవాల్సివుందన్నారు. ఈ క్రమంలో మనం ఎంత వరకు ఎంత వరకు లక్ష్యాలను చేరుకుంటు న్నామనే అంశంలో అత్యంత అవగాహన అవసరమన్నారు. లోపాలేమిటో ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. వాటిని సరిదిద్దుకోవాలన్నారు. నిరంతరం మనం ప్రతి విషయంలో నిశిత పరిశీలన చేయాల్సివుంటుందన్నారు. అందుకు అనుగుణంగా సృజనాత్మకంశాలను గుర్తించాల్సివుంటుందన్నారు. ఈ క్రమంలో మనకు డేటాను క్రోడీకరించుకోవడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. సచివాలయాల రోజు వారి పనితీరుపై జిల్లా కలెక్టర్లుకు. సంబంధిత విభాగ నిర్దేశిత జాయింట్ కలెక్టరుకు పర్యవేక్షణ ఉండాలన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హత ఉండి వాటి ప్రయోజనాలను అందుకొని వారిని గుర్తించి, సంబంధిత లబ్దిని అందించాలన్నారు. గ్రామ సచివాలయంలో అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఎటువంటి ప్రభుత్వ సేవైనప్పటికి గ్రామ సచివాలయంలో లభిస్తుందనే దిశలో ప్రజలకు సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు 521పైగా పౌరసేవలు అందుబాటు లో ఉంచామన్నారు. కనీసంగా 300ల వరకు సేవలు 72గంటల వ్యవధిలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. మరిన్ని సేవలను సచివాలయ వ్యవస్థ ద్వారా అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ సేవలను అందించే విషయంలో సచివాలయ ఉద్యోగుల్లో అంకిత భావం అవసరమన్నారు. బాధ్యతగా ప్రజలకు సేవలను అందించడంతో పాటుగా జవాబుదారీతనం లోపించకూడదన్నారు. అందువలనే తాము కలెక్టరు, ఆపై స్థాయి అధికారులను నిరంతరం సచివాలయాలపై పర్యవేక్షణ కలిగివుండాలని ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగులు సేవలను విస్తరించుకో వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలోనే వారి సేవలకు, వారు చేస్తున్న పనికి అత్యంత గుర్తింపును ఇవ్వాలన్నారు. సచివాలయాల ఉద్యోగులు, గ్రామ, వార్డు వాలంటీర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు., గ్రామ, వార్డు సచివాలయాలు మరింత మెరుగ్గా, సమర్ధవంతంగా పనిచేసేలా చూడండి. సచివాలయాల సిబ్బంది పనితీరుపై కచ్చితమైన మానిటరింగ్ ఉండాలన్నారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం, లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు. ఈ గురుతర బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సివుందన్నారు. ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు. అయితే గ్రామ సచివాలయ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు.. ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక అడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు. పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు. లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద 1902 నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలన్నారు. అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ది, ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు, ఆయా అంశాల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు. అందుకే ఈ టోల్‌ఫ్రీ నెంబరుపై వచ్చే ప్రతికాల్‌కు స్పందించాలన్నారు. ప్రజలు దృష్టికి తీసుకుని వచ్చి అంశాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అంశంలోను జవాబుదారితనం అత్యంత కీలకమన్నారు.

## వారం - వర్జ్యం

**8-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె భరణి

తదియ రా.07-17; జ్యేష్ఠ రా.08-18

వర్జ్యం లేదు

రా.కా.ఉ.7-30 - 9-00 వ

యమగండం ఉ.10-30 ల 12-00 వ

దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** ఖర్చులధికం. ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** సొంతింటి స్వప్నం సాకారమవుతుంది. చర్చలు ఫలిస్తాయి..

**సింహం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** విశేష వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన యోగం.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఉద్యోగులకు స్థానచలన సూచనలున్నాయి.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మీనం:** సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

08-05Pg3exHMNWJQE:Layout 1 08/05/23 11:16 PM Page 1



# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర



**శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భకక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు., రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిటలాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా, మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.

**బస సదుపాయం ఓ సమస్య:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్ బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శనివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీపెరిగింది. ఓవైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపు రేఖలు మార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**తండోపతండాలుగా భక్తులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. ముఖ్యంగా శని,ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారుచేస్తున్నారు. సింగిల్‌గదికూడా రూ.2500లు వసూలు చేసుకుంటున్నారంటే ఇక్కడి లాడ్జిల యజమానుల దోపిడి అర్థమౌతుంది.ఈ దోపిడికి సంబంధించి ఇటీవల ఇక్కడ మీఎస్‌పితో మీ స్పందన కార్యక్రమంలో భక్తులను లాడ్జిల యజమానులు ఎలా దోపిడీ చేస్తున్నారో కొందరు వివరించారు. ఈ అంశం తమ పరిధిలో లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తెస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదుపాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు.అయినా పోలీసులు పట్టించుకోరు.కారణం వారికి గదుల కేటాయింపు,మామూళ్లను అందజేస్తారు కాబట్టి ఏవీ అడ్డం ఉండవు.

**సామాన్య భక్తుల తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామాన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామాన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోడ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తులనుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం, ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శనివారం రాత్రి భక్తులు పోలో మని వచ్చారు. వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం.



## 16న సంపూర్ణ సుందరకాండ

# అఖండ పారాయణం

### హనుమజ్జయంతి ఉత్సవాలకు అంజనాద్రి ముస్తాబు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం ఏడుకొండలపైన మరో దివ్యక్షేత్రం ఆకాశగంగ సమీపంలోని "అంజనాద్రి"లోనే అంజనీదేవి హనుమంతునికి జన్మనిచ్చిందని పురాణాలు, శాస్త్రాలు ఆధారంగా టిటిడి పండితుల కమిటీ ధృవీకరించింది. ఈ నేపథ్యంలో అంజనాద్రిలో గత రెండు సంవత్సరాలుగా హనుమజ్జయంతి ఉత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తోంది. ఈ ఏడాది అంజనాద్రిలోనే హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా జరిపించేందుకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. యాదాద్రి తరహాలో అంజనాద్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రెండు సంవత్సరాల క్రిందట టిటిడి ప్రణాళికలు రూపొందించింది. ఈ మేరకు ఆలయ అభివృద్ధికి, యాత్రికులకు సౌకర్యాల కల్పనకు భూమిపూజ పనులు కూడా మొదలుపెట్టింది. అవసరాల మేరకు పనులు చేపట్టేందుకు శ్రీకారం పడింది. కానీ కొన్ని అనివార్యకారణాల వల్ల ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ హనుమజ్జయంతికి కూడా అదనపు ఏర్పాట్లతోనే టిటిడి సరిపెట్టనుంది. ఇదే సమయంలో దివ్యక్షత్రం అంజనాద్రిలో జరిగే హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా ఈనెల 16వతేదీ మంగళవారం దాదాపు 16గంటల పాటు 67మంది ప్రముఖ పండితులతో తిరుమల ధర్మగిరి వేదపాఠశాలలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం జరిపించేందుకు టిటిడి సమాయత్తమవుతోంది.

16వతేదీ ఉదయం 5.50గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు నిరాటంకంగా అఖండ పారాయణంలో 2,900శ్లోకాలను పండితులు పారాయణం చేయనున్నారు. హనుమంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్లి సీతమ్మజాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియ జేసే పూర్తి ఘట్టంలోని ఈ శ్లోకాలు విశ్రాంతి లేకుండా రామకార్యం కోసం వెళ్లిన విధంగా పండితులు నిరంతరాయంగా సంపూర్ణ సుందరకాండను పారాయణం చేస్తారు. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఆ రోజు ఎస్వీబిసి ఈ సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం ప్రత్యక్షప్రసారం చేయనుంది.



## భగవన్నామస్మరణతోనే భక్తులకు ముక్తి

### దత్తపీఠం పీఠాధిపతి గణపతిసచ్చిదానంద

**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భగవన్నామస్మరణతోనే భక్తులకు మోక్షం కలుగుతుందని, ముక్తిమార్గం లభిస్తుందని మైసూరు దత్తపీఠం పీఠాధిపతి గణపతిసచ్చిదానందస్వామి తెలిపారు. కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి అనుగ్రహంతోనే లోకంక్షేమంగా ఉంటుందని, ప్రజలు సిరిసంపదలతో విరాజిల్లుతున్నారని అన్నారు. ఆదివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన గణపతిసచ్చిదానంద స్వామికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఒ హరీంద్రనాధ్, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి వెంకన్న దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 72 గంటల్లో ధాన్యం కొనుగోలు చేయాలా?

### ఏప్రిల్ 16 నుంచే నిరంతరాయంగా కొనుగోళ్లు

### అకాల వర్షాలతో నిబంధనల సడలింపు

### రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**రాజమహేంద్రవరం సిటీ, మే 7, ప్రభాతవార్త:** 72 గంటల్లో ధాన్యం కొనుగోళ్ల చేయాలని అల్టిమేటం ఇవ్వడం హాస్యాస్పదమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వ్యాఖ్యానించారు. తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్ర వరంలో ఆదివారం జక్కంపూడి రాజా మీడియాతో మాట్లాడారు. ఏప్రిల్ 16 నుంచి రబీ ధాన్యం కొనుగోళ్లు నిరంతరాయంగా సాగుతుంటే ఇప్పుడు కొత్తగా 72గంటల గడువుతో అల్టిమేటం ఇవ్వడం ఆయన రాజకీయ దురాగతాన్ని బహిర్గతం చేస్తోంద న్నారు. అసలు చంద్రబాబు గోదావరి జిల్లాల పర్య టన పరమార్థం చిట్‌ఫండ్ వ్యవహారాల్లో నిబంధ నలు ఉల్లంఘించి, సిఐడి కేసులో ఇరుక్కుని, సెంట్రల్ జైలు పాలైన తమ పార్టీ నేతలను పరామ ర్శించుకోవడానికేనని స్పష్టం చేశారు. మొదటి పంట అయిన ఖరీఫ్‌ను ముందుగానే ప్రారంభిం చేలా సిఎం జగన్ ప్రణాళిక రూపొందించారని, జూన్ 1కే ఖరీఫ్ పంటకు నీరివ్వడం ఇందులో భాగమేనన్నారు. అకాల వర్షాలు ప్రస్తుత రబీ సీజ నులో రైతులకు తీవ్ర నష్టాన్ని కల్గించాయన్నారు. రబీ పంటకు సంబంధించి గత తెలుగుదేశం ప్రభుత్వం 11,014 కోట్లు ఖర్చుచేస్తే, 74,69, 981 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, నాలుగేళ్ల వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో గత ప్రభుత్వం రైతులకు చెల్లించవల్సిన బకాయిలు చెల్లించడంతో పాటు, కోటి 31 లక్షల 83వేల 454 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 24,488 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని రాజా వివరిం చారు.

51లక్షలకు పైగా అధికంగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. గత ప్రభుత్వం 4.31 లక్షల మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తే తమ ప్రభుత్వం 9.97 లక్షల మంది నుంచి ధాన్యం కొనుగోలు చేసిందని రాజా వివరించారు. అన్ని రకాలుగా రైతులకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ అంకెలు రుజువు చేస్తున్నాయన్నారు. 26 జిల్లాలకు గానూ 13 జిల్లాల్లో వర్షాలు రైతులను ఇబ్బంది పెట్టాయని, ప్రజలకు అన్నం పెడుతున్న రైతన్న నష్టపోకూడదని, రంగుమారిన, మొలకెత్తిన ధాన్యం కూడా కొనుగోలు చేయాలని సిఎం జగన్ ఆదేశించాం న్నారు. సిఎం జగన్ పట్ల పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకే చంద్రబాబు నాయుడు కోడిగుడ్డుపై ఈకలు పీకే చందంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

సుమారు 11వేల రైతుభరోసా కేంద్రాలను తీర్చిదిద్దారన్నారు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి 6వతేదీ నాటికి 1,18,466 టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయని, ఇప్పటివరకూ రూ.64.33 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. మరో రూ. 115 కోట్ల వరకూ చెల్లించాల్సి ఉందన్నారు. సగటున 10 రోజుల్లోపు రైతు ఖాతాలకు సొమ్ము చేరుతోందని వివరించారు. గత ఎన్నికల్లో వచ్చిన 23 సీట్లు కూడా వచ్చే అవకాశం టిడిపికి లేదన్నారు. పార్టీ కనుమరుగై కార్యాలయానికి తాళాలు వేసుకునే పరిస్థితి ఎదురవుతుందని గుర్తించాలని జక్కంపూడి రాజా హితవు పలికారు.

## బెంగళూరు వెంకన్న ఆలయంలో సుందర పుష్కరిణి



**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక రాష్ట్రం బెంగుళూరునగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో 7లక్షల రూపాయలతో సుందరంగా పుష్కరిణిని నిర్మించారు. ఆలయం ఆవరణలోనే కల్యాణకట్టను ఆదివారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. బెంగుళూరు స్థానిక సలహామండలి అధ్యక్షుడు సంపత్ రవి నారాయణన్, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ అడిగ, కార్యదర్శి భక్తవత్సలరెడ్డి పాల్గొన్నారు. బెంగళూరులోని వయ్యాలికావల్‌లో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన పుష్కరిణి, కల్యాణకట్ట తిరుమలకు రాలేని భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అన్ని ఏర్పాట్లు ఇక్కడ ఆలయంలో కల్పించామని ఛైర్మన్ తెలిపారు. కల్యాణకట్ట, ప్రసాదాల విక్రయ కేంద్రం, టిటిడి ఉత్పత్తుల విక్రయ కేంద్రం, టిటిడి సేవా టిక్కెట్ల కౌంటర్‌ను ప్రారంభించారు. బెంగళూరులోని టిటిడి కల్యాణమండపంలో జరుగుతున్న ఎస్వీబిసి స్టూడియో పనులను ఈ సందర్భంగా సుబ్బారెడ్డి పరిశీలించారు.

## రైతును హతమార్చిన ఏనుగులు

### కుప్పం సరిహద్దు తమిళనాడు కృష్ణగిరిలో ఘటన

**కుప్పం, మే 7 ప్రభాతవార్త:** వ్యవసాయ పొలాల వద్ద ఉన్న ఓ రైతును రెండు ఏనుగులు హతమార్చాయి. ఈసంఘటన కుప్పం సరిహద్దు తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి నగరం సమీపంలోని కుందార్సనపల్లి వద్ద చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి నగరం సమీపంలోని చెరువు వద్దకు రెండు ఏనుగులు చేరాయి. వాటిని దారి మళ్లించేందుకు అటవీ అధికారులు, స్థానికులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో చెరువు నుంచి బయటకు వచ్చిన రెండు ఏనుగులు సమీపంలోని కుందార్సనపల్లి వద్ద వ్యవసాయ పొలంలో ఉన్న రైతు పెరుమాళ్ '(65)ను హతమార్చాయి. ఓ ఏనుగు పెరుమాళ్‌ను తన దంతంతో పొడిచి పైకి ఎత్తి కిందకు పడేయడంతో అతని ప్రేగులు బయటకు వచ్చేశాయి. దీంతో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.

# శివయ్యసేవలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి



వెండి కిరిటాలు అందిస్తున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

### వెండి కిరీటాలు బహూకరణ

**శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కుటుంబసమేతంగా పూజలు జరిపించుకున్నారు. రాహుకేతుదోష నివారణ దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటకల నుంచి విశేష సంఖ్యలో జ్యూడిషియల్ శాఖకు చెందిన ప్రముఖులు వస్తున్నారు.

ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి పి.సుధా కుటుంబసభ్యులతో వచ్చారు.వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దక్షిణగోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు.

**వెండి కిరిటాలు బహూకరణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వామి అమ్మవార్లకు భక్తుల నుంచి విరివిగా విరాళాలు అందుతున్నాయి.ఈ నేపథ్యంలో తెలంగాణ న్యాయమూర్తి పి.సుధా వెండి కిరిటాలు విరాళంగా తెచ్చారు.వాటిని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ద్వారా ఆలయాధికారులకు అందించారు. ఈకార్యక్రమాల్లో ఆలయానికి చెందిన సూపరింటెండెంట్ నాగభూషణం, వెంకటస్వామి, సుదర్శనం నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నమయ్య గొప్పసామాజిక వేత్త

### భూమన సుబ్రమణ్యం రెడ్డి



**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతుని దృష్టిలో మనుషులంతా సమానమేనని తన సంకీర్తనల ద్వారా చాటిచెప్పిన మహనీయుడు తాళ్ళపాక అన్నమయ్య గొప్పసామాజికవేత్త అని శ్వేత మాజీ సంచాలకుడు భూమన సుబ్రమణ్యంరెడ్డి చెప్పారు. 600 సంవత్సరాల క్రితం అప్పటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా అన్నమయ్య గళం విప్పారని అన్నారు. పలు సంకీర్తనల్లో ఆనాటి గ్రామీణ పరిస్థితులు, పాడిపంటలు, సాగునీరు, కుటుంబసంబంధాలు తదితర అంశాలను తెలియజేశారని అన్నారు. మహిళలకు సమాన అవకాశాలుండాలని నొక్కి చెప్పారని తెలిపారు. అన్నమాచార్యకళామందిరంలో జరుగుతున్న అన్నమయ్య 615వ జయంతి ఉత్సవాల్లో ఆదివారం జరిగిన సభలో అన్నమయ్య-సామాజికత అంశంపై ఉపన్యసించారు. అన్ని మతాలవారు శ్రీవేంకటేశ్వరస్వామిని కొలిచారని చెప్పారు. అన్యమతాలకు చెందిన ప్రభువులు, రాజులు తిరుమల సందర్శించినప్పుడు వెంకన్నకు సమర్పించిన కానుకలను కొండపై ఇప్పటికీ చూడవచ్చన్నారు. బెంగుళూరుకు చెందిన ఆచార్య జివిఎస్ మోహన్, తిరుపతికి చెందిన జి.నాగేశ్వరనాయుడు బృందం అన్నమయ్య సంకీర్తలను ఆలపించారు.

### మణిపూర్‌లో తెలుగు విద్యార్థులను కాపాడడంలో

## ప్రభుత్వం విఫలం: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, మే 7, ప్రభాతవార్త :** మణిపూర్‌లో ఉన్న తెలుగు విద్యార్థులను ఆదుకునేందుకు ఎపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం. అక్రమ కేసులు పెట్టడంపై ఉన్న శ్రద్ధ విద్యార్థులను కాపాడటంలో లేదని టిడిపి అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగువారి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. వైఎస్సార్సీ మాత్రం అవినీతి సంపాదన, అక్రమ కేసులే ప్రధాన అజెండగా మలుచుకుందని ఆరోపించారు.తెలుగు విద్యార్థుల సమస్యలు మీకుపట్టవా? రంగులువేయడం కోసం, పార్టీ ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు గానీ ఆపదలో ఉన్న విద్యార్థులను ఆదుకోరా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.ప్రత్యేక విమానాల్లో తిరిగే ముఖ్యమంత్రి మణిపూర్‌లో ఉన్న తెలుగు విద్యార్థులను తీసుకొచ్చేందుకు ఒక ప్రత్యేక విమానం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు.

## ఇద్దరు యువతుల ఆత్మహత్యాయత్నం

### ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

**నాయుడుపేట, మే 7 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా నాయుడుపేట మండలం తిమ్మాజికండ్రిగ గ్రామ సమీపంలో స్వర్ణముఖి నదివద్ద ఇద్దరు యువతులు కూల్‌డ్రింక్‌లో గుళికలు కలుపుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వీరిలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఓజిలి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ముమ్మడి రజిత (20), సమీప బంధువైన బట్టా యామినిలు స్కూటీ నేర్చుకునేందుకు వెళుతున్నామని చెప్పి నాయుడుపేటకు వచ్చారు. స్వర్ణముఖి నది వద్ద వారి వెంట తెచ్చుకున్న గుళికలను తిని కొంతసేపటి తర్వాత తాము గుళికలు సేవించినట్లు యామిని తండ్రి సురేష్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దాంతో సురేష్ 108కు సమాచారం అందించి కుటుంబ సభ్యులతో సంఘటన స్థలానికి చేరుకొని వారిని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో రజిత చికిత్స పొందుతూ మృతిచెందింది. యామిని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం నెల్లూరుకు తరలించారు.

# ఐఐటిని జాతికి అంకితమివ్వనున్న ప్రధాని



ఏర్పేడులో ఐఐటి పరిసరాల్లో హెలిపాడ్‌ల ఏర్పాటుకు పరిశీలిస్తున్న జిల్లా అధికారులు,సెక్యూరిటి సిబ్బంది

### హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**శ్రీకాళహస్తిరూరల్,మే 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు వద్ద ఏర్పాటు చేసిన ఐఐటి విద్యాసంస్థలను ప్రధాని నరేంద్రమోడీ జాతికి అంకితమివ్వటానికి త్వరలో వస్తున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు ఆదివారం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డిలు సెక్యూరిటి సిబ్బందితో కలసి స్థల పరిశీలన జరిపారు. 2015లో అప్పటి కేంద్ర ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం కలసి తిరుపతి పుణ్యక్షేత్రం సమీపంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రతిష్టాత్మక రెండు విద్యాసంస్థలను మంజూరు చేసింది. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు,స్థానిక నాయకుడుమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సారథ్యంలో ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో ఐఐటి, ఐసర్ విద్యాసంస్థల ఏర్పాటుకు నిర్ణయించారు.

**ఐఐటికి 540 ఎకరాల స్థలం కేటాయింపు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సుమారు 15 కిలోమీటర్లదూరంలోని ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో రెండు ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను మంజూరు చేయగా అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్థానిక మంత్రి గోపాలకృష్ణారెడ్డితో చర్చించి ఐఐటికి 540 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. 2016 నుంచి విద్యాసంస్థలను తాత్కాలిక ప్రాతిపదికన తిరుపతికిసమీపంలోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో శ్రీకారం చుట్టారు. విద్యాసంవత్సరాన్ని ప్రారంభించారు. నాడు ఇక్కడ శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి వెంకయ్యానాయుడు,స్మృతి ఇరాని హాజరయ్యారు.ఏర్పేడు సమీపంలో మరో ప్రపంచంగా 'ఐఐటి భవనాలను' తీర్చి దిద్దారు.రూ.850కోట్లతో ఇక్కడ విద్యాలయంతో పాటు విద్యార్థులకు హాస్టల్ సదుపాయంతో పాటు చక్కటి గ్రంథాలయం,గ్రౌండ్ ఏర్పాటు చేసారు. ఇక్కడి డైరెక్టర్ సత్యనారాయణ విద్యార్థులకు సదుపాయాలతోపాటు విద్యాప్రమాణాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో 2019 నుంచి తరగతులను ఏర్పేడు వద్ద ఉన్న సొంత భవనాల్లో దశల వారిగా భవన నిర్మాణాలు పూర్తి చేసారు.

**ప్రధాని పర్యటనకు పరిశీలనలు:**

శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడు వద్ద నిర్మించిన ఐఐటిని జాతికి అంకితం చేయటానికి ప్రధాని నరేంద్రమోడీ వస్తున్నట్లు సమాచారం అందింది.ఈ నెలలోనే ఆయన పర్యటన ఉంటుందని భావిస్తున్నారు. 2014 ముందు బిజెపి నాయకుడుగా నరేంద్ర మోడీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకున్నారు. బహుశా వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా ఏర్పేడు పర్యటనతో పాటు శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శిస్తారా? అనేది చర్చించుకుంటున్నారు.

## నేటి నుంచి బెల్గాం ఎక్స్‌ప్రెస్ మణుగూరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 7 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల మీదుగా, ప్రస్తుతం బెల్గాం-సికింద్రాబాద్-బెల్గాంల మధ్య తిరుగుతున్న ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల వరకు ప్రయోగాత్మకంగా మణుగూరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెల్గాం నుంచి మణుగూరు వెళ్లే నెంబర్ 07335 రోజువారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07 ఆదివారం నుంచి ఈ నెల 31 వరకు సికింద్రాబాద్‌నుంచి ప్రతిరోజు తెల్లవారు జామున 05-25/40, భువనగిరి ఉదయం 06-14/15, జనగాం 06-41/42, ఖాజీపేట 07-43/45, వరంగల్ 7-53/55, కె.సముద్రం 07-59/8-00, మహబూబాబాద్ 08-59/09-00, డోర్నకల్ 09-23/25, మణుగూరుకు మధ్యాహ్నం 12-50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మణుగూరు నుంచి బెల్గాం వెళ్లే నెంబర్ 07336 రోజువారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 08 సోమవారం నుంచి జూన్ 01 వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 3:40 గంటలకు మణుగూరు నుంచి బయల్దేరి, భద్రాచలం రోడ్ సాయంత్రం 4:50/05:00, డోర్నకల్ 06:03/05, మహబూబాబాద్ 06-19/20, కె.సముద్రం 06-31/32, వరంగల్లు 07-28/30, ఖాజీపేట 07-50/52, జనగాం 08-37/38, భువనగరి 09-09/10, సికింద్రాబాద్ రాత్రి 10-20/30 గంటలకు బెల్గాంకు బయల్దేరుతుంది. ఈరైళ్ల రాకపోకలవేళలకు సంబంధించి, బెల్గాం-బేగంపేట-బెల్గాంల మధ్య వేళల్లో ఎలాంటి మార్పులులేవని రైల్వే వర్గాలు తెలిపాయి.

8-5Pg4 :Layout 1 08/05/23 11:18 PM Page 1



వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి విషఫలితాలను లక్షలు, కోట్ల మంది అనుభవించవలసి వస్తుంది.

-గోథే

# ఆగని మాటల యుద్ధం

చర్చలు సంప్రదింపులే లేనివిధంగా రెండుదేశాలమధ్య గడచినకొన్నేళ్లుగా కొనసాగిన పరిస్థితులు నెలకొన్న తరుణంలో షాంఘై సహకార సంస్థ సదస్సుకు దాయాది దేశం నుంచి విదేశాంగశాఖమంత్రి మొట్టమొదటిసారి హాజరయ్యారు. ఎస్‌సిఒ విదేశాంగ మంత్రుల సదస్సుకు హాజరైన పాక్ విదేశాంగమంత్రి బిలావల్‌భుట్టోజర్దారి భారత విదేశాంగమంత్రి జైశంకర్‌లమధ్య మళ్లీ మాటల యుద్ధం తప్పలేదు. చర్చలద్వారానే పరిస్థితులను చక్కబెట్టుకోవాలని దాయాది ప్రతినిధి చేసిన వ్యాఖ్యలు మంచివే అయితే కాశ్మీర్‌పై చేసిన ప్రస్తావనకు భారత విదేశాంగమంత్రి కౌంటర్ ఇచ్చారు. ఆగస్టు ఐదవ తేదీకి ముందున్న హోదాను కాశ్మీర్‌కు కల్పించాలన్న డిమాండ్‌ను తీసుకువచ్చిన భుట్టో తీరుచూస్తుంటే ఇప్పటికీ కాశ్మీర్‌కోసమే కుట్రలుచేస్తున్నట్లు స్పష్టంగాకనిపిస్తోంది. సంప్రదింపులతో పరిష్కారానికి తాము సిద్ధమేనని చెపుతున్న పొరుగుదేశం భారత్ గడ్డపైకి వచ్చినా అదేతీరు అదేధోరణి అవలంభించిందని చెప్పకతప్పదు. షాంఘైసహకారసంస్థ విదేశాంగ మంత్రుల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి ఇతర దేశాలతోపాటు పాక్ ప్రతినిధిగా భారత్‌కు వచ్చిన ఆదేశ మంత్రి బిలాలవల్ భుట్టోజర్దారి వచ్చారు. ఉగ్రవాదం పెంచి పోషిస్తూ భారత్ పైకి రెచ్చగొడుతూ దాడులకు తెగబడుతూ ఇరుదేశాల మధ్య చర్చలుకూడా లేనిస్థితిలో ఉన్న తరుణంలో భుట్టో పర్యటన ఇపుడుచర్చనీయాంశంగా మారింది. ఇరుదేశాలు డిజిటల్ విప్లవం, ఉక్రెయిన్‌రష్యా యుద్ధం, అంతర్జాతీయ పరిస్థితులు, పెట్టుబడులు ఇతర వాణిజ్యఅంశాలు కీలకంగా చర్చించుకోవాలని అజెండా రూపొందించినా సమావేశంలో కాశ్మీర్ ప్రస్తావనకు సైతం తీసుకురావడం ఇపుడు ఇరుదేశాలమంత్రులమధ్య వాగ్యుద్ధానికి దారితీసింది. పాక్ మంత్రి పర్యటన సందర్భంగా ఇరుదేశాలమంత్రులమధ్య జరిగిన మాటల యుద్ధంచూస్తుంటే చర్చలకు ఎక్కడా తావులేదన్న వాతావరణమే కనిపించింది. బిలావల్ భుట్టో జర్దారిని ఉగ్రవాదాన్ని పెంచిప్రోత్సహించే దేశ ప్రతినిధిగా భారత మంత్రిజైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదానికి బాధితులైనవారు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న ప్రతినిధులతో కలిసి కూర్చుని చర్చలుజరపడం కల్ల అని స్పష్టంచేసారు. కుట్రదారులతో కూర్చుని చర్చలేమిటన్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. ఈ తీరుతోనే ఇద్దరుమంత్రుల మధ్య ఎలాంటి ద్వైపాక్షిక చర్చలుకూడా జరగలేదు. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్‌సెక్టార్‌లో ఐదుగురు సైనికులు చనిపోయిన సంఘటన జరిగిన తరుణంలోనే భారత్‌లో పాక్‌మంత్రి పర్యటన ఇపుడు చర్చలకు తావిచ్చింది. చర్చలు సంగతి అటుంచితే 2011తర్వాత భారత్‌లో మళ్లీ పాక్‌మంత్రి పర్యటించారు. ఆనాటి విదేశాంగమంత్రి హినా రబ్బాని ఖర్ భారత్‌లో పర్యటించి చర్చలుజరిపారు. మంత్రి హోదాలో సర్తాజ్ అజీజ్ 2016లో పర్యటించారు. ఆ తర్వాత ఇరుదేశాల మధ్యదౌత్య, సంబంధాలు పునరుద్ధరించుకోవాల్సిందిపోయి పాక్ మళ్లీ అదేధోరణిలోవ్యవహరించింది. పుల్వామా ఘటన తర్వాత ఇరుదేశాలమధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనే వాతావరణం ఉంది. ఈ తరుణంలో కూడా భారత్ తన దౌత్యనీతిని ప్రదర్శించిందనే చెప్పాలి. పాక్ విదేశాంగమంత్రిని సాదరంగా ఆహ్వానించింది. సదస్సులో విదేశాంగమంత్రి ఉగ్రవాదాన్ని సమిష్టిగా ఎదుర్కోవాలని, సమిష్టి కార్యాచరణ, ప్రణాళికలతోనే ముందుకుపోవాలని భారత్ విదేశాంగమంత్రి వెల్లడిస్తే పాక్‌మంత్రి తనధోరణిలో తాను ప్రసంగించడం ఆశ్చర్యపరిచింది. తన పర్యటన ద్వారా ప్రతి ముస్లింఉగ్రవాది అనుకునే భావన తొలగిపోతుందని విశ్వసిస్తున్నామని, భారత్‌తో ఇప్పటికీ చర్చలు సంప్రదింపులకు తాము సిద్ధమేనని ఆగస్టు ఐదవ తేదీకి ముందున్న స్థాయిని కాశ్మీర్‌కు కల్పించాలని, ప్రత్యేక రాష్ట్ర హోదా ఇవ్వాలని, ముస్లిం మైనార్టీలకు రక్షణ పెంచాలని చేసిన వ్యాఖ్యలు పొరుగుదేశం అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడమే. భుట్టో, జైశంకర్‌లమధ్య ద్వైపాక్షిక భేటీ జరగకపోయినా ఇరువురునేతలమధ్యమాటలయుద్ధం మాత్రం పతాకస్థాయిలోనే జరిగింది. ఉగ్రవాదంపరంగా పాకిస్థాన్‌ప్రతిష్ట ఆదేశ విదేశీకరెన్సీ రిజర్వులకంటేవేగంగా తగ్గిపోయిందని, తీవ్ర ఆర్థికసంక్షోభంలో చిక్కుకున్న ఆ దేశం ఇపుడు అప్పులోకోసం ప్రతిదేశం తలుపుతడుతున్నదని జైశంకర్ చేసినవ్యాఖ్యలు భుట్టోకు సూటిగా తగిలాయి. ప్రతిష్టాత్మకమైన జి20దేశాల సదస్సును వచ్చే సెప్టెంబరులో గతంలో ఎన్నడూలేని విధంగా నిర్వహించేందుకు సిద్ధం అవుతున్న భారత్ ముందుగా సన్నద్ధ సమావేశాలు కూడా భారీస్థాయిలోనే నిర్వహిస్తోంది. ముందుగా జరిగిన షాంఘై సహకారసంస్థ విదేశాంగ మంత్రుల సదస్సు ఈ సదస్సులోభాగమే. అయితే ఇతర ఉజ్బెకిస్తాన్, తజకిస్థాన్, కజికిస్తాన్, కిర్గిజ్, వంటిదేశాలతోపాటు పాకిస్థాన్, భారత్‌లు కూడా ఈ కూటమిలో శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నాయి. చైనాపాకిస్థాన్ ఆర్థిక కారిడార్‌కోసమే ఈ కూటమి ఆవిర్భవించిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే భారత ఆక్రమిత కాశ్మీర్ గుండా ఈ కారిడార్ వెళుతుండటం పై భారత్ తీవ్ర అభ్యంతరాలు ఆక్షేపణలు తెలియ జేసింది. ఈకోణం నుంచి చూస్తే ఆక్రమిత కాశ్మీర్‌లో కార్యకలాపాల ద్వారా ఇపుడు కాశ్మీర్‌వైపు పాకిస్థాన్ ఫోకస్ పెంచిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇరుదేశాల మధ్య కనీసం మాటలు కూడా లేనిస్థాయిలో ఆదేశమంత్రి భారత్ పర్యటనలో అయినా కనీసం రెండుదేశాలమధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు పెంచుకునే ప్రయత్నాలు కూడా కనీసం జరగలేద నిపిస్తోంది. అసలు పాక్‌మంత్రి ఎప్పుడూ కూడా కాశ్మీర్ పాకిస్థాన్‌లో అంతర్భాగమని ఎప్పటికైనా సాధిస్తామని చేసిన ప్రకటనలు కూడా ఈసందర్భంగా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఐక్యరాజ్యసమితిలో నిత్యం కాశ్మీర్ పైనే గళం విప్పి భంగపడుతున్న పొరుగుదేశం ఇపుడు ఎస్‌సిఒ సదస్సులో కూడా తన హుందాతనాన్ని కాపాడుకోలేకపోయిందని చెప్పవచ్చు.



రాజకీయం అనేది గొప్పకళ. పేదల నుండి ఓట్లు, సంపన్నుల నుండి నోట్లు తీసుకొని ఒకరి నుంచి మరొకరిని రక్షిస్తామని చెప్పడమే రాజకీయం.

ఆస్కార్ అమెరింగర్



రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడినని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.

డబ్ల్యు.ఆర్.ఆల్జర్

## ప్రజావాక్కు



### రైతులను ఆదుకోవాలి

రాష్ట్రవ్యాప్తంగా గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలు, వడగళ్ల వాన వల్ల అన్ని గ్రామాలలో వడగళ్లవానతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. కోతకి వచ్చిన మామిడి, మిర్చి, పత్తి, అరటి పండ్లతోటలు పూర్తిగాదెబ్బతిన్నాయి. అకాల వర్షాల వల్ల అపార నష్టాన్ని కలిగించింది. మిరప, వరి, మొక్కజొన్న, మామిడి, టమాటో, వరి, కూరగాయలు వంటి పంటలతోపాటు కొన్ని చోట్ల ఇండ్లు దెబ్బతిన్నాయి. పిడుగుపాటుకు సుమారు 13 దుక్కిటెద్దులు మరణించాయి. నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అధికారులు పంట నష్టాల అంచనా వేయాలి. వ్యవసాయ, రెవెన్యూ వంటి శాఖల అధికారులు సర్వే నిర్వహించి, పంటనష్టాలు అంచనాలు తేలిన తర్వాత పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఇసుక అక్రమాలు!

రాష్ట్రంలో ఇసుకసరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలకుల ఆర్భాటప్రచారం శృతి మించిపోయింది. అంతా పాదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత తొమ్మిది నెలలుగా ఇసుక డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ లపలుకూ లేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పాలకపార్టీలోనే ఈ అక్రమ దందాల్లో కొట్లాటలు నిత్యంపత్రికల్లో చూస్తున్నాం. ఇసుక అక్రమ లావాదేవీల్లోచిక్కుకొని ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్న వార్తలు వెలుగుచూస్తున్నాయి. గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### కలుషితం అవుతున్న జలాలు

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునికసాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాలి. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా చూడాలి.

-జి.నవీన్‌కుమార్, హైదరాబాద్

### జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రాష్ట్ర హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి ప్రజల సౌలభ్యం కోసం రాష్ట్ర లోకాయుక్త కర్నూల్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే 15 నెలలుగడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాల ఏర్పాటు చేయలేదు. ఆదిశగా ప్రయత్నాలు కూడా లేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులులోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు. అలాగే లోకాయుక్త కార్యాలయంలో దాదాపు 70పోస్టులు భర్తీచేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రాష్ట్ర రాజధాని విషయం వివాదాస్పదం చేసినప్రభుత్వం కార్యాలయం నిర్వహణ గాలికి వదిలేయడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రభుత్వ విద్యపై నిర్లక్ష్యమెందుకు?

ప్రాథమిక విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్రప్రభుత్వాల నుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలలో దశాబ్దాలతరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షలమంది, ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షలమంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగు పర్చడం, పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడంలో సంస్థా గత లోపాలు అనేకం. ప్రైవేట్ పాఠశాలల్లో నాల్గవ వంతు సీట్లను పేద పిల్లల కోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడం లేదు. ఆఖరుకు పేదపిల్లల కోసం ప్రవేశపెట్టిన మధ్యాహ్నభోజన పథకం కూడా లోపభూయిష్టంగా అమలవుతోంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### మరమ్మతులు చేపట్టాలి

శ్రీకాకుళంజిల్లా మత్స్యలేశంలో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఆర్‌అండ్‌బి బంగ్లా శిథిలావస్థకుచేరింది. గతంలో ఇక్కడ బీచ్‌ను సందర్శించేందుకు వచ్చేపర్యాటకులు, అధికారులు, ప్రజాప్రతినిధులుఈబంగ్లాలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొనేవారు. తర్వాత కాలంలో పర్యాటకాభివృద్ధిలో భాగంగా బీచ్‌లో ప్రభుత్వం గెస్ట్ హౌస్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ రహదారి బంగ్లాను వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది.

-ఎన్.రమణ, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు కంట నీరు దేశానికి అరిష్టం

**దేశంలో రైతులు లేనిదే పంటలు లేవు. ఏ రంగంలో అభివృద్ధికైనా వ్యవసాయ పంటలే ఆధారం. ఒకవైపు చైనాను అధిగమించి ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా భారతదేశం పేరుపొందింది. మరోవైపు పట్టణీ కరణ వల్ల పారిశ్రామిక అవసరాలకు వ్యవసాయ భూములు తరిగి పోతున్నాయి. రియల్ ఎస్టేట్ బిజినెస్ బాగా పెరిగింది. రైతులకు వ్యవ సాయం చేయడానికి భూమిలేదు. ఉన్నా వివిధ కారణాల వల్ల పంట దిగుబడి తగ్గింది. పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించడం లేదు. ఆహార కొరత ఏర్పడితే 145 కోట్ల జనాభా పోషణ దుర్భరమవుతుంది. ఈ విపత్కర పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుచూపుతో వ్యవ హరించి ఆహారసమస్యలు తలెత్తకుండా చూడాలి.**

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

మనదేశంలో గ్రామీణ పేదల అభ్యున్నతికి భూమి యాజమాన్యం కీలకం. బ్రిటిష్ వలసవాదం నుండి స్వాతంత్ర్యం పొందిన డెబ్బై సంవత్సరాల తరువాత కూడా ధనిక భూస్వామ్యవర్గాలు విస్తారమైన భూమిని ఆక్రమించగా 80 శాతం మంది రైతులు, వ్యవసాయ కౌలుదార్లు కొద్దిపాటి భూమిని మాత్రమే కలిగిఉన్నారు. పేదరిక నిర్మూలన ప్రక్రియలో వ్యవసాయోత్పత్తి అలాగే ఉత్పాదకతను గుణాత్మకంగా, పరిమాణాత్మకంగా పెంచడంలో భూమిలేని పరిస్థితి వారికి ప్రధాన అడ్డంకి. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు అమలును సౌకర్యవంతంగా విస్మరించి భూ సంస్కరణల అజెండాను కూడా తారుమారు చేశాయి. నయా ఉదారవాద ఆర్థిక సంస్కరణలు భూమిని, ఆహారాన్ని అమ్ముకోదగిన వస్తువులుగా మార్చడానికి తోడ్పడ్డాయి. దక్షిణాసియాలో మిలియన్ల మంది పేద రైతులనూ భూమిలేని గ్రామీణ పేదలను దూరం చేశాయి. మనదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, జమీందారీ వ్యవస్థను రద్దు చేశారు. రైతులకు భూమిని పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో భూ సంస్కరణలు ప్రతిపాదించారు. భూమి లేని వారికి కొంత భూమిని అందించి చిన్న రైతులుగా మార్చడమే అసలు ఉద్దేశం. కానీ ఇది మన దేశమంతటా విజయవంతంగా అమలు కాలేదు. చాలా తక్కువ పరిమాణంలో భూమి ఉన్న రైతులు దానిని లాభదాయకంగా ఉపయోగించలేని పరిస్థితుల్లో వాటిని వేగంగా కోల్పోతున్నారు. 1960వ దశకం చివరిలో హరిత విప్లవం, ఆహారోత్పత్తిని పెంచింది. అయితే గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు అలాగే ధనిక భూస్వాముల మధ్య అసమానతలు కూడా పెంచింది. దేశంలో భూ సంస్కరణల ఫలితాలు వేగంగా తిరోగమిస్తున్నాయి. భూస్వామ్య దోపిడీకి, బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా కార్మికవర్గంతో కలిసి పోరాడిన రైతాంగానికి చాలా ద్రోహం జరిగింది. 1950 ప్రారంభంలో తెలంగాణ (పశ్చిమ బెంగాల్)లో భూ యాజమాన్యంలోని అసమాన భూపోరాటాలు సమగ్రంగా అలాగే ప్రజానుకూలమైనవి కానందు వల్ల వాటి అమలు బలహీనంగా, టోకెన్ పంపిణీకి దారితీసింది. చివరిగా గ్రామాల్లో భూమి యాజమాన్యం నిర్మాణంలో గణనీయంగా మార్పుఏమీ జరగలేదు. అధిక మొత్తంలో భూమి ధనిక రైతాంగం, మధ్య తరగతి రైతు వర్గాల చేతుల్లోనే ఉండిపోయింది. వెనుకబడిన దళిత, నిమ్నవర్గాలకు చెందిన చిన్న పాటిరైతులకు కొద్దిపాటి భాగం మాత్రమే అందుబాటులోకి వచ్చింది. అసలు సెంటు వ్యవసాయ భూమిలేని వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. కాలక్రమంలో ప్రభుత్వం చేపట్టిన భూ సంస్కరణల వైఫల్యంతో మిగులు భూములు ప్రభుత్వం జప్తు చేసింది. సాగు భూమిలో కేవలం 2.1 శాతం భూమి మాత్రమే అతి తక్కువగా పేదలకు పంపిణీచేశారు. చాలా భూమి పెద్దమొత్తంలో ధనిక రైతుల ఆధీనంలో కొనసాగుతుంది. కొన్నిచోట్ల చట్టవిరుద్ధంగా అధికార ప్రతిష్టంభనలో భాగంగా కోర్టు వివాదాల్లో చిక్కుకొని అపరిష్కృతంగా మిగిలిపోయింది. చట్టపరంగా వివాదాలులేని మిగులు భూములను, భూమిలేని రైతులకు పంపిణీ చేయాలన్న ఆలోచనే నెరవేరలేదు. నేషనల్ శాంపిల్ సర్వే, 2020 ప్రకారం చిన్న, సన్నకారు రైతులకు భూస్వాములకు చెందిన దాదాపు పది లక్షలఎకరాల భూమిలో 84.2శాతం భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని, ఆయా రాష్ట్రాల్లో 1960-70లలో అఖిల భారత కిసాన్‌సభ పోరాటాలు చేసింది. అలాగే ఈ సమస్యను భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ భూ సంస్కరణలను ప్రధాన ఎజెండాగా మళ్లీ ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చింది. ఈపోరాటాల కారణంగా భారతప్రభుత్వం, వివిధ రాష్ట్రప్రభుత్వాలు భూ సంస్కరణల అమలును పునఃపరిశీలించవలసి వచ్చింది. ఫలితంగా కొన్ని రాష్ట్రాల్లో చట్టాలు చేశారు. భూపరిమితి చట్టంచేశారు. మరికొంత భూమి భూస్వాముల నుండి జప్తు కూడా చేశారు. ముఖ్యంగా వివిధ రాష్ట్రాల్లో పేదరికం, నిరుద్యోగం అధికంగాఉన్న గ్రామాల్లో భూమి పంపిణీ సమస్య ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉంది. 2020 నాటికి చిన్న, సన్నకారు రైతులు 84.2 శాతం మంది రైతులు రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమినే కలిగి ఉన్నారు. చిన్న, సన్నకారు



రైతులు కలిసి సొంతంగా సాగు చేసుకుంటున్నారు. పంట విస్తీర్ణంలో 47.3శాతం మాత్రమే మిగిలిన 52.7 శాతం పెద్ద, మధ్య తరగతి వర్గాల రైతుల వద్ద ఉండిపోయింది. తెలంగాణలో 1973 భూసంస్కరణల చట్టం వ్యవసాయ హోల్డింగ్స్‌పై సీలింగ్ నిబంధనల ప్రకారం అమలు చేశారు. 2.0హెక్టార్ల కంటే తక్కువ భూమిని కలిగి ఉండి మొత్తం రైతుల జనాభాలో 13.8 శాతం ఉన్నారు. భూమి కలిగిన ధనికరైతులు 47.3 శాతం కలిగి ఉన్నారు. పంట భూమి పంపిణీలో వివిధరాష్ట్రాలలో భూయాజమాన్య నిర్మాణంలో కూడా భారీ వ్యత్యాసం ఉంది. పంజాబ్, బీహార్‌లలో 80 శాతం భూమి కేవలం 10 శాతం ధనిక భూస్వాముల ఆధీనంలో ఉంది. అయితే తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటకలలో 55 శాతం వ్యవసాయ భూమి 10శాతం ధనికుల ఆధీనంలోఉంది. భారతదేశంలో కేవలం 4.9శాతం మందిరైతులు 32శాతం వ్యవసాయ భూమిని నియంత్రిస్తున్నారు. ఒక పెద్దరైతు చిన్నపాటి రైతు కంటే 45 రెట్లు ఎక్కువ భూమిని కలిగి ఉన్నారు. నాలుగు మిలియన్ల ప్రజలు లేదా 56.4 శాతం గ్రామీణ కుటుంబాలు భూమిలేనివారుగా మిగిలిపోయారు. మొత్తం నికరపంట విస్తీర్ణంలో దాదాపు 82 శాతం సారవంతమైన, నీటిపారుదల భూమి అగ్రశ్రేణిధనిక రైతుల స్వాధీనంలో ఉంది. దేశంలో చిన్న, సన్నకారు రైతుల వద్ద ఉన్న భూమి తక్కువ సారవంతమైన, ఎక్కువగా వర్షాధార సాగు భూమిగా ఉంది. చాలా మంది రైతులు తమ భూమిని కోల్పోవడంతో వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. చిన్న, మధ్యతరహా రైతులు తమ భూమిని కోల్పోవడానికి గల కారణాలలో సాగుఖర్చు పెరగడం ముఖ్యమైనది. రసాయన ఎరువులు, డీజిల్ విత్తనాల అధిక ధరలు రైతులు భరించలేకపోవడం. మార్కెట్లో దోపిడీ, పెద్ద అగ్రి బిజినెస్ కార్పొరేషన్ల ద్వారా చిన్న రైతులు ఎక్కువగా దోపిడీకి గురవుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల, కనీస మద్దతు ధర లభించకపోవడం, మార్కెట్‌లో వ్యవసాయక ఉత్పత్తులకు విలువ లేకపోవడంతో చిన్న, సన్నకారురైతులు గ్రామీణ రుణ భారానికి గురయ్యారు. చిన్నరైతులను స్థానభ్రంశం చేసి కార్పొరేట్ యాజమాన్యానికి భూమిని అప్పగించడానికి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చడానికి భూ సంస్కరణల నమూనాను పూర్తిగా తారుమారు చేయబడింది. రైతుల ఆదాయం 2018-19లో వ్యవసాయ కుటుంబాల సగటు నెలవారీ నికరఆదాయం రూ.8,337. కానీ వ్యవసాయ కుటుంబాల నెలవారీ ఆదాయంలో దాదాపుసగం ఇతర రంగాలలో, వ్యవసాయ కూలీలుగా సంపాదించినవి. కూలీ ఆదాయం పంటల సాగు నుండి కాకుండా కూలీ పని, పాడి పశువులు, కోళ్ల పెంపకం ద్వారా సంపాదించినందున ఇది పెద్ద మార్పు కనపడుతుంది. ఒకహెక్టారు కంటే తక్కువ భూమి ఉన్న వ్యవసాయ కుటుంబాలకు బయటి పంటలసాగు ప్రధాన వనరుగా మారింది. ఆదాయ నష్టం, విద్యావైద్య ఖర్చుల భారంతో రైతులు అప్పులపాలై తమ భూములను తక్కువ ధరలకే అమ్ముకుంటున్నారు. ఈభూమిని రియల్‌ఎస్టేట్ లాబీలు లేదా పెద్ద సంస్థలు లేదా ధనిక భూస్వాములు స్వాధీనం చేసుకుంటున్నారు. రైతుల కౌలుదారుల సంఖ్యపెరగడం సాగుకు అధికఖర్చులు కావడం పంటలకు కనీస మద్దతు ధర లభించకపోవడంతో రైతులు భూములు కోల్పోవడానికి, రైతులు పేదలుగా మారడానికి ప్రధాన కారణాలు. భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం 127.3 మిలియన్లు భూమిని కలిగి ఉన్న రైతులున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో భూమిని కలిగిఉన్న రైతులసంఖ్య 8.6 మిలియన్లు తగ్గింది. భూమిలేని, చిన్న రైతులు కౌలు రైతులుగా మారారు. తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో దాదాపు 40 శాతం వరకు ఇదే పరిస్థితులలో ఉన్నారు. పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాల్లో భూమి పంపిణీ జరిగింది. దేశవ్యాప్తంగా వామపక్షాలు చేసిన భూ ఆక్ర మణ పోరాటాలతర్వాత ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, త్రిపుర, పంజాబ్, తమిళనాడులలో రాష్ట్రప్రభుత్వాలు భూ సంస్కరణలను అమలు చేశాయి. భారతదేశం అంతటా 68.72 లక్షల ఎకరాల భూమి సీలింగ్ మిగులుగా ప్రకటించబడింది. ఇందులో 60.27 లక్షల ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోగా, 2006 వరకు 48.99 లక్షల ఎకరాలనుపంపిణీ చేశారు. దేశంలో రైతులు లేనిదే పంటలు లేవు. ఏ రంగంలో అభివృద్ధికైనా వ్యవసాయ పంటలే ఆధారం. ఒకవైపు చైనాను అధిగమించి ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా భారతదేశం పేరుపొందింది. మరోవైపు పట్టణీకరణ వల్ల పారిశ్రామిక అవసరాలకు వ్యవసాయ భూములు తరిగి పోతున్నాయి. రియల్ ఎస్టేట్ బిజినెస్ బాగా పెరిగింది. రైతులకు వ్యవ సాయం చేయడానికి భూమిలేదు. ఉన్నా వివిధ కారణాల వల్ల పంట దిగుబడి తగ్గింది. పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించడం లేదు. ఆహార కొరత ఏర్పడితే 145 కోట్ల జనాభా పోషణ దుర్భరమవుతుంది. ఈ విపత్కర పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుచూపుతో వ్యవ హరించి ఆహారసమస్యలు తలెత్తకుండా చూడాలి. ●

# రిజర్వేషన్లలో బిసిల వెనుకబాటు

దుండ్ర కుమారస్వామి

భారతదేశ జనాభాలో సింహభాగం ఉన్న వెనుకబడిన తరగతులు కేంద్ర విధానాలతో ఇంకావెనుకబాటుతనం నుంచి విముక్తులు కాలేకపోతున్నారు. కేంద్రంలో ఎన్ని ప్రభుత్వాలు మరినా ప్రజల తలరాతలలో మార్పు రాకపోవడం ఇది భారతదేశ ప్రజల కర్మ. వెనుకబడిన తరగతుల ప్రజలు కోరుకున్నంత శాతం రిజర్వేషన్స్ ఇంకా ఇవ్వలేదు. ఆ డిమాండ్లను నెరవేర్చుకోవడం కోసం ఎన్నో సంఘాలు ముందుకు వచ్చాయి. ఎన్నో సంఘాలు ఉద్యమబాటలో నడుస్తూ ఉండడం కూడా మంచి పరిణామం. సమాజంలో వ్యాపార, ఉపాధి రంగాల్లో బిసిల శక్తిని తక్కువ చేసి చూడకూడదు. దేశ భవిష్యత్తుకు బీసీలే మూలకారణమని కూడా కేంద్ర ప్రభుత్వాలు గమనించాలి. ఏరంగంలో అయినా బిసిలు రాణిస్తూ ఉన్నారు. కానీ చాలా వరకు ప్రజలు ఇంకా వెనుకబడే ఉన్నారు. గుంపులో గోవిందయ్యల్లా నిస్తేజంగా బీసీలు ఉండటానికి కేంద్రవిధానాలేమూలం. బీసీల అభివృద్ధికి తెలంగాణ లాంటి రాష్ట్రాలు ముందుకు వచ్చినా కేంద్ర ప్రభుత్వం దెబ్బకు వెనక్కు వెళ్లకతప్పడం లేదు. బీసీలకు రాజ్యాధికారం లక్ష్యందిశగా పయనం సాగుతున్నా ఆలక్ష్యం దూరం పెరుగుతూనే వస్తోంది. సమాజ ప్రగతి రథపగ్గాలు పట్టే సత్తా బీసీలకు ఉన్నా వారికి తెలియకుండానే ఆ పగ్గాలను కొన్ని శక్తులు లాక్కుంటూవస్తున్నాయి. రాజ్యాధికారం వారు అనుభవిస్తూ బీసీలను పల్లకీ మోయడానికి ఉపయోగిస్తూ వస్తున్నారు. ఒక పథకం ప్రకారం అగ్రకులాల పెద్దలు బీసీలను తొక్కేస్తూ వస్తున్నారు. బీసీలందరూ కలిస్తేనే అనుకున్నది సాధిస్తాం. రాజ్యాధికారాన్ని సొంతం చేసుకోగలుగుతామనే సత్యాన్ని ఎప్పుడూ తెలుసుకుంటారో ఎప్పుడు ఐక్యంగా ముందుకు వస్తారో. బీసీలు తమ హక్కుల సాధన, రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తున్నారు. అయితే కొంతవరకే ముందుకువచ్చి ఆగిపోతూ ఉన్నారు. కొన్ని వృత్తుల వారు లేదా కొన్ని రంగాలకు చెందిన వారికే బీసీ హక్కుల సాధన అవసరమా? అలా అనుకోకూడదు తెగించి ముందుకు రావాలి. అందరూ కలిసి ఓ గొడుగు కిందకు వస్తే ఎలాంటి శక్తినైనా ఎదిరించగలిగే సత్తా ఉన్నట్లే. ఇక పొలిటికల్ పార్టీలు ఓట్ల కోసం మాత్రమే బీసీలతో ఆడుకోకూడదు. వాడుకోకూడదు. బీసీల కోసం ఒక ఐక్యకార్యాచరణ సమితిని రూపొందించడానికి అన్నిసంఘాలు కలిసి ముందుకు రావాలి. బీసీల హక్కుల గురించిన అవగాహన క్షేత్రస్థాయికి వెళ్లాలి. క్షేత్రస్థాయిలో ప్రతి బిసి కుటుంబానికి బిసిరిజర్వేషన్లు హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఒక ఉద్యమంగా ముందుకు సాగాలి. పట్టణాల్లోనే కాదు గ్రామాలలో కూడా బిసి ప్రజలలో రాజ్యాధికార ఆకాంక్షను రగల్చాలి. అందుకు తగ్గట్టుగా వాళ్లను ఉద్యమానికి సిద్ధం చేయాలి. ఈ ఉద్యమంలో బీసీలలో ప్రతి కులం, ప్రతి రంగానికి చెందిన వారు సారథులుగా ఉన్నప్పుడు బీసీల హక్కుల సాధన, ఆశయాలు సాకారమయి తీరుతుంది. స్థానిక పంచాయతీ ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేయాలి. బిసి కుల జనగణన జరిగి జనాభాపరంగా రిజర్వేషన్లు పెరిగితే బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీ కులగణన, రిజర్వేషన్ పరిధి పెంపుపైకేంద్ర ప్రభుత్వాలు ఆలోచించాలి. బీసీల్లో చైతన్యం వచ్చింది. మెజార్టీ ఓటర్లయిన బీసీలు కలిస్తే ఏపార్టీ అయినా గెలుస్తుంది. ఏ పార్టీనైనా గద్దె దించేసత్తా ఉంటుంది. బిసి జనాభా ప్రకారం అవకాశాల కోసం పోరాటం సాగుతూనేఉండాలి. కులాల వారి లెక్కలు తీయాలని కేంద్రప్రభుత్వాన్ని అన్ని పార్టీలు మొత్తుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయకుండా బిసి వ్యతిరేక వైఖరి అవలంభించడం మానుకోవాలి. కేంద్రప్రభుత్వం దిగిరాకపోతే బిసినేతలు పార్లమెంటు సమావేశాలను బహిష్కరించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కల్పించిన సదుపాయాలకోసం కులగణన అవసరముంది. కులగణనతో ఒక్కోకులం జనాభా, సాంఘిక ఆర్థిక రాజకీయ వివరాలు సేకరించివారి కులాలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించేఅవకాశం ఉంటుంది. అలా చేస్తే బీసీల అభివృద్ధికి బాటలు వేసినవారవుతారు. ●

# ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేయొద్దు!

దండంరాజు రాంచందర్‌రావు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వరంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు దారులు తెరుస్తూ తద్వారా సంక్షేమ రాజ్యం స్థాపించవచ్చునని ఆలోచనలో ఉన్నది. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కొత్త కొత్త విధానాలను అనుసరించడం ద్వారా ప్రైవేట్ రంగాలకు దారులు వేస్తున్నది. రాజకీయాలు, ఆర్థికాంశాలు ఎప్పటికీ విడదీయలేవు. ఇది ఏ దేశమైనా స్వభావం, స్వభావాన్ని నిర్ణయించి బహిర్గతం చేసే రాజకీయ ఆర్థిక వ్యవస్థ. బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రణాళిక అమలు కోసం ప్రభుత్వం భారతీయ రిజర్వుబ్యాంకుతో కలిసి పనిచేస్తుందని ఆర్థిక మంత్రి ప్రకటన ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేట్ చేతులకు అప్పగించాలనే ప్రభుత్వం మరోసంకల్పం. ఇది భారతదేశాన్ని బ్యాంకు జాతీయీకరణకు కాలానికి ముందు తీసుకెళ్తుంది. అసమానత, పేదరికం, సంపద, ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణను కొంత మంది చేతుల్లోకి తీసుకువెళుతుంది. 2014 నుండి ఆర్థికవ్యవస్థ బాగా క్షీణించడం, దాని మూలాలు దారుణంగా బలహీనపడడం, ఆర్థిక వ్యవస్థను ప్రైవేటీకరించే ఆత్మహత్యా విధానం, స్వావలంబన భారతదేశ ఆవిర్భావానికి అపారమైన దోహదపడిన ఘనత కలిగిన వ్యూహాత్మక, ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ద్వారా ఈ ప్రక్రియ మరింత వేగవంతంగా జరుగుతుంది. ప్రభుత్వరంగాన్ని పణంగా పెట్టి ప్రైవేట్, కార్పొరేట్ రంగాలను బలోపేతం చేసేందుకు ఇటువంటి చర్యలవల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండవు. ఆర్థికవ్యవస్థ, సమాజంపై ఇటువంటి విధానాల ప్రతికూల పరిణామాలు ఇప్పటికే తీవ్రంగా ఉన్నాయి. మార్కెట్ శక్తులు, ప్రైవేట్ రంగం, కార్పొరేట్లకు మరింత స్థలాన్ని అందించడం ద్వారా భారత పౌరులకు సామాజిక, ఆర్థిక న్యాయం ప్రమాదంలో పడింది. రైల్వేలు, బ్యాంకులు, నవరత్న కంపెనీలతో కూడిన ప్రభుత్వరంగ సంస్థలను ప్రభావితం చేస్తున్న మోడీ పాలన దూకుడు ప్రైవేటీకరణ ప్రక్రియ రాజ్యాంగం కల్పించిన సామాజిక, ఆర్థిక న్యాయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నది. మనదేశం విషయంలో ముఖ్యంగా ఆందోళన కలిగించే విషయమేమిటంటే కులం, మతం, ప్రాంతం, లింగం వంటి వాటితో ఇప్పటికే చీలిపోయిన సమాజానికి ఆర్థిక అసమానతలు మరింత జోడించబడుతున్నాయని కొందరు విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది రిజర్వేషన్ విధానంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. ఇది ఎస్సీ, ఎస్టీలు, ఒబిసిలు, వికలాంగులకు ప్రభుత్వరంగంలో ఉపాధి, విద్యను పొందకుండా చేస్తుంది. ప్రైవేట్



రంగంలో రిజర్వేషన్లు కల్పించే చట్టం లేదు. ఇది రాజ్యాంగం నిర్ణయించిన చర్యలకు స్వస్తి పలికి సామాజిక న్యాయానికి ముగింపు పలికే ప్రయత్నం. ప్రైవేటీకరణపై ఆధారపడిన ఆర్థిక ప్రక్రియ ప్రస్తుత లోపాలను, కులం, పితృస్వామ్యం, లింగం వంటి అసమానతల నిర్మాణాత్మక రూపాలను తీవ్రతరం చేసే సంక్షోభాలను సృష్టిస్తుంది. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, 2008 ఆర్థిక సంక్షోభం నుండి రక్షింపబడటానికి కారణం అది పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్‌పరం కావడంవల్లనే. ప్రభుత్వరంగసంస్థలు, బ్యాంకులను ప్రైవేటీకరించడం ద్వారా మోడీ పాలన భారతదేశాన్ని జాతీయ, ప్రపంచ పరిణామాల బహుళ సంక్షోభాలకు మరింత హానిచేస్తున్నది. ఇది ఆర్థికవ్యవస్థ, సమాజం, రాజకీయాల విస్తృత స్థాయిలలో సంక్షోభాలను తీవ్రతరంచేస్తుంది. భారతదేశాన్నిప్రపంచ శక్తుల నియంత్రణకు సులభమైన లక్ష్యంగా చేస్తుంది. భారతదేశం తన ఆర్థిక పరపతిని కోల్పోతుంది. విస్తారమైన ప్రజలు మరింత పేదరికం, తీవ్రమైన కష్టనష్టాలను ప్రజలు ఎదుర్కోవలసి వస్తుంది. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ఆర్థికవేత్త జోసెఫ్ స్టిగ్లిట్జ్ భారతదేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకులను నియంత్రించే నియంత్రణ యంత్రాంగాలు కొన్ని అభివృద్ధి చెందినదేశాలను ముంచెత్తిన అనేక సంక్షోభాల నుండి దేశాన్ని స్వేచ్ఛగా ఉంచడంలో ప్రయోజనకరమైన ప్రభావాలను కలిగి ఉన్నాయని చెప్పారు. కేంద్రం పాలన ఉద్దేశపూర్వకంగా ఇటువంటి వివేకవంతమైన పరిశీలనలను విస్మరించి, విధానపరమైన చర్యలతో ముందుకు సాగుతోంది. ఇది భారత ఆర్థికవ్యవస్థను కుంగదీసింది. ప్రజలకు మొత్తం సమాజానికి కీడు చేసే పరిణామాలకు దారితీస్తుంది. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రభుత్వరంగ ఆస్పత్రులు, ఆరోగ్య రంగంతోసహా ప్రభుత్వరంగంలోని సంస్థలు అత్యంత తక్కువ ఖర్చుతో ప్రజలను రక్షించడానికి ముందుకు వస్తాయని విధాన రూపకర్తలు ఆలోచన చేశారు. ప్రభుత్వరంగం దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించింది. ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయడానికి బదులు, దానిని నిర్వీర్యం చేసే ఘోరమైన తప్పిదానికి కేంద్రం పాల్పడుతోంది. ఇది మొత్తం దేశానికి ప్రాణాంతకం. గ్రామీణ, పట్టణ ప్రాంత శ్రామిక ప్రజలు కేంద్రపాలన కొనసాగింపునకు బలమైన ప్రతిఘటనను ఏర్పాటు చేయాలి. ఆర్థిక, సామాజిక న్యాయానికి భరోసా ఇచ్చే సంక్షేమ రాష్ట్రంగా కొనసాగడానికి భారతదేశాన్ని రక్షించాలి. రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడేందుకు సైద్ధాంతిక రాజకీయ నిబద్ధత కలిగిన రాజకీయ పార్టీలు ఏకతాటి పైకి వచ్చి దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలి. దేశాన్ని పెట్టుబడి ప్రైవేట్‌దారుల నుండి రక్షించుటకు స్వచ్ఛంద సంస్థలు, సామాజికవేత్తలు ఆర్థికరంగ నిపుణులు రాజకీయ నాయకులు ఏకమై ప్రభుత్వరంగం ప్రైవేట్‌పరం కాకుండా అడ్డుకోవాలి. ●

08-05Pg5:Layout 1 08/05/23 11:56 PM Page 1



# ఛత్తీస్‌గఢ్ మద్యం సిండికేట్‌లో రూ.2వేల కోట్ల అవినీతి!

**రాయ్‌పూర్, మే 7:** రాష్ట్రంలో కొనసాగిన అక్రమ మద్యం సిండికేట్‌లో కీలకపాత్రపోషించింది ఐఎఎస్ అధికారి అనిల్ తుతేజా అని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. ఛత్తీస్‌ఘర్‌లో ఉన్న ఈ లిక్కర్ సిండికేట్ మద్యం వ్యాపారి అన్వర్ ఢేబర్ ఆధ్వర్యంలో నడిచిందని, అవినీతి సొమ్ముకూడా ఎన్నికల కోసం వినియోగించారని ఆరోపించింది. 2019 నుంచి 2022 వరకూ లెక్కలురాని అక్రమ మద్యం అమ్మకాలు రాష్ట్రంలో సుమారు 30నుంచి 40శాతం వరకూ ఉందని వెల్లడించింది. రాయ్‌పూర్‌లో ముందురోజు ప్రత్యేకకోర్టులో దాఖలుచేసిన దరఖాస్తులో లిక్కర్ బిజినెస్‌మేన్ అన్వర్ ఢేబర్‌కు రిమాండ్ ఇవ్వాలని కోరింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఆయన్ను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా నాలుగురోజుల ఇడి కస్టడీకి ఆదేశించింది. అక్రమ మద్యం కేసుకు సంబంధించి ఛత్తీస్‌ఘర్‌లో ఇడి అధికారులు, ఆదాయపు పన్నుశాఖల ప్రాసిక్యూషన్ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదుచేసింది. అనిల్ టుటేజా మరికొందరు అధికారులపై ఈ చర్యలు చేపట్టింది. ఛత్తీస్‌ఘర్‌లో ఒకక్రిమినల్ సిండికేట్ పనిచేస్తోందని, కీలకమైన రాష్ట్రశాఖలు ప్రత్యేకించి ఎక్సైజుశాఖ, రాష్ట్రప్రభుత్వరంగ సంస్థ ఉన్నతస్థాయి నిర్వహణను నియంత్రించడం ద్వారా అక్రమంగా సొమ్ములు వసూలు చేస్తోందని ఇడి ఆరోపించింది. సిండికేట్‌లో ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు, ప్రైవేటువ్యక్తులు, రాష్ట్రప్రభుత్వ రాజకీయ అధికారులున్నారు. టుటేజా వ్యవహారాలు నిర్వహించే వారని అన్వర్‌తోపాటు ఈ అక్రమ సిండికేట్‌కు




ఆయన కింగ్‌పిన్‌గా ఉన్నట్లు వెల్లడించింది. మద్యం వ్యాపారి అన్వర్ ద్వారా టుటేజాకు 14.41 కోట్లు డెలివరీచేసినట్లు నిర్దిష్టమైన డిజిటల్ ఆధారాలు న్యాయని వెల్లడించింది. మూడు రకాలుగా అక్రమ మద్యం సొమ్ము వసూలు చేసింది. రాష్ట్రంలో మద్యం సేల్ చేసినందుకు సరఫరాదారుల నుంచి అక్రమంగా కమీషన్ వసూలు చేయడం, ప్రభుత్వ దుకాణాలనుంచి ఆఫ్‌ది రికార్డ్ అకౌంటెడ్ కంట్రీ లిక్కర్ అమ్మకం రాష్ట్రంలో డిస్టిల్లర్లను నిర్వహణ చేయడం అనుమతించేందుకు చెల్లించే వార్షిక కమీషన్ వీటిలో ఉన్నాయి. రాష్ట్రంలోని ఎక్సైజ్‌పాలసీని 2017లో సవరించారు. ఛత్తీస్‌ఘర్ రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ దుకాణాలద్వారా రాష్ట్రంలో మద్యం రిటైల్‌చేసే బాధ్యతతో సృష్టించారు. 2019లో అన్వర్‌కోరిక మేరకే అరుణ్‌పతి త్రిపాఠిని సిఎస్‌ఎంసిఎల్ మేనేజింగ్‌డైరెక్టర్‌గా నియమించినట్లు ఇడి అభియోగాలు నమోదుచేసింది. సిఎస్‌ఎంసిఎల్ ద్వారా సేకరించిన మద్యంపై వసూలుచేసిన లంచం కమీషన్‌ను పెంచడానికి కార్పొరేషన్ నిర్వహించే దుకాణాల్లో ఎడిపి మద్యం అమ్మకానికి అవకాశమైన ఏర్పాట్లుచేసేందుకు త్రిపాఠికిబాధ్యతలు అప్పగించారని, ఈ ఆపరేషన్‌లో త్రిపాఠికి అన్వర్ సీనియర్ ఐఎఎస్ అధికారులు మద్దతిచ్చారని వెల్లడించింది. 2019లో డిస్టిల్లర్లు ఒక్కోకేసు కమిషన్‌కింద 75 చెల్లించాలని డిస్టిల్లర్లను డిమాండ్‌చేసినట్లు ఇడి దర్యాప్తులో తేలింది. అయితే అన్వర్ ల్యాండింగ్ రేట్లను దామాషా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారని ఇడి వివరించింది. సిండికేట్‌మద్యం కేసుల విక్రయాలపై భారీ మొత్తం కమీషన్‌వసూలుచేయడం ప్రారంభించింది. సేకరించిన మొత్తంలోఎక్కువభాగాన్ని అన్వర్‌కు ఇచ్చారు. ఆతను దానిలో ఎక్కువభాగాన్ని రాజకీయ పార్టీతో పంచుకున్నాడు. 2019నుంచి 2022వరకూ రాష్ట్రంలోని మొత్తం మద్యం విక్రయాల్లోసుమారు 30నుంచి 40శాతం ఈతరహా విక్రయాలే జరిగినట్లు ఇడి విచారణలో తేలింది. డిస్టిల్లర్లు, స్టాన్ ఎక్సైజ్ అధికారులకు చెల్లించిన తర్వాత అన్వర్ గరిష్టంగా మిగిలినమొత్తాన్ని తీసు కున్నారు. తనకు మరియు టుటేజాకు ఉద్దేశించిన 15శాతం వాటాను తీసివేసిన తర్వాత ఆతను రాష్ట్రం లోని అత్యున్నతరాజకీయ అధికారుల ఆదేశాల మేరకు రాజకీయ నాయకులకు సరఫరా చేసేవాడని ఇడి ఆరోపించింది. 2019నుంచి జరిగిన ఈ అవినీతిలో సుమారు రెండువేల కోట్లకుపైగా అవినీతి జరి గిందని ఇడి దర్యాప్తులో వెల్లడించింది. అన్వర్ తన పేరు బయటికి రాకూడదని తన అసోసియేట్ వికాస్ అగ్రవాల్‌ను ఏర్పాటు చేసాడని ఇడి వెల్లడి చింది. తాను దుబాయ్‌లో ఉన్నానని, అక్రమంగా సం పాదించిన సొమ్ములన్నీ పెట్టుబడులు పెట్టామని చెప్పారు. తన క్లయింటెర్వ్య కేవలం రాజకీయ ప్రేరేపితమని అన్వర్‌తరఫు న్యాయవాది రాహుల్ త్యాగి శనివారం వాదనలు చేసారు.



## అందరూ మహిళలతోనే వచ్చే యేడాది రిపబ్లిక్‌డే కవాతు!

**న్యూఢిల్లీ, మే 7:** వచ్చే ఏడాది నిర్వహించే గణతంత్ర దినోత్సవ పేరేడ్‌కు పూర్తిగా మహిళలతోనే పేరేడ్ నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన చేస్తోంది. ఇందుకు సంబంధించి కంటింజెంట్లు, మార్చింగ్, బాండ్లు, శకటాలు ప్రదర్శనలు అన్నింటికీ కూడా పూర్తిగా మహిళలతోనే నిర్వహించాలని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఆదివారం ప్రకటించారు. మిలిటరీ, ఇతర అన్ని ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళాసాధికారతను పెంపొందించేందుకుగాను రిపబ్లిక్‌డే పేరేడ్‌ను వేదికగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రక్షణరంగంలోని అన్ని విభాగాలకు ఈమేరకు నోట్‌ను సర్క్యులేట్‌చేసారు. ప్రభుత్వశాఖలకు సైతం ఇదే సమాచారం అందించారు. ఇప్పటినుండే అందుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపింది. కర్తవ్యపథ్‌లో ఈ పేరేడ్‌ను నిర్వహిస్తారు. గత మార్చినెలలోనే అగ్నివీరులకు, మిలిటరీలోని అన్ని విభాగాలకు లేఖలు పంపించారు. 2024 రిపబ్లిక్ కవాతును కేవలం మహిళలతోనే నిర్వహించాలని నిర్ణయం చామని సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. హోంశాఖ, సాంస్కృతికశాఖ, పట్టణాభివృద్ధిశాఖలు ఈమేరకు ప్రణాళికలను వివరించారు. ఆర్మీ అధికారులు తమకు ఈలేఖ అందిందని, ఎలా అమలుచేయాలన్న అంశంపై పరిశీలన జరుపుతున్నట్లు తెలిపారు. రిపబ్లిక్‌పేరేడ్ అంటేనే భారత సాయుధ సంపత్తికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆదేశాల దేశ స్వాతంత్య్ర సమరయోధులను కూడా సత్కరిస్తుంది. రక్షణ రంగదళాలు, పారామిలిటరీ యూనిట్లు ఇప్పటికే కంటింజెంట్‌కమాండర్లు, డిప్యూటీ కమాండర్లుగా మహిళలనే నియమిస్తున్నాయి. 2015లో మొట్ట మొదటిసారి అందరు మహిళలే ఉన్న కంటింజెంట్‌ను త్రివిధ దళాల్లో రూపొందించి కవాతు చేయించారు.

2019లో కెప్టెన్ శిఖా సురభి మొట్టమొదటి మహిళా అధికారిగా ఆర్మీ స్టంట్ నిర్వహించారు. ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్‌లో ఆమె సభ్యురాలు. వచ్చే ఏడాది కెప్టెన్ తానియా షెర్గిల్ అందరు పురుషులే ఉన్న కంటింజెంట్‌ను పరేడ్ చేపిస్తారు. 2021లో ఫ్లైట్ లెఫ్టినెంట్ భావనా కాంత్ మొట్ట మొదటి మహిళా యుద్ధవిమాన పైలెట్‌గా పేరేడ్‌లో పాల్గొన్నారు.



## మేఘాలయ అధికారపార్టీలో పిడిఎఫ్ విలీనం!

### సిఎం కోన్రాడ్ సంగ్మా సమక్షంలో విలీనపత్రాల అందచేత

**షిల్లాంగ్, మే 7:** పీపుల్స్ డెమొక్రటిక్‌ఫ్రంట్ ప్రస్తుతం మేఘాలయలోని అధికారంలో ఉన్న నేషనల్‌పీపుల్స్ పార్టీలో విలీనం అవుతున్నట్లుప్రకటించింది. ముఖ్యమంత్రి ఎన్‌పిపి చీఫ్ కోన్రాడ్ సంగ్మా సమక్షంలోనే ఈ విలీనం జరిగింది. పిడిఎఫ్ విలీనానికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేసింది. అలాగే పార్టీ ఎమ్మెల్యేలు బంటీదార్ లింగ్డో, గావిన్ మైలియమ్‌లు ఇపుడు ఎన్‌పిపిలో అధికారికంగా చేరినట్లయింది. ఈ విలీనం సమిష్టికృషిఫలితంగా జరిగిందని, రాష్ట్ర ప్రజలకోసం ఈ విలీనంచేసినట్లు ప్రకటించారు. ఎమ్మెల్యేలు బంటీదార్ లింగ్డో, గావిన్ ఎం మైల్లియమ్ ఇతర మద్దతుదారు పిడిపినుంచి ఎన్‌పిపి కుటుంబంలోకి వచ్చారని, ఎన్‌పిపి పట్ల ఉన్న విశ్వాసం నమ్మకంతోనే విలీనానికి సిద్ధం అయినట్లు తెలిపారు. ఈ విలీనంతో ఎన్‌పిపి ఎమ్మెల్యేలు 60 మందిసభ్యులున్న శాసనసభలో 28కిపెరిగింది. పార్టీ నిక్కచ్చి మెజార్టీ సాధించేందుకు కేవలం మూడుసీట్లు మాత్రమే తక్కువగా ఉంది. 2023లో మేఘాలయ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. గావని మైలిమ్ పిడిఎఫ్ అధ్యక్షుడుగా ఉన్నారు. అలాగే సోహ్రా అసెంబ్లీనియోజకవర్గంనుంచి నెగ్గారు. బంటీడార్ లింగ్డో కూడా మాక్రైన్రూ నియోజకవర్గం నుంచి గెలిచారు.

# ఒక్క ఆరోపణ రుజువు చేసినా ఉరేసుకుంటా : బ్రిజ్ భూషణ్

**న్యూఢిల్లీ, మే 7:** తనపై క్రీడాకారులు చేస్తున్న ఆరోపణల్లో ఏ ఒక్కటి రుజువు చేసినా తాను ఉరేసుకుంటానని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సవాల్ చేశారు. దేశానికి చెందిన టాప్ రెజ్లర్లు భజరంగ్ పునియా, వినేష్ ఫొగాట్, సాక్షి మాలిక్, తదితరులు బ్రిజ్‌భూషణ్‌ను అరెస్ట్ చేయాలని జంతర్‌మంతర్ వద్ద కొన్నిరోజులుగా ధర్నా చేస్తున్నారు. దీనిపై భూషణ్ స్పందించారు. ఒక్క ఆరోపణ నిరూపించినా ఉరేసుకుంటాను. ఈ విషయం ఇప్పుడు ఢిల్లీ పోలీసుల వద్ద ఉంది. అందువల్ల దీన్ని గురించి ఎక్కువ మాట్లాడను. వారి వద్ద వీడియో ఆధారం ఏమైనా ఉందా అని నేను తొలిరోజు నుంచి అడుగుతున్నాను. బ్రిజ్‌భూషణ్ రావణుడివంటివాడా అని మీరు రెజ్లింగ్‌కు సంబంధించినవారిని ఎవరినైనా అడగండి. రెజ్లింగ్ కోసం, దేశం కోసం నాజీవితంలో 11 యేళ్లు వెచ్చించాన్ను అని వ్యాఖ్యానించిన వీడియోను బ్రిజ్‌భూషణ్ విడుదల చేశారు.

సుప్రీంకోర్టు జోక్యంతో ఫిబ్రవరి 28న బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇది తమ తొలి విజయమని రెజ్లర్లు ఆ సందర్భంగా వ్యాఖ్యానించారు. గతంలో బ్రిజ్‌భూషణ్ మాట్లాడుతూ తాను అమాయకుడినని అన్నారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానన్నారు. న్యాయవ్యవస్థపై నమ్మకముందన్నారు. మీకు జంతర్‌మంతర్‌లో న్యాయం జరగదు. మీకు న్యాయం కావాలంటే పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి. కోర్టులను ఆశ్రయించండి. కానీ, వారు ఈ విషయాన్ని ఇప్పటి వరకూ చేయలేదు. దూషణలు కొనసాగిస్తున్నారు. న్యాయస్థానం ఏది నిర్ణయించినా మేం అంగీకరిస్తాం అని బ్రిజ్ భూషణ్ తెలిపారు.





**రెజ్లర్ల ఆందోళనకు రైతు సంఘం మద్దతు:** బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ రెజ్లర్లు చేపట్టిన ఆందోళనకు రైతు సంఘం, సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) మద్దతు ప్రకటించింది. రెజ్లర్ల ఆందోళనకు సంఘీభావం తెలియజేయడానికి సంఘం నేతలు ఆదివారం ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీ సరిహద్దు రాష్ట్రాల నుంచి ఖాప్ పంచాయతీ నేతలు కూడా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న జంతర్‌మంతర్‌కు చేరుకునేందుకు బయలుదేరడంతో ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలంటూ జంతర్‌మంతర్ వద్ద గత 11 రోజులుగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం వారికి సంఘీభావం తెలిపేందుకు పంజాబ్,హర్యానా,ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతు నేతలు ఢిల్లీకి బయలుదేరారు. ఈ క్రమంలో టిక్రీ సరిహద్దు వద్ద రైతులను పోలీసులు అడ్డుకున్నారు. ప్రైవేట్ వాహనాలను మాత్రమే అనుమతిస్తామని, ట్రాక్టర్లకు అనుమతి లేదని తిప్పి పంపుతున్నారు. ఒకరోజు సంఘీభావం తెలిపేందుకు తాము ఢిల్లీ వెళుతున్నామని, ఓవేళ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని రైతు నేతలు ఈ సందర్భంగా తెలిపారు.

రెజ్లర్లకు మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపడ్తామని ఎస్‌కెఎం తెలిపింది. ఈ నెల 11 నుంచి 18 వరకు అన్ని రాష్ట్ర రాజధానులు, జిల్లా, తాలూకా కేంద్రాల్లో సభలు, నిరసన ర్యాలీలను చేపడ్తామని పేర్కొంది. గతంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీసరిహద్దుల్లో ఈ సంఘం సుదీర్ఘకాలం పాటు ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# రష్యా కోరితే బఖుమట్ ప్రాంతం చెచెన్యా బలగాలకు అప్పగిస్తాం

### సుదీర్ఘకాలంగా రష్యానుంచి మాకు ఆయుధ కొరత ఉంది: రష్యా ప్రైవేటుసైన్యం వాగ్నార్-చీఫ్ ప్రిగోఝిన్

**బాకుమట్(ఉక్రెయిన్), మే 7:** ఉక్రెయిన్‌పై గడచిన 14 నెలలుగా దండయాత్రచేస్తున్న రష్యాసేనలకు మద్దతుగా వచ్చిన ప్రైవేటు సైన్యం వాగ్నార్ తాము స్వాధీనం చేసుకున్న ప్రాంతాలు,యుద్ధ తంత్రం మొత్తం అప్పగించేస్తామని రష్యాకు అల్టిమేటమ్‌జారీ చేయడంతో ఇపుడు చెచెన్యాకు చెందిన తిరుగుబాటు సేనలను రంగంలోకి దించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ భావిస్తున్నారు. ఇప్పటికే చెచెన్యాకు చెందిన అఖ్మట్ తిరుగుబాటుసేనల ఆధ్వర్యంలో పోరాటం చేస్తే తాము అప్పగిస్తామని వాగ్నార్ చీఫ్ ప్రిగోఝిన్ స్పష్టంచేసారు. రష్యా రక్షణమంత్రిత్వశాఖ తమకు అవసరమైన ఆయుధసామగ్రిలో కేవలం 32శాతం మాత్రమే అందచేస్తోందని, గత ఏడాది అక్టోబరు నుంచి ఇదేపరిస్థితి ఉందని కేవలం ఆయుధ కొరత కారణంగానే తాము ఈ ప్రాంతాలను వీడనున్నట్లు తెలిపారు. బఖుమట్‌ను స్వాధీనంచేసుకున్న వాగ్నార్ యోధులకు రష్యా అధికారసేనలకు మధ్య వాగ్వాదాలు కూడా పెరుగుతుండటం ఇందుకు నిదర్శనం



అని చెప్పారు. ముందురోజే వాగ్నార్‌నేత ప్రిగోఝిన్ తీవ్రస్థాయి విమర్శలతో షోయిగు, చీఫ్‌ఆఫ్ జనరల్‌స్టాఫ్ వలేరి గెరాసినమోవ్‌లపై విరుచుకుపడ్డారు. చెచెన్యాకు చెందిన కదిరోవ్ రమదాన్ ఆధ్వర్యంలోని ప్రైవేటుసైన్యం వస్తే తాము ఈప్రాంతాలను స్వచ్ఛందంగా అప్పగించేస్తామని కూడా ప్రిగోఝిన్ వెల్లడించారు. గతంలో పోపాస్నా, సివియరోడోనెట్స్క్ ప్రాంతాలుతోపాటు లిసిచాన్స్క్ ప్రాంతాల్లో పోరాటంతో తమ చెచెన్యా బృందాలతోపాటు వాగ్నార్ సైన్యం కూడా కలిసి పోరాటంచేసాయని కదిరోవ్ ఈ సందర్భంగా చెపుతూ వాగ్నార్ సైన్యం తీరును ప్రశంసించారు. గడచిన కొంతకాలంగా తమకు ఆయుధాలను సరిపడా అందించడంలేదని, దీనివల్ల యుద్ధం కొనసాగించడం, కీలకప్రాంతాలను స్వాధీనం చేసుకున్నా తమ అధీనంలో కొనసాగించడం కూడా కష్టం అవుతున్నదని, ఇందుకు కేవలం రష్యా రక్షణ మంత్రిత్వశాఖదే బాధ్యత అని వాగ్నార్‌చీఫ్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి రక్షణమంత్రి షెర్గేయి షోయిగుకు లేఖలు కూడా రాసారు. తాము స్వాధీనంచేసుకున్న ప్రాంతాలను రష్యా కోరితే చెచెన్ నేత రమజాన్ కదిరోవ్‌కు అప్పగిస్తామని కూడా వాగ్నార్‌చీఫ్ ప్రకటించారు.

ఈనెల పదవ తేదీలోపు ఉత్తర్వులు ఇస్తే తాము సిద్ధంగా ఉన్నామన్నారు. బఖుమట్‌తోపాటు అఖ్మట్ బెటాలియన్‌ను కూడా అప్పగిస్తామని చెప్పారు. అఖ్మట్ బెటాలియన్ చెచెన్యా శక్తివంతమైన నేత కదిరోవ్ చేతిలో ఉన్నాయి. రష్యాకు చెందిన ముస్లిం మెజార్టీ రిపబ్లిక్ ఆఫ్‌చెచెన్యాను కదిరోవ్ 15 ఏళ్లపాటు నిరాఘాటంగా పరిపాలించాడు. సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఆయుధాల కొరతకారణంగానే తమ కమాండర్లు, ఫైటర్లు వెనక్కిపోతామంటున్నారని చెప్పాడు.



## ఎంబిబిఎస్‌లో చేరిన 63యేళ్ల మహిళ..

**చెన్నై, మే 7:** ప్రజా సేవ చేయాలన్న ఉద్దేశంతో 63 యేళ్ల మహిళ పుదుచ్చేరిలోని కారైకాల్‌లోని ఓ వైద్య కళాశాలలో చేరి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. మధ్యప్రదేశ్‌లోని అమ్ల ప్రాంతానికి చెందిన సుజాత సైన్యంలో 8 యేళ్లు పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అధికారి హోదాలో కొన్నాళ్లు పని చేశారు. ఉద్యోగ విరమణ కాలంలో ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించారు. అందుకు వైద్య రంగమే తనకు సరైందని భావించారు. రెండుసార్లు నీట్ రాసి గతేడాది ఉత్తీర్ణత సాధించారు. పుదుచ్చేరి కారైకాల్‌లోని వినాయక మిషన్ వైద్య కళాశాలలో ఈ యేడాది జనవరిలో ఎంబిబిఎస్‌లో చేరారు. ఆమె తొలిరోజు తరగతి గదిలోకి అడుగు పెట్టగానే కొత్త ప్రొఫెసర్ వచ్చినట్లు భావించిన విద్యార్థులు లేచి నిలుచున్నారు. తానూ విద్యార్థినేనని ఆమె చెప్పినా వారు నమ్మలేదు. గుర్తింపు కార్డు చూపించడంతో ఆశ్చర్యపోయారు. ఆస్పత్రిలేని తన గ్రామంలో వైద్య సేవలు అందించాలన్నదే తన లక్ష్యమని ఆమె వెల్లడించారు. సుజాత భర్త వినోద్‌యాదవ్(66) ప్రముఖ పారిశ్రామికవేత్త. ఆమె కుమారుడు కూడా వైద్యుడు కావడం గమనార్హం.



# మణిపూర్‌లో డ్రోన్లతో నిఘా

**ఇంఫాల్, మే 7:** మణిపూర్‌లో ఎస్‌టి రిజర్వేషన్ల అంశంలో జరుగుతున్న ఘర్షణలపై నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఘర్షణలు తీవ్రంగా జరిగిన కేంద్రాల్లో ఒకటైన చురాచాంద్‌పూర్‌లో విధించిన కర్ఫ్యూను ఆదివారం మూడుగంటలపాటు సడలించారు. మణిపూర్‌లో తాజా పరిస్థితిపై రక్షణశాఖ ప్రతినిధి మాట్లాడుతూ సైన్యం గగనతల నిఘా వ్యవస్థను పెంచింది. అందుకోసం ఇంఫాల్ లోయలో డ్రోన్లను, హెలికాప్టర్లను మోహరించాం అని వెల్లడించారు.

ఉదయం 7 గంటల నుంచి కర్ఫ్యూను ఎత్తేయడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో నిత్యావసరాల కొనుగోలుకు వీధుల్లోకి వచ్చారు. తిరిగి ఉదయం 10 గంటల నుంచి కర్ఫ్యూను అమలు చేశారు. ఈ సందర్భంగా సైన్యం, అస్సాం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఇప్పటికే దాదాపు 10 వేలమంది సైనికులు, పారామిలిటరీ సిబ్బంది, కేంద్ర పోలీస్ బలగాలను మణిపూర్‌లో మోహరించారు. శనివారం సాయంత్రం కూడా 3 గంటల నుంచి 5 గంటల వరకు కర్ఫ్యూను సడలించారు.

రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాలతో చర్చలు జరిపిన తర్వాత చురాచాంద్‌పూర్ జిల్లాలో పరిస్థితి కొంత మెరుగైందని మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ తెలిపారు. మే 3 నుంచి రాష్ట్రంలో కర్ఫ్యూను అమలులోకి తెచ్చారు. ఘర్షణల వల్ల 13,000మంది ఊర్లు విడిచి సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వ శిబిరాలకు తరలివెళ్లగా,54మంది మరణించారు.



**హింసపై స్పందించిన మణిపూర్ ఉక్కు మహిళ జోక్యం చేసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి:** తన సొంత రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘర్షణలపై మణిపూర్ ఉక్కుమహిళగా పేరున్న ఇరోమ్ షర్మిల స్పందించారు. ప్రస్తుత సమస్యకు మూల కారణాలను అర్థం చేసుకొని పరిష్కరించడానికి మణిపూర్‌ను సందర్శించాలని ప్రధాని మోడీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు షర్మిల విజ్ఞప్తి చేశారు.* మణిపూర్ తగులబడుతోంది. మా ప్రజల బాధలు చూసి నేను విషాదంలో మునిగాను. మైటీలు, గిరిజనులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా..ఐక్యత ప్రదర్శించి హింసకు స్వస్తి పలకండి. మహిళలు తల్లి మనసుతో ఆలోచించి శాంతి నెలకొలిపేందుకు తమ శక్తిని వినియోగించాలి అని షర్మిల విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లో తన కళ్ల ఎదుట జరిగిన ఓ హింసాత్మక ఘటనతో చలించిపోయిన షర్మిల 16 యేళ్లపాటు నిరాహార దీక్ష చేపట్టి రికార్డు సృష్టించారు. ఉక్కు మహిళగా ప్రసిద్ధి చెందారు. మణిపూర్‌లో సైనిక దళాల ప్రత్యేక చట్టం(ఎఎఫ్ ఎస్‌పిఎ) రద్దును ఆమె డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఆహారం తీసుకునేం దుకు ఆమె నిరాకరించడంతో ఇంఫాల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆమెను ఓ ప్రత్యేక గదిలో ఉంచి నాసోగాస్ట్రిక్ ఇన్‌ట్యూబేషన్ పద్ధతిలో ఆమెకు ముక్కు ద్వారా సెలైన్, ఇతర ఔషధాలను అందించారు. ఇరోమ్ షర్మిల 2000 నవంబర్ 5న చేపట్టిన నిరాహార దీక్షను 2016 ఆగస్టు 9న విరమించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2380, మృతులు 21

### దేశంలో మొత్తం బాధితులు 4,49,69,630

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2380 కేసులు నమోదయ్యాయి. మృతి 21 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,69,630కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,10,738మంది కోలుకోగా 27,212మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,680 చేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.76శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య81,67,342కి చేరగా,80,16,930మంది వరకు కోలుకున్నారు. 1,48,536మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,00,135కి చేరింది.అందులో 68,21,448మంది కోలుకున్నారు. 71,871 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,190కి చేరింది.అందులో 40,46,159మంది కోలుకున్నారు.40,351మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,09,751కి చేరింది. అందులో 35,70,251మంది కోలుకున్నారు. 38,074మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ బాధితులు

### 68.77 కోట్లకుపెరిగిన కరోనా కేసులు, 68.70 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మే 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి అన్నిదేశాల్లోను మొత్తం కలిపి 68.77కోట్లకుపైగా కేసులునమోదుకాగా 68.70 లక్షల మరణాలు సంభవించాయి. మరో 39,191 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.54 లక్షలమందిచనిపోయారు. మరో 67365 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.04లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6395 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.81 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుఓపోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 21.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమంది చనిపోయారు. మరో 15,666 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.06కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.54 లక్షలమంది చనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,057 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,735 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,804 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,416 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 1.40కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,36,303 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## దేశం సంక్షోభంలో ఉంటే షరీఫ్, భుట్టోలు విదేశపర్యటనలా?

### లాహోర్‌లో పిటిఐ ర్యాలీలో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్

**లాహోర్, మే 7:** దేశం తీవ్రస్థాయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే ప్రధాని షరీఫ్, విదేశాంగమంత్రి బిలావల్ భుట్టోలు విదేశప్రయాణాలేమిటని పాక్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ ధ్వజమెత్తారు. నగరంలో జరిగిన పిటిఐ ర్యాలీలో ఇమ్రాన్‌మాట్లాడుతూ ప్రపంచంలో పాకిస్థాన్ అవమానాలకు గురవుతోందని, ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తున్నందున బిలావల్‌ను అడుగుతున్నాం. మీరు పర్యటనలకు వెళ్లబోయేముందు దేశం డబ్బును ఖర్చుయపెడుతున్నా దీనినుంచి ప్రయోజనమా నష్టమా అన్న దానిపై ఎవరినైనా ప్రశ్నించండి అని ఇమ్రాన్ అన్నారు. ప్రస్తుతం పాక్ ప్రధాని షరీఫ్‌యుకెలో కింగ్ ఛార్లెస్3 పట్టాభిషేకం వేడుకల్లో పాల్గొన్నారు. మరోవైపుభుట్టో ఎస్‌సిఒ సమావేశంలో పాల్గొనేందుకు గోవాకు వచ్చారు. ఎస్‌సిఒ విదేశాంగమంత్రుల మండలి సమావేశాలో బిలావల్ మాట్లాడుతూ తమ దేశం ఉగ్రవాదానికి బలయిందని అన్నారు.వ్యక్తిగతంగా తాను సైతం బాధితుడినేనని తన తల్లి బేనజీర్ భుట్టో కూడా ముష్కరుల చేతుల్లో హతమయ్యారని తెలిపారు. అయితే ఉగ్రవాదాన్ని దౌత్యసంబంధాల్లో ఆయుధంగా వినియోగించకూడదంటూ పరోక్షంగా భారత్ ను దెప్పిపొడిచారు. ఈ సదస్సులో భారత విదేశాంగమంత్రి జైశంకర్ మాట్లాడుతూ ఉగ్రవాదం అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. పాక్‌పేరు ప్రస్తావించకుండానే ఆదేశంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తీవ్రవాదాన్ని ఏరూపంలో ఉన్న సమర్థించకూడదని సీమాంతర ఉగ్రవాదం పెనుముప్పు అని ఆయన అన్నారు.




06ATP27_06ATP27.qxd 07-05-2023 PM 11:12 Page 1



# నేత్రపర్వంగా హనుమంత వాహనోత్సవం

**-శ్రీదేవి, భూదేవి సమేతుడై దర్శనమిచ్చిన నృసింహస్వామి**


వైభవంగా కొనసాగుతున్న హనుమంత వాహనోత్సవం దృశ్యం

**ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెన్నహోబిళంలో ఈనెల 2వ తేది నుండి ప్రారంభమైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం బహుళ తదియ ఆదివారం సాయంత్రం హనుమంత వాహనోత్సవం నేత్ర పర్వంగా జరిగింది. మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ ఉభయ దాతలు వెంటరాగా కొండ క్రిందకు తీసుకువచ్చి శోభాయమానంగా తీర్చిదిద్దిన హనుమంత వాహనంపై కొలువుదీర్చి ప్రధాన ఆలయం చుట్టూ ప్రదక్షిణల ద్వారా ఉత్సవ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఉదయం సుప్రభాత సేవ మొదలు మహాభిషేకం, అలంకరణ, అర్చన, ఉత్సవ నిత్యహోమం, బలిహరణ, మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, గుండుస్వామి, వాసుస్వామి, సత్యనారాయణస్వామి, ఉత్సవ ఉభయ దాత మాజీ జెడ్పీటీసీ గుర్రం సుధాకర్ కుటుంబం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


శ్రీదేవి, భూదేవి సమేత నృసింహుని ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## అధిక లోడ్‌తో తిరుగుతున్న 4 ఆటోలు సీజ్

**- నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవన్న సీఐ వి.హరినాథ్**

**ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త :** ఉరవకొండ నుండి వివిధ ప్రాంతాలకు అధిక లోడ్‌తో వెళుతున్న 4 ఆటోలను ఆదివారం సాయంత్రం పోలీసులు సీజ్ చేశారు. అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ సిబ్బందితో స్థానిక కవితా హోటల్ కూడలితోపాటు వివిధ కూడళ్లలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మంది ప్రయాణీకులతో రాకపోకలు సాగిస్తున్న ఆటోలను ఆపి డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి లైసెన్సులు, ఆటోల రికార్డులను పరిశీలించారు. రికార్డులు సరిగ్గాలేని నిబంధనలు పాటించని ఆటోలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ వి.హరినాథ్ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అధిక లోడ్, అతివేగం, మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు.

## సామూహిక బిందు సేద్యం ప్రాజెక్టును వెంటనే అమలు చేయాలి

**-90శాతం పనులు పూర్తి అయ్యాయి..మిగిలిన పనులు పూర్తి చేయండి -ఆమిద్యాలవద్ద నిల్వవుంచిన పరికరాల పరిశీలనలో సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్**


ఆమిద్యాల గ్రామంవద్ద భద్రపర్చిన బిందు సేద్యం పరికరాలను పరిశీలిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ బృందం

**ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో దాదాపు 55వేల ఎకరాలకు సాగునీటిని అందించడానికి నిర్దేశించిన సామూహిక బిందు సేద్యం ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి, సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, సహాయ కార్యదర్శి కె.మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.గోపాల్, పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు మండలాల కార్యదర్శులు తలారి మల్లికార్జున, డి.సుల్తాన్, రైతు సంఘం తాలుకా అధ్యక్షులు బి.నాగరాజు తదితరులతో కలిసి మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంవద్ద నిల్వవుంచిన బిందు సేద్యం పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సి.జాఫర్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం 890 కోట్ల రూపాయల వ్యయంతో సామూహిక బిందు సేద్యం ప్రాజెక్టును చేపట్టి పీఏబీఆర్ ద్వారా 55వేల ఎకరాలకు సాగునీటిని అందించి ఈ ప్రాంతాన్ని సస్యశామల ం చేయాలన్న ఉద్దేశంతో పొలాల గుండా పైప్‌లైన్లు, ఫ్రెషర్ గేటువాల్స్ నిర్మించి దాదాపు 90శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. పైప్‌లైన్లకు అనుసంధానంగా పొలాల్లో డ్రిప్ పైపులు బిగించే దాదాపు 10శాతం పనులు మాత్రమే జరుగాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వంలోనే ప్రారంభం కావాల్సి ప్రాజెక్టు అర్ధాంతరంగా నిలిచిపోవడం రైతులకు శాపంగా మారిందన్నారు. మాది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే వైసీపీ ప్రభుత్వం మిగిలిన 10శాతం పనులు పూర్తిచేసి ప్రాజెక్టును అమలు చేసివుంటే ఉరవకొండ ప్రాంతం ఇప్పటికే కోస్తా ప్రాంతంలా పచ్చగా కళకళలాడుతూ కనిపించేదన్నారు. పాలకులు రైతు, ప్రజా సమస్యలు పక్కనబెట్టి ఆదిపత్య పోరు సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, నాయకులు స్పందించి బృహత్తర ప్రాజెక్టును ప్రారంభించి రైతులకు మేలు చేయడానికి చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా రైతులందరినీ సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇటీవలి కాలంలో కురిసిన వర్షాలకు అరటి, మొక్కజొన్న, మామిడి, టమోటా, మిర్చి ఇతరత్రా వాణిజ్య పంటలకు నష్టం వాటిల్లిందని అయితే వ్యవసాయశాఖ అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పంట నష్టాన్ని అంచనా వేయలేదని విమర్శించారు. నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## బిజెపి అభ్యర్థి గెలుపునకు కృషి చేయండి

**- కిసాన్ మోర్చ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్**


సమావేశానికి హాజరైన బిజెపి నాయకులు

**మడకశిర టౌన్, మే 7 ప్రభాతవార్త :** మే 10న జరగనున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపునకు విశృతంగా ప్రచారం చేయాలని టెలికలర్స్‌కు జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారధి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బెంగుళూరు సిటీ బొమ్మనల్లి నియోజకవర్గంలో శనివారం టెలికాలర్స్‌తో మాట్లాడి ఓటర్లతో మర్యాద పూర్వకంగా ఓట్లు అభ్యర్థించాలని ప్రచారం ఏ విధంగా చేయాలని సూచనలు ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారధి కిసాన్‌మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ ప్రచారంలో పాల్గొని అభ్యర్థిసతీష్‌రెడ్డి తరపున హెచ్ఎస్ ఆర్ లేవుట్ థర్డ్ సెక్టార్‌లో విస్తృతంగా ప్రచారం చేశారు.

# భక్తుల మనోభావాలకు అనుగుణంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలి

**-భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి సి.జాఫర్**

**-పెన్నహోబిళంలో కూలిపోయిన రథాన్ని పరిశీలించిన సీపీఐ బృందం**


మరమ్మతుల సమయంలో రథం కూలిపోవడంతో ఊడిపోయిన చక్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త :** భక్తుల మనోభావాలకు అనుగుణంగా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అధికారులు ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన పార్టీ స్థానిక నాయకులతో కలిసి పెన్నహోబిళ క్షేత్రాన్ని సందర్శించి గతనెల 29వ తేదీన మరమ్మతుల సమయంలో కూలిపోయి ధ్వంసమైన రథాన్ని, ప్రత్యామ్నాయంగా ముస్తాబు చేస్తున్న తాత్కాలిక రథాన్ని పరిశీలించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రథం కూలిన ఘటనపై ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్, ఆలయ కమిటీ మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్‌లతో చర్చించారు. ఈసందర్భంగా సి.జాఫర్ మాట్లాడుతూ లక్ష్మినరసింహస్వామికు కొత్త రథాన్ని తయారు చేయించడానికి భక్తులు 80 లక్షల రూపాయల వరకు విరాళాలు అందించినా కొత్త రథం తయారు చేయించకుండా జాప్యం చేశారన్నారు. ఆలయ అభివృద్ధికి, అన్నదానానికి భక్తులు అందిస్తున్న విరాళాలలో అక్రమాలు జరుగుతున్నాయని కొంతమంది భక్తులు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారని ఉన్నతాధికారులు దీనిపై విచారణ చేయాలన్నారు. దేవాలయంలో పనిచేసే అధికారులు భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా పారదర్శకంగా ఉండాలన్నారు. బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా విజయవంతంగా జరుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి, సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, సహాయ కార్యదర్శి కె.మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.గోపాల్, పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు మండలాల కార్యదర్శులు తలారి మల్లికార్జున, డి.సుల్తాన్, రైతు సంఘం తాలుకా అధ్యక్షులు బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


ఆలయ ఈఓ విజయ్‌కుమార్‌తో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

## జూదం ఆడుతున్న వ్యక్తులు అరెస్టు

**అగళి, మే 7 ప్రభాతవార్త :**

ఎస్ఐ లావణ్య అటు అక్రమ మద్యం అమ్మకం దారులపై పేకాట, హెడ్ బురుసు ఆడుతున్న వారిపై ప్రత్యేకంగా దాడులు చేస్తున్నారు. అక్రమ మద్యం అమ్మకం కేసులను గత నాఉలు రోజులుగా వరుసగా దాడులు చేసి నాలుగు కేసులు నమోదు చేయగా కోడిపల్లి గ్రామంలో జూదం ఆడుతున్న 9 మందిని ఎస్ఐ లావణ్య, ఏఎస్ఐ శ్రీరాములు, బషీరు, జమేదార్ సూర్యప్రకాష్, కానిస్టేబుళ్లు శివన్న, రాజు, సిబ్బందిలు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వారి నుంచి 10,200 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఇరిగేపల్లిలో బొమ్మా, బొరుసు ఆడుతున్న 9 మంది వద్ద 3,500 రూపాయలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో అక్రమ మద్యం అక్రమ ఇసుక రవాణా, పేకాట జూదం, స్పీడుగా వాహనాలు తోలే వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఎస్ఐ లావణ్య ఈ సందర్భంగా తెలిపారు.

## ధ్వంసమైన బ్రిడ్జిని పరిశీలించిన జెఇ కాంట్రాక్టర్

**అగళి, మే 7 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మధూడి వద్ద ధ్వంసమైన బ్రిడ్జి విషయాన్ని వైఎస్ఆర్‌సిపి నాయకులు గిరీష్‌గౌడ్, ఆర్అండ్‌బి ఎస్ఈ దృష్టికి గత నాలుగు రోజుల క్రితం తీసుకెళ్లగా అందుకు స్పందించిన డిఈ సత్వరమే పనులను ప్రారంభించాలని, ఆర్అండ్‌బి ఎస్ఈ ఓబులరెడ్డి కాంట్రాక్టర్‌ను, ఏఇని ఆదేశించడంతో జెఇ లక్ష్మినారాయణ, కాంట్రాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం బ్రిడ్జిని పరిశీలించి పనులను ప్రారంభిస్తామని తెలియజేశారు.

## తహశీల్దారు వద్ద బైండోవర్


బైండోవర్ చేసిన దృశ్యం

**అగళి, మే 7 ప్రభా తవార్త :** ఇప్పటికే కర్ణాటకమద్యం అమ్ముతూ కేసులు నమోదైన నలుగురిని తహశీల్దారు జీలాని వద్దకు ఎస్ఐ లావణ్య, ఏఎస్ఐ బషీర్‌లు తీసుకెళ్లి బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దా రు మాట్లాడుతూ.. తరచూ కర్ణాటక మద్యం అమ్ముతూ పట్టుబడితే రూ.లక్ష జరిమానాతోపాటు జైలు శిక్ష ఉంటుందని, ఇది గమనించి మద్యం అమ్మకాన్ని మానుకోవాలని వారికి తెలియజేశారు.

## అనాధాశ్రమంలో అన్నదానం


అనాధలకు అన్నదానం చేస్తున్న దృశ్యం

**గుత్తి, మే 7 ప్రభాతవార్త :** పట్టణంలోని కొత్తూరులో వున్న స్టేట్ సేవియర్ మెమో రియల్ ట్రస్ట్ అనాధాశ్రమంలో ఆదివారం వైకాపా జిల్లా నేత యాపర్ల రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కుమార్తె గుంతకల్లు మున్సిపల్‌వైస్‌ఛైర్‌పర్సన్ నైరుతిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం 65 మందికి మాంసాహార భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో టైలర్ బాష, చెన్నేపల్లి మురళి, డాక్యుమెంట్ రైటర్ రామకృష్ణ, ఇమ్రాన్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఊతప్ప స్వామికి విశేష పూజలు

**అమరాపురం,మే 7,ప్రభాతవార్త:**

మండల పరిధిలో బసనపల్లి, దుబ్బార్ల పల్లి,గడతదహళ్లి తదితర గ్రామాల్లో వూతప్ప స్వామి ఉత్సవాలను వైభవం గా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అనేక మంది భక్తులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.ఆంధ్రతోపాటు కర్ణాటకు చెందిన భక్తులు పాల్గొ న్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి వైకాపా నాయకుల పిలుపు మేకరు ఉత్సవాల్లో పాల్గొన్నారు.అదేవిదంగా టిడిపి పార్టీ ఇంచార్జ్ రాష్ట్రా ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి,మాజీ డిప్యుటిసి నరసింహామూర్తులు,టిడిపి నాయకుల ఇంట్లో ఉత్సవాల్లో పాల్గొన్నారు. అదేవిదంగా మాజి ఎమ్మెల్యే ఈరన్న కూడ ఉత్సవాల్లో పాల్గొన్నారు.వివిద పార్టీల నాయకులు రొళ్ల జడ్పిటిసి అనంతరాజు.హాలుకురి కాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి


**రొద్దం,మే 7,ప్రభాత వార్త:** సత్యసాయి జిల్లా స్థానిక పంచాయితీ పరిధి మండల కేంద్రం అయిన రొద్దంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను అడిగి తెలుసుకుంటూ వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు చార్జీలు,బస్సు చార్జీలు,గ్యాస్ ధరలు ఒక్కటేమిటి ప్రతి వస్తువు మీద బాదుడే బాదుడు అమలు చేస్తున్నారని,ప్రజలు ఏం కొనేటట్టు,తినేటట్టు లేదని,మధ్యతరగది ప్రజలు నడ్డీ విరుస్తున్నారని ఎద్దావా చేశారు. గ్రామంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు అందులో బాగంగా సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారధి అధేశాల మేరకు నాయకులు అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు,నియోజకవర్గ ఇంచార్జ్ చిన్నప్పయ్య,మండల కన్వీనర్ నరహరి,టిఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్,ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు ఉగ్రప్ప,మాజి ఎంపీటీసీ కె.చంద్రశేఖర్,జానకీ,పెద్ద చిక్కలప్ప,ముత్యాలు,షరీఫ్,బాబు,బుదిపల్లి అంజి,రాజేష్ మరియు టిడిపి కార్యకర్తలు కుటుంబ సభ్యులు డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వ వైఫల్యాల గురించి వివరించడం జరిగింది.

## శభకార్యాల్లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు


టిడిపి ఇంచార్జ్‌కు పత్రిక అందిస్తున్న దృశ్యం

**అమరావురం,మే 7,ప్రభాతవార్త:** మడకశిర నియోజక వర్గ టిడిపి ఇంచార్జ్ గుండుమల తిప్పే స్వామి టిటిడి కళ్యాణమండపంలో జరిగిన టిడిపి నాయకులు గురుసిద్ధప్ప కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని వధువరులను ఆశీర్వదించారు.అదేవిదంగా వీరశేవా కళ్యాణ మండపం వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం గౌడనకుంట, దేవగానిపల్లి గ్రామములో టిడిపి నాయకుల కుటుంబాలను అయన పరామర్శించారు.హాలుకూరు గ్రామానికి చేందిన రాఘవేంద్ర నూతన గృహప్రవేశానికి రావాలని మాజి ఎమ్మెల్సీకి ఆహ్వానం అందించారు.ఈ కార్యక్రమం నందు మాజి జడ్పిటిసి నరసింహమూర్తి,కన్వీనర్ గణేష్,మాజి ఎంపీపీ క్రిష్ణమూర్తి,మల్లికార్జున,మండల కార్యధర్శి జయరాం,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్,యువనాయకులు నవీన్,రఘు,కరిదాసనహట్టి కాంతరాజు,నాగోనపల్లి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విషపురుగు కాటుతో యువతి మృతి


మృతి చెందిన శ్రీదేవి

**అమరాపురం,మే 7,ప్రభాతవార్త:** బసవనపల్లి గ్రామంలో జరిగిన దేవాతా ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రం కటనహళ్లి గ్రామం నుండి బంధువుల ఇంటికి విచ్చేసిన వూతన్న కుమార్తె శ్రీదేవి(24)విషపురుగు కాటుతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.శనివారం రాత్రి వరండాలో బందువుల ఇంటి వద్ద నిద్రిస్తుండాగా చేయికి విషపురుగు కాటువేసింది.తక్షణం గుడిబండ అసుపత్రికి తరలించారు,అనంతరం మడకశిర అసుపత్రికి తరలించారు.అసుపత్రిలో చికిత్స పోందుతూ అమే మృతి చెందినట్లు బందువుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఏ ఎస్సై రామాంజినేయులు తెలిపారు. మృతురాలు ఎంఎస్సీ నర్సింగ్ చేసినట్లు బందువులు తెలిపారు.

## ఊతప్ప ఉత్సవాల్లో పాల్గొన్న వైకాపా నాయకులు


సీనియర్ నాయకులకు సన్మానం చేస్తున్న దృశ్యం

**అమరావురం, మే 7,ప్రభాతవార్త:** మండల పరిధిలో బసవనపల్లి గ్రామం నందు జరిగిన వూతప్ప ఉత్సవాల్లో మాజి ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై.సి.గోవర్ధనరెడ్డి,రవిశేఖర్‌రెడ్డిలు వైకాపా సీనియర్ నాయకులు వన్నూరక్క సోమనాథరెడ్డి ఇంట్లో అధిత్యాన్ని స్వీకరించారు.ప్రస్తుతం వైకాపా తరపన వచ్చే ఎన్నికల్లో బరిలోకి దిగడానికి తమ బయోడేటాను ముఖ్యమంత్రి జగన్‌కు అందించారు.ఈ సందర్బంగా వూతప్ప ఉత్సవాల్లో పాల్గొన్న వైకాపా ముఖ్యనాయకులు శ్యాలువాతో సన్మనం చేశారు.ఈ కార్యక్రమం నందు ఎంపిటిసి అనుమంతరాయ,సీనీయర్ నాయకులు అనిల్ కుమార్,దివాకర్,నాగప్ప,మద్దనకుంట కాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆహ్వానం

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ**


విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

**ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరంలో మోదటి సంవత్సరం కోర్సుల్లో చేరడానికి విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కళాశాలలో బీఏ, బీకామ్, సీ అండ్ (ఏ), బీజెడ్‌సీ, బీఎస్సీ (ఎంపీసీఎస్, ఎంఎస్‌సీఎస్) కోర్సులు ఉన్నాయన్నారు. కళాశాలలో అధునాతన జిమ్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ యూనిట్‌లు, జేకేసీ ద్వారా ప్రత్యేక శిక్షణలో ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయన్నారు. వివరాల కొరకు కళాశాల హెల్ప్ డెస్క్ డి.ప్రభాకర్ (సెల్: 99085 17797), ప్రశాంత్ (సెల్: 90001 79572), జె.నాగేంద్రరెడ్డి (సెల్: 89197 68827), రెహమాన్ (సెల్: 99081 37405)లకు సంప్రదించాలని సూచించారు.

## ఉరవకొండలో జరిగిన ఉచిత ఖత్నా శిబిరానికి విశేష స్పందన

**- 50 మంది పిల్లలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేసిన నిర్వాహకులు**


ఖత్నా చేయించుకున్న పిల్లలకు పౌష్టికాహారం అందించిన దృశ్యం

**ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త :** పట్టణంలోని హజరత్ సయ్యద్‌షా జమాలుద్దీన్ ఖాద్రీ దర్గా ఆవరణంలో అమీన్ మిలాదున్నబీ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో షెహజాద-ఏ-గౌస్-ఏ-ఆజమ్ హజ్రత్ సయ్యద్‌షా జమాలుద్దీన్ ఖాద్రి తాసీర్ ఆశీస్సులతో జరిగిన ఉచిత ఖత్నా శిబిరానికి విశేష స్పందన కనిపించింది. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి తరలివచ్చిన దాదాపు 50 మంది పిల్లలకు డాక్టర్ నిజామ్, డాక్టర్ బాషా బృందం ఖత్నా ఆపరేషన్లు నిర్వహించింది. ఆపరేషన్లు చేయించుకున్న పిల్లలకు సయ్యద్ అజ్మతుల్లా హుసేని, తాసిల్‌బాబా, తక్కిబాబాల చేతుల మీదుగా పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. శిబిరంలో నవాజ్ ల్యాబొరేటరి ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ రహంతుల్లా బృందం పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించగా అలీ, నూరానీ మెడికల్స్ నిర్వాహకులు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శిబిరానికి వచ్చిన పిల్లలు, వారి కుటుంబ సభ్యులకు అమీన్ మిలాదున్నబీ చారిటబుల్ సొసైటీ భోజన వసతి కల్పించింది.


ఖత్నా శిబిరంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బందిను సన్మానించిన దృశ్యం

# అక్రమ ఇసుక రవాణా దారుడు అరెస్ట్


పట్టుబడ్డ అక్రమ మద్యం, నిందితుడిని చూపుతున్న ఎస్ఐ లింగన్న, సిబ్బంది

**కొత్తచెరువు, మే 07, ప్రభాతవార్త** మండల కేంద్రమైన కొత్తచెరువులో ఆదివారం ఉదయం 08 గంటలకు ఇసుకను అక్రమంగా రవాణ చేస్తున్న మధుసూధన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ కె.ఎం.లింగన్న తెలిపారు. ఎనుములపల్లి గ్రామానికి చెందిన అతనిని ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని ట్రాక్టర్‌ను సీజ్‌చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

**అక్రమ మద్యం అమ్మకందారుడు అరెస్ట్**

ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో మండల కేంద్రమైన కొత్తచెరువులోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ధర్మవరంకు వెళ్ళు ప్రధాన రహదారిపై అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పీట శ్రీనివాసులు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ క.ఎం.లింగన్న తెలిపారు. బుక్కపట్నం మండలం లింగప్పగారిపల్లి గ్రామానికి చెందిన ఇతను, ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్ర మద్యం కింగ్స్ వెల్ కంపెనీకి చెందిన 30 క్వార్టర్ బాటిళ్ళు కలిగి ఉన్నాడన్నారు. అతని వద్ద నుండి సదరు మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.

## మోడల్ స్కూల్ 48.57శాతం ఉత్తీర్ణత

**- స్కూల్ టాపర్‌గా మహేశ్వరి 542 మార్కులు**

**కనగానపల్లి, మే 7 ప్రభాతవార్త**

పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు మొత్తం 70 మంది పరీక్షలు రాయిగా 34 మంది పాసయ్యారని 36 మంది ఫెయిలయ్యారని స్కూల్ ఉత్తీర్ణత శాతం 48.57 అయినట్లుమోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి కిరణ్ తెలిపారు. స్కూల్ ప్రథమ స్థానంలో కె.మహేశ్వరి 542 మార్కులు రాగా ద్వితీయ స్థానంలో చరణ్‌కుమార్‌రెడ్డి 509 మార్కులు సాధించాడు. తృతీయ స్థానంలో హర్షిత 507 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ రవికిరణ్ తెలిపారు.

## టెన్త్ ఫలితాల్లో 45.40 శాతం మండల ఉత్తీర్ణత

**- ఇమ్మాక్యులేట్ హార్ట్ ఇంగ్లీస్ మీడియం స్కూల్ 92.86**

**కనగానపల్లి, మే 7 ప్రభాతవార్త**

పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో కనగానపల్లి మండలం 45.40 శాతం మండలం ఉత్తీర్ణత సాధించిందని మండల విద్యాశాఖ అధికారి అరుణమ్మ తెలిపారు. మండల వ్యాప్తంగా 9 స్కూళ్లలో మొత్తం 370 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 167 మందిపాస్ కాగా 203మంది విద్యార్థులు ఫెయిల్‌అయ్యారు. మామిళ్లపల్లి హైస్కూల్ 56 మంది పరీక్షలు రాయగా 22 మంది పాస్ కనగానపల్లి హై స్కూల్ 55 మంది రాయిగా 22 మంది పాస్ తగరకుంట 72 మంది 23 మంది పాస్ మద్దెల చెరువులో 29 మంది రాయగా 16 మంది పాస్ ముత్తవకుంట్ల 11 మంది రాయగా ఐదు మంది పాస్ వేపకుంటలో 10 రాయగా ఒకరు పాస్ మోడల్ స్కూల్‌లో 70 మంది రాయితే 34 మంది పాస్ కేజీబివిలో 39 మంది రాయిగా 18వ పాస్ చెన్నేకోట ఇమ్మ్యుక్యులేటివ్ హార్ట్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో 28 మంది రాయగా 26 మంది పాస్ అయ్యారని మండల టాపర్ మామిళ్లపల్లి హై స్కూల్ విద్యార్థి వంశి 570, ద్వితీయ తృతీయ స్థానంలో ఇమ్మాక్యులేట్ హార్ట్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు సుభాస్ 568 మార్కులు అన్విత 558 మార్కులు సాధజంచారని మండలంలో అత్యధికంగా ఉత్తీర్ణత సాధించిన స్కూల్‌లో చెన్నేకోట ఇమ్మాక్యులేట్ హార్ట్ ఇంగ్లిష్ మీడియం ప్రైవేట్ స్కూల్‌లో 92.86 శాతం నమోదు కాగా అత్యల్ప ఉత్తీర్ణత శాతం వేపకుంట హైస్కూల్‌లో 10 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు మండల విద్యాశాఖ అధికారి అరుణమా తెలిపారు.

## నేడు స్పందన కార్యకమ్రం

**పుట్టపర్తిరూరల్, మే 07, ప్రభాతవార్త**

ప్రజాసమస్యల పరిష్కారంకోసం సోమవారం స్పందన(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని యధాతథంగానిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఓ ప్రకటనలో తెలియజేశారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోనిస్పందన హాలు నందు జిల్లా స్థాయిస్పందనకార్యక్రమాన్ని పుట్టపర్తి కలెక్టరేట్‌లో స్పందన హాలు నందు ఉదయం 10 గంటలనుండి కలెక్టర్ స్వయంగా అర్జీలు స్వీకరించనున్నట్లు తెలియజేశారు. ప్రజలు వారి వారి సమస్యలను వినతుల రూపంలో అందించాలని, అర్జీ, ఆధార్ కార్డు నకలుతోపాటు ఫోన్ నెంబర్‌ను తప్పనిసరిగా జతచేయాలని సూచించారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయండి


గోడపత్రికలను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**పెనుకొండ, మే 7 ప్రభాతవార్త**

పెనుకొండలో వెలసిన శ్రీ లక్ష్మివేంకటేశ్వరస్వామి 117వ కళ్యాణ బ్రహ్మరథోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం దేవాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల గోడపత్రికలు, ప్రచార పత్రికలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ బ్రహ్మోత్సవాలు 9వ తేది నుంచి 14వ తేది వరకు నిర్వహిస్తామన్నారు. 9వ తేది పంచామృతాభిషేకంతో ప్రారంభమై 14వ తేది విశ్వరూప దర్శనంతో ఉత్సవాలు మ ఉగుస్తాయన్నారు. పెనుకొండ ప్రాంతంలోని ప్రజలందరూ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు బాధ్యులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమాలను హరినాథ్ కుటుంబ సభ్యులు ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి నాగరాజు, ప్రగతి శ్రీనివాసులు, పూర్ణచంద్ర, రంగనాథ్, ప్రధాన అర్చకులు రామకృష్ణమాచార్యులు, రమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి ఎస్ఐగా బాధ్యతల స్వీకరణ


ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన దృశ్యం

**గుత్తి, మే 7 ప్రభాతవార్త :** గుత్తి అర్బన్ పోలీసుసర్కిల్ పరిధిలో నూతన ఎస్ఐగా ఆదివారం రామకృష్ణారెడ్డి పదవీబాధ్యతలు చేపట్టారు. ఏడాది పైబడి ఎస్ఐ-2 ఖాళీగా వుంది. ఆ స్థానంలో డి.హీరేహాల్ నుండి రామకృష్ణారెడ్డి గుత్తికి బదిలీ అయ్యారు.

# ఎన్ఆర్ఐ విద్యా సంస్థల ట్యాలెంట్ హంట్‌ను సద్వినియోగం చేసుకోండి

కదిరి, మే 7 ప్రభాతవార్త

ఎలాంటి ఫీజులు లేకుండా ఉచిత విద్య కొరకు ఎన్ఆర్ఐ విద్యా సంస్థల ట్యాలెంట్ హంట్ 2023ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కదిరి ఎమ్మెల్యే డా.పి.వి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎన్ఆర్ఐ విద్యా సంస్థల ట్యాలెంట్ హంట్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 10వ తరగతి పూర్తి అయిన విద్యార్థులకు ట్యాలెంట్ హంట్ 2023 అనే పేరుతో కాంపిటేటివ్ పరీక్ష నిర్వహించడం గర్వకారణమని, ఇంటర్‌లో చేరాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ట్యాలెంట్ టెస్ట్‌లో 1 నుంచి 10 ర్యాంకులు వచ్చిన వారికి ఎలాంటి ఫీజులు లేకుండా ఉచిత వసతి, పుస్తకాలు అందజేస్తామన్నారు. 10 నుంచి 20 రార్యంకులు వచ్చిన వారికి 80 శాతం రాయితీ ఇస్తామని, 20 నుంచి 50 ర్యాంకులు వచ్చిన వారికి 50 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. పరీక్ష 14వ తేది ఉదయం 11 గంటల నుంచి 12:30 గంటల మధ్యలో, మధ్యాహ్నం 3 గంటల నుంచి 4:30 గంటల వరకు జరుగుతుందన్నారు. 10వ తరగతి


పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

గణితం, సైన్స్, ఇంగ్లీష్, సబ్జెక్టులపైన జరుగుతుందని పరీక్ష జరుగు స్థలం ఎన్ఆర్ఐ విద్యా సంస్థలు, లిటిల్‌ఫ్లవర్ పాఠశాల బిల్డింగ్, ఆదిమూర్తి నగర్‌లో జరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని కదిరి ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎండి చంటిరెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపాల్ డా.వెంకటసుబ్బయ్య, వైస్ ప్రిన్సిపాల్ పద్మలు పాల్గొన్నారు.

## బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలి

కదిరి, మే 7 ప్రభాతవార్త


బాలిక మృతదేహాన్ని పరిశీలిస్తున్న టిడిపి అధికార ప్రతినిధి

10వ తరగతి ఫెయిల్ అయ్యానని మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడిన బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో బాలిక కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 10వ తరగతి ఉత్తీర్ణత కానటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సప్లిమెంటరీ పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తక్షణం ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి అన్ని విధాలా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## సుహాసిని మృతి చెందడం బాధాకరం
### - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి


బాలునాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న పల్లె

ఓబుళదేవరచెరువు, మే 7, ప్రభాతవార్త : ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న సుహాసిని పరీక్షల్లో ఫెయిల్ అయ్యానని మనస్థాపానికి గురై మృతి చెందడం బాధాకరం అని పల్లె రఘునాథరెడ్డి అన్నారు. సుహాసిని మృతి చెందిన విషయన్ని తెలుసుకున్న పల్లె ఆదివారం సుభాషిణి స్వగ్రామాకి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సోకసముద్రంలో ఉన్న మృతురాలు తండ్రి శ్రీనివాసులును ధైర్యంగా ఉండాలని ఓదార్చి ఆర్థిక సాయం అందచేశారు. అలాగే నాయసాకోట తాండాలో అక్కులప్పనాయక్ తండ్రి బాలునాయక్ మృతి చెందిన విషయం తెలుసుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పల్లె వెంట మాజీ కన్వీనర్ రాజారెడ్డి, పెస్ట్ కంట్రోల్ ఆంజనేయులు, ఆర్ఎంపి డాక్టర్ జాకీర్ అహ్మద్, బడిశం రామాంజినేయులు, జయచంద్రారెడ్డి, సన్నగాళ్ల గంగాద్రితదిరులు ఉన్నారు.

## వేసవి విజ్ఞాన శిభిరాలు


గోడపత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

తనకల్లు, మే 7, ప్రభాతవార్త:

తనకల్లు పౌరగ్రంధాలయ శాఖ వారి ఆధ్వర్యంలో తనకల్లు శాఖ గ్రంధాలయములో వేసవి విజ్ఞాన శిభిరాలు నిర్వహించడం జరుగుతున్నవి. అందులోభాగంగా వేసవి విజ్ఞాణ శిభిరం యొక్క గోడపత్రికలు విడుదల చేయడమైనది. శాఖా గ్రంధాలయములో నిర్వహించబడే వేసవి విజ్ఞాణ శిభిరాంలో పాల్గొని గ్రంధాలయములో గల కథల పుస్తకాలు మహనుభావుల జీవిత చరిత్రలు, సైన్స్, క్విజ్, పురాణాలు, వంటి అనేక రకమైన పుస్తకాలను చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ వేసవి శెలవులు నందు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు 6వ తరగతి నుండి 10వ తరగతి గల విధ్యార్థినీ విధ్యార్థులు అందరూ పాల్గొని ఈ వేసవి విజ్ఞాణ శిభిరంలో పాల్గొని గ్రంధాలయంను సద్వినియోగం చేసు కోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలు గ్రంధాలయానికి పంపవలసిందిగా కోరడమైనది. గ్రంధాలయ అధికారి మస్తాన్‌వలి తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రంధాలయ పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే


గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే, వైసిపి నాయకులు

తనకల్లు, మే 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మొరాలపల్లి నందు తలారి వెంకటరమణ నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొని వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యేతో పాటు మండల వైసిపి కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐఎం పార్టీ గెలుపే ముఖ్యలక్ష్యం
### - ఎంఎస్ నరసింహారెడ్డి

అమడగూరు,

మే 7 ప్రభాతవార్త


బిల్లూరులో మాట్లాడుతున్న ఎంఎస్ నరసింహారెడ్డి

మండల సరిహద్దులోని బిల్లూరు గ్రామంలో ఆదివారం సిపిఐఎం పార్టీ సీనియర్ నాయకులు ప్రచార కార్యదర్శి ఎంఎస్ రామసుబ్బారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాగేపల్లి క్షేత్రంలో సిపిఐఎం పార్టీ అభ్యర్థి డాక్టర్ అనిల్‌కు మార్‌రెడ్డిని గెలిపించాల న్నారు. బడుగు బలహీన వర్గాలతో అతి సన్నిహిత సంబందాలు కలిగిన ఏకైక పార్టీ సిపిఐఎం పార్టీ అని గతంలో కీర్తిశేషులు బాగేపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్‌రెడ్డి తాలూకాలో ప్రజల కుతనవం తు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన లాగే ఆయన శిష్యుడు గత కొన్ని సంవత్సరాలుగా పేరు ప్రఖ్యాతలు సంపాదిం చుకున్న డాక్టర్ అనిల్‌కుమా ర్‌రెడ్డి కూడా అదే బాటలో ప్రజల కష్టాలు వారి బాగోగులు చూసుకుంటున్నారని ప్రతి ఒక్కరు సిపిఐఎం పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యకర్త లక్ష్మీ, సీనియర్ నాయకులు శివపురం బికె కృష్ణారెడ్డి, బిల్లూరు మబాష, మాజీ మెంబర్ అల్లాబక్షు, బేకరి రమేష్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి

## కమనీయం శ్రీసీతారాములు కళ్యాణం
### - అంగరంగ వైభవంగా శ్రీసీతారాములు కళ్యాణోత్సవం



శ్రీసీతారాములు కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఓబుళదేవరచెరువు, మే 7, ప్రభాతవార్త : మండలంలోని అల్లాపల్లి పంచాయితీ ఉగ్గిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళా ్యణోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 5వ తేదీ వైశాఖ పౌర్ణమి స్వాతి నక్షత్రం రోజు నుండి వేదపండితులు సురేష్‌శర్మ బృందం వేదమంత్రాలతో శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయసా ్వమి వార్ల విగ్రహాలకు నవధాన్యాలు, కలశపూజలు, విగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన పూజలు, విగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన పూజలు నిర్వహించారు. కొబ్బరి, ఆరటి, మామిడి తోరణాలతో అలంకరణ చేసిన పచ్చని పందిళ్ల కింద సీతారాముల పంచలోహ విగ్రహాలకు పుష్పమాలధారణతో శాస్త్రోక్తంగా కన్యాదానం, కంకణాలు, మంగళసూత్రాలు సమర్పించి కమనీయంగా కళ్యాణోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, ఆర్ఐ నాగేంద్ర, సర ్పంచ్ వెంకటరమణ, అయ్యప్ప ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీసీతారాముల కళ్యాణోత్స వంలో పాల్గొన్న పల్లె :** మండలంలోని ఉగ్గిరెడ్డిపల్లిలో ఆదివారం నిర్వహించిన శ్రీసీతారాముల కళా ్యణోత్స వంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లెకు గ్రామస్తులు, వేదపడింతులు స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందచేశారు.

## గోరి దిండ్లలో వ్యవసాయ భూమికి నిప్పు
### - నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు
### - లక్షల విలువ చేసే ఆస్తి నష్టం

అనంతపురం, మే 7 ప్రభాతవార్త బ్యూరో


కాలిబూడిదైన వ్యవసాయ పొలం

రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని ఆత్మకూరు మండలం గోరిదిండ్ల సమీపంలో పచ్చని భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు దారుణానికి పాల్ప డ్డారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పెట్టిన మొక్కలకు నిప్పంటించడంతో పూర్తిగా కాలి మాడి మసి అయిపోయాయి. దీంతో లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి ఎంతో ఆశగా ఉన్న నిర్వహకులు ఫర్దోస్ పర్వీన్‌కు ఆవేదన మిగిలింది. గోరిదిండ్ల గ్రామంలోని సర్వే నంబర్ 500లో 18 ఎకరాలకు పైగా పొలాన్ని కొనుగోలుకు ఫిర్దోస్ పర్వీన్ అగ్రిమెంట్ పొంది ఉన్నారు. ఆ పొలంను లక్షలాది రూపాయలు హెచ్చించి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. లక్షలాది రూపాయలతో పలు రకాల మొక్కలను, టేకు మొక్కలను పెట్టారు. డ్రిప్ వ్యవసాయాన్ని తీసుకొచ్చారు. ఆ పొలం చుట్టూ కంచెను వేయించారు. ఇలా లక్షలాది రూపాయిలను వెచ్చించి, వ్యవసాయానికి యోగ్యంగా మార్చా రు. అయితే ఇటీవల కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పంట పొలానికి నిప్పటించారు. దీంతో మొత్తం మాడి మసైపోయింది. జంతు జీవాలు పక్షులు కూడా మృతి చెందాయి. విషయం తెలుసుకుని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆత్మకూరు పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. తమకు న్యాయం చేయాలని బాధితులు పర్వీన్ వారి కుటుంబ సభ్యులు పోలీసులకు విన్నవించారు. పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పోలీసులు బాధితులకు తెలిపారు.


పరిశీలిస్తున్న అధికారులు

# పెద్దపప్పూరులో 10వ తరగతి ఉత్తీర్ణత 60 శాతం

పెద్దపప్పూరు, మే 7 ప్రభాతవార్త

పెద్దపప్పూరులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 60 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ శ్రీదేవి తెలిపారు. మండలంలోని 7 ఉన్నత పాఠశాలలతో పాటు కెజిబివి పాఠశాలలో 302 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 183 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. చీమలవాగుపల్లి ఉన్నత పాఠశాలలో 12 మంది విద్యార్థులకు గాను 10 మంది, జూటూరు పాఠశాలలో 31 మందికి గాను 24 మంది, నరసాపురం పాఠశాలలో 45 మందికి గాను 33 మంది, పెద్దపప్పూరు పాఠశాలలో 92 మందికి గాను 57 మంది, అమ్మలదిన్నె పాఠశాలలో 56 మందికి గాను 32 మంది, పెద్దఎక్కలూరు పాఠశాలలో 14 మందికి గాను నలుగురు, కెజిబివి పాఠశాలలో 38 మందికి గాను 15 మంది ఉత్తీర్ణత సాధించారు.

**మౌర్య పాఠశాలలో :** మండలంలోని చిన్నపప్పూరులోని మౌర్య పాఠశాల విద్యార్థి హర్షిత 575/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. పాఠశాలలో 42 మంది విద్యార్థులు వుండగా 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యధికంగా హర్షిత 575, నితిన్‌చౌదరి 569, గౌతమి 568 మార్కులు సాధించారు. 23 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు తెలిపారు.


ప్రతిభ చూపిన మౌర్యస్కూల్ విద్యార్థులు హర్షిత, నితిన్‌చౌదరి, గౌతమి

**శ్రీసాయిరాం పాఠశాలలో :** మండలంలోని చిన్నపప్పూరులోని శ్రీసాయిరాం పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పది మంది విద్యార్థులకు గాను పది మంది ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. దాదాపు 6 మంది విద్యార్థులు 500 మార్కులుపైగా సాధించి నట్లు తెలిపారు. వీరిలో ప్రత్యూష 554, దీపిక 548, నితీషా 540 మార్కులు సాధించారని ఆయన తెలిపారు.


ప్రతిభ చూపిన శ్రీసాయిరాం పాఠశాల విద్యార్థులు ప్రత్యూష, దీపిక, నితీషా

## టెన్త్ ఫలితాల్లో యల్లనూరు మండలంలో 54 శాతం ఉత్తీర్ణత

యల్లనూరు, మే 7 ప్రభాతవార్త


కళ్యాణి, లోకేశ్వరి, స్పందన

10వ తరగతి ఫలితాల్లో యల్లనూరు మండల వ్యాప్తంగా 54 శాతం ఉత్తీర్ణత సాధించా రు. మండలంలోని శ్రీశారద విద్యా మందిరం స్కూల్‌కు చెందిన కళ్యాణి 587/ 600 మా ర్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మోడల్‌స్కూల్‌కు చెందిన లోకేశ్వరి 584/600 మార్కులతో సెకండ్‌స్థానంలో నిలిచింది. తిమ్మంపల్లి హైస్కూ ల్‌కు చెందిన స్పందన 583/600 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. యల్లనూరు హైస్కూల్‌లో 62 మంది విద్యార్థులకు గాను 26 మంది ఉత్తీర్ణులు కాగా 36 మంది ఫెయిల్ అయ్యా రు. తిమ్మంపల్లి హైస్కూల్‌లో 84 మందికి గాను 41 మంది ఉత్తీర్ణులు కాగా 43 మంది ఫెయిల్ అయ్యా రు. కూచివారిపల్లి హైస్కూల్‌లో 19 మందికి గాను 5 మంది పాస్ కాగా 14 మంది ఫెయిల్ అయ్యారు. మోడల్‌స్కూల్‌లో 74 మందికి గాను 30 మంది పాస్ కాగా 44 మంది ఫెయిల్ అయ్యారు. కస్తూరిబా గురుకుల పా ఠశాలలో 37 మందికి గాను 28 మంది పాస్ కాగా 9 మంది ఫెయిల్ అయ్యారు. శ్రీశారద విద్యామందిరంలో 40 మందికి గాను 37 మంది పాస్ కాగా ముగ్గురు ఫెయిల్ అయ్యారు.

## 10వ తరగతి ఫలితాల్లో 574 మార్కులతో విజన్ విద్యార్థుల ప్రతిభ

యాడికి, మే 7 ప్రభాతవార్త


విద్యార్థులను అభినందిస్తున్న విశ్వనాథ్, ఉపాధ్యాయ బృందం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో యాడికి విజన్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచారు. 10వ తరగతి ఫలితాల్లో విజన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 574/600 మార్కులతో మల్లికార్జునరావు, గురుగణేష్ 565, సాయిజశ్వ ంత్‌పార్థు 565, గుండా లోకేష్ 557, నాగేష్ 552, అఖిల 549, శ్రీనిధిక ుమార్ 544, వెన్నెల 543, అఖిల 537, వర ్షసాయిమని 518, దీపిక 517. రూపశ్రీ 511, భరత్ 509, చేతన్ 508, యశ్వంత్ 506 మార్కు లతో ప్రతిభ చూపారు. అదేవిధంగా 36 మంది విద్యార్థులు ఫస్ట్ డివిజన్‌లో ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగురవేశారు. విజన్ విద్యా ర్థులు 44 మంది పరీక్షలు వ్రాయగా 41 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కరస్పాండెంట్ విశ్వనాథ్ అభినందనలు తెలిపారు.

## నేడు మూడు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం
### - హాజరుకానున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

యల్లనూరు, మే 7 ప్రభాతవార్త


ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

మండలంలోని కోడుమూర్తి, చిలమకూరు, అచ్యుతాపురం గ్రామాల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు ఎంపిడిఒ కొండన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మె ల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతి నిధులు, అన్నిశాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన తెలియచేశారు.

## వివాహానికి హాజరైన జె.సి

యాడికి, మే 7 ప్రభాతవార్త


వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి

మండలంలోని చందన లక్షుం పల్లి గ్రామానికి చెందిన దాసరి చంద్ర కుమారుడు రాజశేఖర్, అనితల వివాహానికి తాడిపత్రి మున్సిపల్‌ఛైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి బహు మతి అందచేశారు. అనంతరం స్థా నిక తెలుగుదేశం నాయకులు చలమారెడ్డి గృహానికి వెళ్లి క్షేమ సమాచారం అడిగి స్థానిక రాజకీయ పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. జె.సి వెంట మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, చలమారెడ్డి, రవికుమార్‌రెడ్డి, పరిమి చరణ్, అమిలినేని సత్య, నీలకంఠారెడ్డి, తదితరులు వున్నారు.

## ఉచిత ఖత్నా కార్యక్రమానికి హాజరైన ఫయాజ్‌బాష


పౌష్టికాహారం కిట్లను అందచేస్తున్న ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, మే 7 ప్రభాతవార్త

పట్టణంలోని రోజా మస్జిద్ ఉర్దూ అప్పర్ ప్రైమరీ స్కూల్ వద్ద సయ్యద్ అబ్దుల్‌హైఖాద్రి వెలే ్ఫర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత ఖత్నా కార్యక్రమానికి ఫయాజ్‌బాషట్రస్ట్ ఛైర్మన్, వైసిపి రాష్ట్ర నాయకులు హీరాపురం ఫయాజ్‌బాష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఖత్నా చేయిం చుకు న్న చిన్నారుల కుటుంబాల వారికి ఫయాజ్‌బాష చేతుల మీదుగా పౌష్టికాహారం కిట్లను అందచేశారు. ఈ కార్యక్ర మంలో వక్ఫ్‌బోర్డు ప్రెసిడెంట్ షాషావలి, వైస్‌ప్రెసిడెంట్ మెహబూబ్‌బాష, జాకీర్, ప్రభుత్వ ఖాజి హయాత్‌ఖాద్రి, ఇక్బాల్‌ఖాద్రి, అహ్మద్ రజాసాహెబ్, అహ్మద్ రజాఖాద్రీ, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశానికి అడ్మిషన్లు ప్రారంభం

తాడిపత్రిరూరల్, మే 7 ప్రభాతవార్త


అడ్మిషన్ల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మి తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థులు తమ పేర్లను ఈ నెల 10వతేదీలోపు కళాశాల కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి అడ్మిషన్ల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కళాశాలలో బిఎ, బికాం జనరల్, బికాం కంప్యూటర్స్, బిఎస్‌సి (ఎంపిసిఎస్), బిఎస్‌సి (బిజెడ్‌సి) కోర్సులు వున్నాయన్నారు. అనుభవం, అర్హత కలిగిన అధ్యాప కులచేత విద్యాబోధనతో పాటు సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కలదన్నారు. అడ్మిషన్ల ప్రచారంలో అధ్యా పకులు డాక్టర్ విశ్వాసరావు, డాక్టర్ ఎన్.సవితదేవి, తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9290500488, 9949018368, 6301810254, 8074793679లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో నాగత్రయ విగ్రహప్రతిష్ఠ


నాగత్రయ విగ్రహప్రతిష్ఠకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, మే 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోనరో డ్డులో వెలసిన శ్రీఆంజ నేయసా ్వ మి ఆలయంలో ఆదివారం శ్రీస ు్రబమణే శ్వరస్వా మి, నాగత్రయ విగ్రహప్రతిష్ఠ భక్తుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. మండల కన్వీనర్ బొంబా యి రమేష్‌నాయుడు, ఉపసర్పం చు కాసా చంద్రమోహన్, బొంబాయి బ్రదర్ వెంకటనాయుడులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని అన్నదాన కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మండల ప్రధాన కార్యదర్శి కోటచౌదరి, వార్డు మెం బర్స్ బాలపెద్దయ్య, పామిశెట్టి నాగరాజు, రాముడు, రామయ్య, దూద ేవలి, రామచంద్ర, పెద్దన్న, రామాంజి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గన్నెవారిపల్లికాలనీలో వంద కుటుంబాలు టిడిపిలోకి చేరిక

తాడిపత్రిఅర్బన్,

మే 7 ప్రభాతవార్త


మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

పట్టణ సమీపంలోని గన్నెవారి పల్లికాలనీలో దాదాపు వంద వైసిపికి చెందిన కుటుంబాలు చింబిలి రమణ ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్‌ఛైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి అభివృద్ధి, శుభ్రత విషయాలు గాలికి వదిలేశారని తిరిగి తాడిపత్రి పట్టణం అభివృద్ధి పథంలో నడవాలన్నా, పట్టణం పరిశుభ్రంగా వుండాలన్న జె.సి ప్రభాకర్‌రెడ్డితోనే సాధ్యమని అందుకే తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నామని వారు తెలిపారు. టిడిపిలో చేరిన వారిలో బిచ్చాపతి, పెద్దయ్య, వీరన ్న, ఆంజనేయులు, మహానంది, రాముడు, రామలింగం, తదితరులు వున్నారు.

## శ్రీరాముని మార్గం మానవాళికి ఆదర్శం
### - శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న సామకోటి


శ్రీసీతారాములు కళ్యాణోత్సవంలో పాల్గొన్న సామకోటి

ఓబుళదేవరచెరువు, మే 7, ప్రభాతవార్త : శ్రీరాముని మార్గం సమస్త మానవాళికి అదర్శం అని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలియచేశారు. మండలంలోని ఉగ్గిరెడ్డిపల్లిలో ఆదివారం నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణోత్స వంలో సామకోటి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీసీతారాములు ఆదర్శ దంపతులు అని శ్రీరాముని మార్గం ధర్మ మార్గం అన్నారు. శ్రీసీతారాముల కృపాకటాక్షములు అందరిపై ఉండాలని, ఈ యేడాదంతా ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవున్ని వేడుకున్నానన్నారు. గ్రామస్తులు సామకోటికి పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. సామకోటి వెంట హనుమంతరెడ్డి, క్రిష్ణమూర్తి, రాజేందర్‌రెడ్డి, ఆదినారాయణ, రామాంజినేయులు, రాజారెడ్డి, బేకరినాయుడు, బండి మంజు తదితరులు పాల్గొన్నారు.

8-5Pg10:Layout 1 08/05/23 11:58 PM Page 1



# మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ విజయభేరి

## 56 పరుగుల తేడాతో లక్నోసూపర్‌జెయింట్స్ ఓటమి




**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ విజయ యాత్ర కొనసాగిస్తోంది. ప్రత్యర్థి ఎవరైనా సరే ధీటుగా ఎదుర్కొంటున్నది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌ను హార్ధిక్ పాండ్యాసేన చిత్తుగా ఓడించింది. 227 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 171 పరుగులుమాత్రమేచేసింది. దీనితో 56 పరుగుల తేడాతో సూపర్‌విక్టరీకొట్టింది గుజరాత్‌జట్టు. లక్నో బ్యాటర్లలో ఓపెనర్లు డీకాక్ 41 బంతుల్లో 70 పరుగులు, ఏడుఫోర్లుమూడు సిక్సర్లతో చెలరేగాడు. కైల్‌మేయర్స్ 32 బంతుల్లో ఏడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 48 పరుగులుచేసి ఇద్దరుమాత్రమే రాణించారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు.

గుజరాత్ బౌలర్లలో నాలుగు వికెట్లతో మోహిత్‌శర్మ దుమ్మురేపాడు. షమీ, నూర్ అహ్మద్, రషీద్‌ఖాన్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నోసూపర్‌జెయింట్స్‌కు సూపర్‌బోణీ వచ్చింది. ఆజట్టు ఓపెనర్లు రెచ్చిపోయి ఆడారు. క్వింటన్ డీకాక్, కైల్‌మేయర్స్ ఇద్దరూ పోటీపడిమరీ బౌండరీలు బాదేశారు. ఈ ఇద్దరి ధాటికి గుజరాత్ బౌలర్లు డిఫెన్స్‌లో పడ్డారు. ఈ క్రమంలో మొదటి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ప్రమాదకరంగా మారుతున్న ఈజోడికి బ్రేకులు వేసాడు మోహిత్‌శర్మ. 32 బంతుల్లో 48 పరుగులుచేసిన కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాట పట్టాడు. కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాటపట్టాడు. కైల్‌మేయర్స్ ఇచ్చిన క్యాచ్‌ని రషీద్‌ఖాన్ అద్భుతంగా పట్టాడు. దీనితో 88 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాతవచ్చిన దీపక్‌హుడా మళ్లీ నిరాశనే మిగిల్చాడు. 11 బంతుల్లో 11పరుగులుచేసి షమీ బౌలింగ్‌లోక్రీజును వీడాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా డీకాక్ తన అర్థసెంచరీపూర్తిచేసాడు. అయితే ఆతనికి మరో ఎండ్‌లో సహకారంలేదు. మార్కస్ స్టొయినిస్ నాలుగు పరుగులు మాత్రమేచేసి మోహిత్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. దీనితో 130 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. తర్వాత దూకుడు మీదున్న క్వింటన్ డీకాక్‌కూడా 70 పరుగులుచేసి రషీద్‌ఖాన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

తర్వాత నికొలస్ పూరన్ మూడు పరుగులుమాత్రమేచేసి నూర్ అహ్మద్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత ఆయుష్ బదోని కాసేపు మెరుపులు మెరిపించాడు. అయితే అప్పటికే ఆలశ్యమయింది. చివరిలో బదోని కృణాల్‌పాండ్యాలను మోహిత్‌శర్మ ఔట్‌చేయడంతో లక్నో కథముగిసింది. అంతకుముందు గుజరాత్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. గుజరాత్‌జోరుకు లక్నో బౌలర్లు అల్లాడిపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 227పరుగులుచేసింది.

గిల్ 51 బంతుల్లో 94 పరుగులుచేసి నాటౌట్‌గానిలతిచాడు. ఏడుసిక్స్‌లు, రెండుఫోర్లుకూడా లాగేసాడు. వృద్ధిమాన్‌సాహా 43 బంతుల్లో 81 పరుగులుచేసాడు. పది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో రాణించాడు. ఇద్దరిధాటికి ఓదశలో గుజరాత్ ఇన్నింగ్స్ 250 పరుగుల దిశగాసాగింది. అఈయితే మిడిల్‌ఓవర్లలో గుజరాత్ బ్యాటర్లు కాస్త స్లో అవడంతో రెండుపరుగుల టార్గెట్‌కుమాత్రమే పరిమితం అయింది. హార్ధిక్ పాండ్యా 15 బంతుల్లో 25పరుగులు, డేవిడ్‌మిల్లర్ 12 బంతుల్లో 21పరుగులునాటౌట్‌గా నిలిచాడు. లక్నోబౌలర్లలో మోహిసిన్‌ఖాన్,అవేశ్‌ఖాన్‌లు చెరోవికెట్‌తీయగలిగారు.



## ఆర్సీబీ బౌలర్ సిరాజ్ తీరుపై నెటిజన్ల ఫైర్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్ ఆటతోనే కాకుండా తరచూ ఆటగాళ్లమధ్యజరిగే ఘర్షణలతోనూ వార్తల్లో నిలుస్తోంది లక్నో సూపర్‌జెయింట్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీగంభీర్‌మధ్యజరిగిన గొడవ మర్చిపోకముందే మరోవివాదం తలెత్తింది. ఢిల్లీతోజరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ ఢిల్లీ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తో వాగ్వాదానికి దిగాడు. మధ్యలోకలగచేసుకున్న డేవిడ్ వర్నార్‌తోసైతం గొడవపడ్డాడు. ఢిల్లీకేపిటల్స్ ఓపెనర్లు ఫిల్‌సాల్ట్, డేవిడ్ వార్నర్లు మ్యాచ్‌లో ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లు కొడుతూ స్కోరుబోర్డును పరుగులుపెట్టించారు. ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ బౌలింగ్‌లోనూ దంచికొట్టాడు. బౌండరీతో సిరాజ్‌కు వర్నార్ వెల్కమ్ పలికితే సాల్ట్‌సైతం భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. ఐదో ఓవర్‌లో సిరాజ్ మళ్లీ బౌలింగ్‌కు వచ్చాడు. ఆ ఓవర్‌లో తొలిరెండు బంతులను స్టాండ్స్‌లోకి పంపిన సాల్ట్‌మూడో బంతికి నాలుగుపరుగులుచేసాడు. నాలుగోబంతి ఎత్తులోనుండి వెళ్లడంతో అంపైర్ వైడ్‌గా ప్రకటించకపోవడంతో సాల్ట్ లెగ్ ఎంపైర్‌వైపు చూసాడు. లెగ్ అంపైర్ బంతిని చెక్‌చేసి వైడ్‌అని ప్రకటించాడు. అపుడు సిరాజ్‌నుచూసి సాల్ట్ ఏదో అన్నాడు. దీనితో సిరాజ్ ఆగ్రహంగా సాల్ట్‌పైకి దూసుకెళ్లాడు. మధ్యలోకి వచ్చిన వర్నార్‌కు సిరాజ్‌వేలు చూపిస్తూ వార్నింగ్ ఇచ్చాడు. తర్వాత సాల్ట్‌వైపుచూస్తూ తన నోటిపై వేలుపెట్టి నోరుమూసుకో అనేవిధంగ ఆసైగచేసాడు. అక్కడే ఉన్న ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్ సిరాజ్‌ను అక్కడినుంచి తీసుకెళ్లాడు. దీనితో ఇపుడు సిరాజ్‌పై పలువురు నెటిజన్లు మండిపడుతున్నారు.

## పిన్నవయసులోనే జైస్వాల్ రికార్డు



**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్ ఐపిఎల్ 16వ సీజన్‌లో తన ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఆదివారం ఎస్సార్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో జైస్వాల్ కొత్తరికార్డు సాధించాడు. 27 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద ఐపిఎల్‌లో వెయ్యిపరుగులు పూర్తిచేసిన పిన్నవయసు బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. రెండో పిన్నవయస్కుడని జైశ్వాల్‌ను క్రికెటర్లుప్రశ ంసించారు. 21 ఏళ్ల 130 రోజుల్లో 34 ఇన్నింగ్స్‌లో జైశ్వాల్ ఈఫీట్‌సాధించాడు. జైస్వాల్‌కంటేముందు రిషబ్‌పంత్ 20ఏళ్ల 218 రోజులు 35 ఇన్నింగ్స్‌లో వెయ్యిపరుగులుమార్క్ అందుకుని తొలిస్థానంలోనిలిచాడు.

## దాదాతో కోహ్లీ షేక్‌హ్యాండ్ నెట్టింట వైరల్!

**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ అధ్యక్షుడు టీమిండియా మాజీ సారథి సౌరబ్ గంగూలీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ మధ్య నెలకొన్న వివాదానికి తెరపడింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో గతనెల 15న ఢిల్లీకేపిటల్స్ రాయల్‌ఛాలెంజర్స్ జట్లమధ్య జరిగిన తొలిమ్యాచ్ సందర్భంగా గంగూలీకి కరచాలనం ఇచ్చేందుకు విరాట్ విముఖత చూపించాడు. సోషల్‌మీడియాలో ఆసంఘటన వైరల్ అయింది. తాజాగా శనివారం మరోసారి రెండుజట్లమధ్యపోరుజరిగింది. ఇందులో బెంగళూరుపై ఢిల్లీ అద్భుత విజయం సాధించింది. ఈ క్రమంలోనూ ఆర్సీబీ బౌలర్ సిరాజ్ ఢిల్లీ బ్యాటర్‌సాల్ట్‌లమధ్య స్వల్ప వాగ్వాదంచోటుచేసుకుంది. అయితే అంపైర్లు ఆటగాళ్లకు సర్దిచెప్పడంతో ఆది అంతటితో ఆగిపోయింది. మ్యాచ్‌ముగిసిన తర్వాత మాత్రం ఆసక్తికరసంఘటన జరిగింది. గతమ్యాచ్‌లో సౌరభ్ గంగూలీ కోహ్లీ ఒకరినొకరు ఆగ్రహంగా చూసుకోడం కరచాలనంచేసుకోడానికి విముఖత చూపించడంవంటివి జరిగితే ఈసారి మాత్రం గంగూలీ వద్దకువెళ్లిన విరాట్ ఆతడితో కరచాలనంచేసి కాసేపు ముచ్చటించాడు. దీనితో సోషల్‌మీడియాలో ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేసారు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈసారి లక్నోతో మ్యాచ్‌జరిగితే గౌతమ్ గంభీర్ కోహ్లీ ఇలాగే కలిసిపోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షించారు.



## సన్స్‌ఆఫ్ సెహ్వాగ్‌తో కోహ్లీ సరదా!

**మొహాలి:** ఢిల్లీకేపిటల్స్, ఆర్సీబీ జట్లమధ్య జరిగినపోటీలో విరాట్‌కోహ్లీని చూసేందుకు ఢిల్లీనుంచి కూడా అభిమానులు తరలివచ్చారు. గతంలో ఢిల్లీలో కోహ్లీ నివసించడం పశ్చిమ్‌విహార్‌లోని అద్దె ఇంట్లో ఉండే ఆతడితో పరిచయస్తులు అందరూ ఈమ్యాచ్ వీక్షించేందుకువచ్చారు. తర్వాత గుర్‌గాంవ్‌లోని డిఎల్‌ఎఫ్ ఫేజ్‌వన్‌లో సొంత ఇంటికి మారారు. బాలి వుడ్ నటి అనుష్కశర్మతో పెళ్లి తర్వాత తన కాపురం మొత్తం ముంబయికి షిఫ్ట్‌చేసాడు కింగ్‌కోహ్లీ. ఆలీబాగ్ ఏరియాలోని బంగ్లాలో నివసిస్తున్నాను. ఒకరకంగా విరాట్‌కోహ్లీ లోకల్‌బాయ్‌కావడంతో ఆతడినిచూడటానికి పెద్ద ఎత్తున ఫ్యాన్స్ వచ్చారు. మాజీ క్రికెటర్లుకూడా స్టేడియంలోకనిపించారు. టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్‌కుమారులు స్టేడియానికి వచ్చాఉఉ. ఆర్యవీర్ సెహ్వాగ్, వేదాంత్ సెహ్వాగ్ విఐపి బాక్స్‌లోకూర్చుని మ్యాచ్ తిలకించారు. మ్యాచ్‌ముగిసిన తర్వాత ఇద్దరూ కోహ్లీని కలిసారు. వారితో సరదాగా ఫోటోలకు కోహ్లీ ఫోజులిచ్చాడు.

## జట్టులోంచి పోతాడనుకుంటే తల్లకిందులుచేస్తాడు!

### లక్నో జట్టుపై చెలరేగిన వృద్ధిమాన్‌సాహా



**అహ్మదాబాద్:** ఐపిఎల్ ఆరంభ సీజన్‌నుంచి ఆడుతున్న అతికొద్ది మంది క్రికెటర్లలో వృద్ధిమాన్‌సాహా ఒకడు. వికెట్‌కీపర్ అనే ట్యాగ్‌లైన్ ఉండటంతో సాహా ఇన్నేళ్లయినా ఐపిఎల్‌లోకొనసాగుతూ వస్తున్నాడు. ఈ 16 ఏళ్లలో ఎన్నోజట్లకు ఆడిన సాహా మంచి అనుభవం గడించాడు. గతేడాది సాహా గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లడం అరంగేట్రం ఏడాదిలోనే ఆజట్టు ఛాంపియన్‌గా నిలవడంతో సాహా జట్టులో రెగ్యులర్‌ప్లేయర్‌గా మారిపోయాడు.

తాజాగా ఐపిఎల్ 16వ సీజన్‌లో సాహా అంతగా రాణించిందిలేదు. ఒకటో రెండోమ్యాచ్‌ల్లో తన ప్రభావంచూపించిన సాహా త్వరగానే ఔట్ అయ్యాడు. వచ్చీరావడంతో బౌండరీలు సిక్సర్లు కొట్టాలనేప్రయత్నంతో వికెట్ పారేసుకున్నాడు. కెఎస్‌భరత్ లాంటి నాణ్యమైన వికెట్‌కీపర్ ఉన్నా పాండ్యామాత్రం సాహాకే అవకాశం ఇచ్చాడు. సాహాలో ఉన్న ప్రత్యేకత ఇక ఆడటంలేదు. జట్టులోచోటు ఉండదన్న పరిస్థితుల్లో బ్యాటింగ్‌తోరాణిస్తాడు. లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అదేజరిగింది. ఈ సైఈజన్లఓ సాహా తొలిసారి తన బ్యాటింగ్‌పవర్‌చూపించాడు. 43 బంతుల్లోనే 81 పరుగులుచేసినసాహా ఇన్నింగ్స్‌లో పదిఫోర్లు నాలుగుసిక్సర్లు లాగేసాడు.

# క్రెడిట్ కార్డులతో బీమా చెల్లింపులకు నో!

**న్యూఢిల్లీ, మే 7:** నగదు రహిత లావాదేవీలు ఇటీవల విపరీతంగా పెరిగిపోయాయి. రానున్న మూడేళ్లలో రోజువారీ పేమెంట్స్‌లో సగం డిజిటల్ చెల్లింపులేనని నివేదికలు చెబుతున్నాయి.



క్రెడిట్ కార్డుల వినియోగం మధ్య విపరీతంగా పెరిగిపోతోంది. బీమా చెల్లింపుల నుంచి వివిధ రకాల వ్యాపార లావాదేవీల వరకు వినియోగదారులు వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే దీనికి అతి త్వరలో బ్రేక్ పడనుంది. బీమా పాలసీపై తీసుకున్న లోన్లు తిరిగి చెల్లింపు విధానంపై ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ తరహా లావాదేవీల్లో క్రెడిట్ కార్డు ద్వారా పేమెంట్ చేసే ఆప్షన్ నిలిపివేయాలని అన్ని జీవిత బీమా సంస్థలను ఉద్దేశించి సర్క్యులర్ విడుదల చేసింది. ఈ సూచనను వెంటనే అమల్లోకి తేవాలని ఆదేశించింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్, 1999లోని సెక్షన్ 14 కింద ఈ సర్క్యులర్‌ను ఐఆర్‌డిఎఐ జారీ చేసింది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ కూడా నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) టైర్-2 ఖాతాలలో సబ్‌స్క్రిప్షన్‌లు, కంట్రిబ్యూషన్‌ల కోసం క్రెడిట్ కార్డు చెల్లింపులు ఆమోదించడాన్ని నిలిపివేస్తున్నట్లు ఆగస్టు 2022లో ప్రకటించింది. అప్పు తీసుకోవడమే పరమావధి అన్నట్లు అంతగా అవసరంలేకున్నా బీమా పాలసీపై కస్టమర్లు రుణాలకు వెళ్తున్నట్లు ఐఆర్‌డిఎఐ గుర్తించిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రక్రియ పేపర్ లెస్‌గా ఉండడంతో చాలాసులభంగా ఈలోన్లు ఆమోదం పొందుతున్నట్లు నిపుణులుపేర్కొంటున్నారు. అత్యవసర ఆర్థిక పరిస్థితుల్లో మిక్కిలి ఉపయోగకరమైన ఎంపికను తక్షణ అవసరాల కోసం ఎక్కువగా యాక్సెస్ చేస్తున్నట్లు రెగ్యులేటరీ దృష్టికి వెళ్లనట్లు భావిస్తున్నారు.

# లాభాలను పంచుతున్న స్మాల్‌క్యాప్ షేర్లు

**ముంబై, మే 7:** వరుసగా స్మాల్ క్యాప్ షేర్లు తమ ప్రతాపాన్ని నిరూపించుకుంటున్నాయి. తమను నమ్మి ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడి దారులకు దీర్ఘకాలంలో మంచి రాబడులను అందిస్తున్నాయి. స్టాక్ ఎంపికలోనే ఇదంతా ఉంటుందని నిపుణులు చెబుతుంటారు. మంచి ఫండమెంట్స్ చూసుకుని షేర్లలో పెట్టుబడులు పెట్టడం చాలా ముఖ్యం. కిల్బర్న్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ షేర్లు పారిశ్రామిక ఉత్పత్తులను తయారు చేసే వ్యాపారంలో నిమగ్నమై ఉంది. మూడేళ్ల గడచిన 20 యేళ్ల కాలంలో పెట్టుబడి దారులు డబ్బును ఈ స్మాల్ క్యాప్ కంపెనీ 85 రెట్లు పెంచేసింది. తనను నమ్ముకున్న ఇన్వెస్టర్లకు కనకవర్షం కురిపిస్తూ మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. రూ.382.44 కోట్లు విలువైన స్మాల్‌క్యాప్ కంపెనీ గడచిన మూడు సంవత్సరాల్లో కూడా పెట్టుబడిదారులకు ఏకంగా 740 శాతం రాబడిని అందించింది. ఈ కంపెనీ కిందట బిఎస్ఇలో షేర్ విలువ రూ.12.55 వద్ద ఉండగా, ప్రస్తుతంమార్కెట్లో స్టాక్ ధర రూ. 106.05 వద్ద ఉంది. ఎవరైనా ఇన్వెస్టర్ మూడేళ్ల కిందట కిల్బర్న్ ఇంజినీరింగ్ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం రూ.8.45 లక్షలకు చేరుకుంది. అలాగే ఎవరైనా 20 యేళ్ల కిందట ఈ కంపెనీలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం దీర్ఘకాలం కొనసాగించి నట్లయితే రూ.85.5 లక్షలకు చేరుకుని ఉండేది.




## 10 నెలల గరిష్టానికి విదేశీ నిల్వలు!

**ముంబై, మే 7:** భారత విదేశీ మారక నిల్వలు 10 నెలల గరిష్టానికి చేరాయి. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తాజా గణాంకాల ప్రకారం ప్రస్తుత యేడాది ఏప్రిల్ 28తో ముగిసిన వారానికి విదేశీ మారక నిల్వలు అంతకుముందు వారంతో పోలిస్తే 4.5బిలియన్ డాలర్లు పెరిగి 588.78 బిలియన్ డాలర్లకు చేరాయి. రూపాయి మారకానికి మద్దతిస్తూ ఆర్‌బిఐ జోక్యం చేసుకోవడంతో నిల్వలు పెరిగాయి. విదేశీ మారక నిల్వల్లో సింహభాగమైన కరెన్సీ ఆస్తుల విలువ 4.996 బిలియన్ డాలర్లు పెరిగి 519.485బిలియన్ డాలర్లకు చేరిందని ఆర్‌బిఐ తెలిపింది. అయితే బంగారం నిల్వలు 494 మిలియన్ డాలర్లు తగ్గి 45.657 బిలియన్ డాలర్లకు చేరాయి. దేశంలో 2021 అక్టోబర్‌లో ఎప్పుడూ లేనంతగా విదేశీ మారకపు నిల్వలు 645 బిలియన్ డాలర్ల గరిష్ట స్థాయికి చేరాయి. అయితే అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయిపై ఒత్తిడి తలెత్తడంతో ఆర్‌బిఐ చర్యలు చేపట్టింది. దానికోసం పెద్ద ఎత్తున డాలర్లు ఖర్చు చేసింది. దాంతో ఇటీవల విదేశీమారకపు నిల్వలు కొంత మేర తగ్గాయి. ఈ క్రమంలో ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడం, ద్రవ్యోల్బణం కట్టడి, మూలధన వ్యయంపై దృష్టి, కరెంట్ ఖాతా లోటు తగ్గడం వంటి అంశాలు విదేశీ మారక నిల్వలు పెరిగేందుకు దోహదపడ్డాయని ఆర్‌బిఐ పేర్కొంది.



## అదానీ, టాటా పవర్‌లకు లాభాల జోరు

**ముంబై, మే 7:** దేశంలో ప్రైవేట్ విద్యుత్ రంగ సంస్థ అదానీ పవర్ తాజాగా తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. దీనికి ముందు టాటాల నేతృత్వంలో నడుస్తున్న టాటా పవర్ కూడా అద్భుతమైన ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో అదానీ పవర్ కంపెనీ రూ.5,242 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.4,645.47 కోట్లుగా ఉంది. యేడాది ప్రాతిపదికన 13శాతం అధిక లాభాన్ని నమోదు చేసింది. 2023 మొత్తం ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికాల్లో కలిగి కంపెనీ రూ.10,727 కోట్లను నికర లాభంగా నమోదు చేసింది. ఇక టాటా పవర్ కూడా లాభాల విషయంలో ఏ మాత్రం తగ్గనంటూ మంచి ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో నికర లాభం రూ.939 కోట్లుగా నమోదు చేసింది. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 48శాతం అధికమైంది. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరుపై రూ.2 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి కంపెనీ లాభం 3,810 కోట్ల రూపాయలుగా నిలిచింది.




# వాణిజ్యం

## ఫోన్‌పేలో యుపిఐ లైట్ ఫీచర్

**ముంబై, మే 7:** యుపిఐ చెల్లింపులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న మొత్తాలకూ యుపిఐని వినియోగించడం ఇప్పుడు సర్వ సాధారణమైంది. ఏ చిన్న వస్తువు కొన్నా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి బ్యాంకు ఖాతాలోని డబ్బులు చెల్లించొచ్చు. ఇందుకోసం యుపిఐ పిన్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు పిన్ ఎంటర్ చేసే పని కూడా లేకుండా మరింత సులభంగా చెల్లింపుల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) యుపిఐ లైట్ ఫీచర్‌ను తీసుకొచ్చింది. గతేడాది సెప్టెంబర్‌లోనే దీనిని ప్రవేశపెట్టింది. ఇప్పటికే పేటిఎం ఈ ఫీచర్‌ను ప్రారంభించింది. తాజాగా ఫోన్‌పే కూడా అదే జాబితాలో చేరింది. యుపిఐ లైట్ అంటే చిన్న మొత్తాల డిజిటల్ చెల్లింపుల కోసం తీసుకొచ్చిన ఫీచర్. సాధారణంగా పేమెంట్ చేయాలంటే యుపిఐ పిన్ తప్పనిసరి. ఈ ఫీచర్ యాక్టివేట్ చేసుకుంటే సింగిల్ క్లిక్‌తో పిన్ ఎంటర్‌చేసే పనిలేకుండా చెల్లింపులు చేయొచ్చు. ఇందుకోసం వ్యాలెట్‌లో కొంత మొత్తం యాడ్ చేయాల్సి ఉంటుంది. ఒకేసారి గరిష్టంగా రూ.2వేల వరకు అమౌంట్ యాడ్ చేసుకోవచ్చు. ఒకసారి రూ.200 వరకూ లావాదేవీని సింగిల్ క్లిక్‌తో పూర్తి చేయొచ్చు. ఒకవేళ బ్యాంకు సేవల్లో అంతరాయం ఉన్నా పేమెంట్ చేయడానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. సత్వరమే లావాదేవీ పూర్తి చేయొచ్చు.




## చాట్‌జిపిటికి ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి ఓకే..

**వాషింగ్టన్, మే 7:** ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో ప్రస్తుతం సంచలనాలు సృష్టిస్తోంది ఏఐ టూల్ చాట్‌జిపిటి. ఇది మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాబోతోందని, లక్షల ఉద్యోగాలు రానున్న కాలంలో పోనున్నాయని వార్తలు వెల్లువెత్తుతున్నాయి. అయితే దీనిపై ఇన్ఫోసిస్ ఫౌండర్ ఎన్ నారాయణ మూర్తి తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. టెక్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన 76 యేళ్ల నారాయణ మూర్తి పెరుగుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలి జెన్స్ ఉపయోగం గురించి మాట్లాడారు. జ్ఞానాన్ని పెంచుకునేందుకు చాట్‌జిపిటి ఆధునిక కాలంలో మంచి సాధనమని మూర్తి వెల్లడించారు. మానవ మెదడు చాలా శక్తివంతమైనదని, ఇది చాట్‌జిపిటి లాంటి ఏఐ టూల్స్ కంటే అత్యుత్తమంగా అవసరానుగుణంగా మార్పులు చేసుకోగలదని అన్నారు. అందువల్ల వేగంగా చాట్‌జిపిటి విస్తరించడంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఇలాగే 80ల దశకంలో కోడ్ జనరేటర్లు వచ్చినప్పుడు యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోతుందని ఆందోళనలు వెల్లువెత్తాయని, అయితే మానవ మేధస్సు వాటి కంటే అత్యుత్తమ పనితీరుతో పెద్ద సమస్యలకు పరిష్కారాలను చూపారన్నారు.




## బ్లూస్టోన్‌లో టీమ్‌సెక్ 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి!

**బెంగళూరు, మే 7:** రతన్ టాటా మద్దతు గత బెంగళూరుకు చెందిన ఆభరణాల కంపెనీ బ్లూస్టోన్‌లో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని సింగపూర్ స్టేట్ ఇన్వెస్టర్ టీమ్‌సెక్ ఆలోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ పెట్టుబడి ద్వారా బ్లూస్టోన్‌లో సుమారు 20శాతం వాటా ఆ కంపెనీకి సొంతం కానుంది. తర్వాత క్రమంగా ఈ పెట్టుబడి 500 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని తెలిసింది. కరోనా మహమ్మారి తర్వాత క్రమంగా ఆభరణాలకు డిమాండ్‌పెరుగుతుంది. చైనా తర్వాత ఇండియా రెండవ అతిపెద్ద ఆభరణాలను వినియోగించే దేశంగా ఉంది. బ్లూస్టోన్ స్టోర్లను విస్తరించడానికి ఇదే సరైన సమయం. ఈ ఒప్పందం ద్వారా భారత్ మార్కెట్లో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ వ్యాపారం పుంజుకుంటుందని బ్లూస్టోన్ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని చర్చలు సఫలమైతే జులై-సెప్టెంబరు నాటికి డీల్ కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. బ్లూస్టోన్ 2024 నాటికి 300 స్టోర్లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ ఒప్పందం గురించి టీమ్‌సెక్ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.

# వేడిలో ధరించాల్సిన దుస్తులు..




వేడిలో బయటికి వెళ్లాల్సి ఉంటుంది. ధరించాల్సిన దుస్తులను అప్పటికప్పుడు ఎంపిక చేసుకోవాలంటే సమయం సరిపోకపోవచ్చు. దీనికి పరిష్కారం వార్డ్‌రోబ్‌ను వేసవికి తగ్గట్లుగా సర్దుకోవడమే అంటున్నారు నిపుణులు.

**లేత వర్ణాలు..** ఈ ఎండల్లో తెలుపు లేదా లేతవర్ణాల దుస్తులను ఎంచుకుంటే మంచిది. సిల్కు దుస్తులను ఈ సీజన్ పూర్తయ్యేవరకు పై అరల్లో సర్దుకోవాలి. వార్డ్‌రోబ్‌లో మెత్తని కాటన్ దుస్తులను చేతికందేలా కింది అరలో సర్దుకుంటే అత్యవసరంలో తీసుకోవడానికి వీలుగా ఉంటుంది. దళసరిగా లేకుండా తేలికగా ఉండేలా పొడవు లేదా పొట్టిగా ఉండే మాక్సీలు సౌకర్యంగా అనిపిస్తాయి. మెడచుట్టూ లేస్ లేదా ఎంబ్రాయిడరీ ఉన్న లేత గులాబీ, నీలం ఆకుపచ్చ, ఊదా వర్ణాల్లో స్లిప్ డ్రెసెస్ వార్డ్‌రోబ్‌లో ఉండాలి. ఈ ఎంపిక సాదాగా అనిపిస్తూనే హుందాతనాన్ని తెచ్చి పెడతాయి. చేతులకు, కింది అంచులకు రఫెల్స్ ఉండే గౌన్ల ఎంపిక సమ్మర్ స్పెషల్ అవుతుంది.

**పూల డిజైన్లు..** వేసవిలో పూల డిజైన్లు మరింత ప్రత్యేకంగా ఉంటాయి. పగటిపూట, సాయంత్రం పార్టీ, డిన్నర్‌కు లేదా పిక్‌నిక్ అవుట్‌ఫిట్స్‌గా లేత, ముదురు వర్ణాల పూలడిజైన్ల వస్త్రశ్రేణి సందర్భానికి తగినట్లుగా నప్పుతుంది. తేలికైన సిల్కుపై చిన్నచిన్న లేత, ముదురు వర్ణాల్లో పూల సెల్ఫ్ డిజైన్లతోపాటు కాటన్ ఆర్గంజాపై లేలేత వర్ణాల ఫ్యాబ్రిక్ పెయింటింగ్ వేసిన గౌన్లు లేదా చుడీదార్ ఈ కాలానికి నప్పుతాయి. వీటిని వార్డ్‌రోబ్‌లో ప్రత్యేకంగా హ్యాంగర్స్‌కు విడివిడిగా సర్దుకుంటే అప్పటికప్పుడు సిద్ధం అవడానికి సౌకర్యంగా ఉంటుంది.

**క్లాసిక్‌గా..** పార్టీలు లేదా స్నేహితులను కలవడానికి వెళ్లేటప్పుడు నలుపు మినీ డ్రస్ చూడటానికి క్లాసిక్‌గా కనిపిస్తుంది. స్ట్రెప్స్‌తో బాడీ స్క్వేర్ నెక్‌తో ఉన్నదాన్ని ఎంపిక చేసుకుంటే మిమ్మల్ని అందరిలో ప్రత్యేకంగా నిలుపుతుంది. వార్డ్‌రోబ్‌లో ఈ క్లాసిక్ డ్రస్‌కు చోటివ్వడం తప్పనిసరి. మ్యాచింగ్ చెప్పులు, పొడవైన హ్యాండ్‌బ్యాగు ఈ తరహా వస్త్రశ్రేణికి అదనపు అందాన్నిస్తాయి. మృదువైన కాటన్ లోదుస్తులు, తేలికైన దుపట్టాలు, షాల్స్ ఎంపికతో వేసవిని ఉల్లాసంగా గడపొచ్చు. కాటన్ బూట్లు, కూలింగ్ గ్లాసెస్ తప్పనిసరి. ❑

# వెనుదిరగని తత్వమే విజేతగా..



**ఉన్నచోటే ఉండిపోవాలనుకునే తత్వం కాదామెది. స్వతంత్రంగా ఎదగాలనుకున్నారు. అవాంతరాలూ, అడ్డంకులూ ఎన్ని ఎదురైనా.. ముందుకే సాగారు. అవసరాన్ని బట్టి.. వ్యాపారవేత్త, లాయరు, డ్రైవరుగా మారిపోయారు. పరిస్థితి ఏదైనా వెనుదిరగని ఆ తత్వమే ఆమెను విజేతగా నిలబెట్టింది. తనే సుధార్చన.. ఆ ప్రయాణం ఆమె మాట్లోనే...**

జీవితంలో నాకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలన్న ఆశ, అనుకున్న పని పూర్తి చేయడానికి ఎంతటి కష్టానికైనా వెనుకాడని తత్వమే నన్ను వ్యాపారవేత్తగా నిలబెట్టాయి. మాది విజయనగరం జిల్లా, కొత్తపాలెం. డిగ్రీ పూర్తవగానే పెళ్లయ్యింది. మావారు కోటి. మాకిద్దరు పిల్లలు. ఇంజినీరింగ్ చేస్తున్నారు. జీవితం హాయిగా సాగిపోతున్నా.. ఏదో అసంతృప్తి స్వయం కృషితో ఎదిగినవారికే జీవితం విలువ తెలుస్తుందని నాన్న ఎప్పుడూ చెబుతుండేవారు. అదే నాకు సొంతంగా ఏదైనా చేయాలన్న కోరికను కలిగించింది. ఎన్నో మార్గాలు అన్వేషించా. దుస్తుల వ్యాపారం ఆకర్షించడంతో ఇంట్లోనే కుటుంబ సభ్యులు ఇచ్చిన రూ.50 వేల పెట్టుబడితో వ్యాపారం మొదలు పెట్టా. తక్కువ వ్యవధిలోనే గుర్తింపూ వచ్చినా.. ఎక్కడో, ఎవరో తయారు చేసిన వాటిని అమ్మడంలో నా ప్రత్యేకత ఏముంది అనిపించి ఆలోచనలో పడ్డా.

**రెండో అడుగు...**

ప్లాస్టిక్ వస్తువుల నిషేధం జోరుగా సాగుతోంది. ప్రత్యామ్నాయాలపై దృష్టిపెడితే భవిష్యత్తు బాగుంటుందని పేపరు ప్లేట్లను తయారు చేద్దామనుకున్నా. శిక్షణనీ తీసుకున్నా.

సంస్థ ఏర్పాటుకి రెండెకరాల భూమిని కొని, రుణం తీసుకుని ఉత్పత్తి మొదలుపెట్టా. కొంతమంది మహిళలకు ఉపాధినీ కల్పించా. కానీ, దీంతో వీరందరికీ ఏడాదంతా పనులు చూపించడం అసాధ్యం. అందుకే మరో వ్యాపారాన్నీ చేయాలనుకున్నా. మా ప్రాంతం నుంచి ఏటా దేశవిదేశాలకు మామిడి కాయలూ, పండ్లూ ఎగుమతి అవుతాయి. వాటి ప్యాకింగ్‌కి అట్టపెట్టెలు ఢిల్లీ, విశాఖ వంటి చోట్లే దొరకడం గమనించా, స్థానికంగా తయారు చేసే గిరాకీతోపాటు రైతులకూ చార్జీలు కలిసొస్తాయని తయారీ ప్రారంభించా. చుట్టుపక్కల ప్రాంతాల రైతుల నుంచి పెద్ద ఎత్తున ఆర్డర్లు మొదలయ్యాయి. గత అప్పులన్నీ తీరడమే కాదు. ఆదాయమూ మొదలైంది. ప్రస్తుతం రూ.కోటి వరకూ వ్యాపారం చేస్తున్నా. తాజాగా ఎంఎస్ ఎంఈ యువ పారిశ్రామికవేత్త పురస్కారాన్ని అందుకోవడం మరచిపోలేని అనుభవం.



**కష్టాలు ఎదురైనా...** ఇప్పుడంతా సవ్యంగా సాగుతోంది కానీ.. పరిశ్రమ ప్రారంభంలో ఇబ్బందులెన్నో! రూ.50 లక్షలతో మెషినరీ బుక్ చేస్తే.. సంస్థ సకాలంలో యంత్రాలనే ఇవ్వకపోగా ఏకంగా చేతులెత్తేసింది. దీంతో కోర్టును ఆశ్రయించాను. కొన్నాళ్లయ్యాక కేసు గెలవలేమంటూ నా తరపు న్యాయవాది వెనకడుగు వేశారు. నావైపు న్యాయం ఉంది. కచ్చితంగా గెలవగలననే ధైర్యం నాది. అందుకే నా కేసు నేనే వాదించుకుంటానని జడ్జి అనుమతి తీసుకున్నా. సాక్ష్యాధారాలను చూపించి కేసు గెలిచా. నా యంత్రాలు నేను దర్కించుకున్నా. అంతటితో అయిపోలేదు. తీరా వాటిని బిగించాక నిపుణులు శిక్షణ తీసుకొని నేను మొదటి కార్మికురాలినయ్యా. తర్వాత ఇంకొందరికి నైపుణ్యాలు నేర్పి పని మొదలుపెట్టా. కాస్త గాడిలో పడ్డామనుకోగానే కరోనా! ఎక్కడి పనులక్కడే ఆగిపోయాయి. అయినా నిబ్బరం కోల్పోలేదు.

దీన్నుంచీ గట్టెక్కడానికి కలెక్టర్ అనుమతితో తయారీ కొనసాగించా. కానీ సరకుని గమ్యస్థానానికి చేర్చేందుకు డ్రైవర్లు దొరకలేదు. ఈ సారి డ్రైవర్ అవతారం ఎత్తా, ఐషర్, బొలేరో వాహనాలను నడుపుతూ పండ్ల పెట్టెలను గమ్యస్థానానికి చేర్చాను. ఎలాగైతేనేం నేననుకున్న మార్గం మొండిగా సాగుతూ మరో 20 మంది మహిళలకు కల్పిస్తుండటం గర్వంగా అనిపిస్తుంది. కష్టాలెదురయ్యాయని ప్రయాణం ఆపొద్దు. మరింత పట్టుదలతో సాగితే విజయం సాధ్యమే. అందుకు నేనే ఉదాహరణ. ❑

## చెలి చిట్కా

గోడలపై పెన్సిల్, పెన్ను మరకలు పోవాలంటే శుభ్రమైన వస్త్రాన్ని పాలలో ముంచి తుడిస్తే సరి. ❑



# 40ల్లో పొదుపు చేయండిలా..



**యుక్త వయసులో పెళ్లి, పిల్లలు, ఇంటి బాధ్యతల కారణంగా ఉద్యోగాన్ని పక్కన పెట్టేస్తాం. ఇక పొదుపు ఎక్కడ వీలవుతుంది. కానీ మనకంటూ ప్రత్యేకంగా పొదుపు చాలా ముఖ్యం. 40ల్లోకి వచ్చాక పొదుపు చేయాలనుకున్నా మంచి ఆలోచనే. దానికి కొన్ని పద్ధతులు పాటించమంటున్నారు నిపుణులు.**

- ఇప్పుడు పెట్టుబడి పెట్టేందుకు చాలానే అవకాశాలున్నాయి. మార్కెట్ గురించి తెలియసజేసే వీడియోలు చూడండి. అనుభవజ్ఞుల సలహా తీసుకోండి. వాటి గురించి పూర్తి అవగాహన వచ్చాక కొద్ది మొత్తంలో మార్కెట్లో పెట్టుబడిగా పెట్టండి.
- అత్యవసరానికి కొంత డబ్బును తీసి ప్రతి నెలా పక్కన పెట్టుకోండి. ఇది తప్పనిసరిగా చేయాల్సిన పొదుపు. ఎందుకంటే అత్యవసరంగా ఏమైనా అవసరమైతే అప్పటికప్పుడు అప్పు చేయాల్సి వస్తుంది. అలా కాకుండా అందుబాటులో నగదు ఉంటే ఇబ్బంది ఉండదు.
- ఇంతకు ముందు తీసుకున్న రుణాలు, క్రెడిట్‌కార్డు, లోన్‌లు తేర్చేయాలి. లేకపోతే మీరు పొదుపు మీద దృష్టి పెట్టలేదు. ఈ వయసులో పొదుపు చేయాలే కానీ అప్పులు కాదని గుర్తుంచుకోండి.
- జీవిత బీమా తప్పనిసరిగా తీసుకోండి. కుటుంబీకులకు ఆసరాగా ఉంటుంది. అనవసరపు ఖర్చులను దాటవేయండి. అత్యవసరం అనుకున్న వాటికి మాత్రమే ఖర్చు చేయండి. వీకెండ్ ఏమైనా ప్లానింగ్ చేయాల్సి వస్తే నెల ప్రారంభంలోనే దీని గురించి ప్రణాళిక వేసుకుంటే సరి. ❑



# గుమ్మడికాయ పులుసు

**కావలసినవి :** గుమ్మడికాయ ముక్కలు - ఒకటిన్నర కప్పు, పచ్చిమిర్చి- ఒకటి, ఉల్లిపాయలు-రెండు, కరివేపాకు-కొద్దిగా, ఆవాలు-అరటీస్పూన్, జీలకర్ర-అర టీస్పూన్, మెంతులు-చిటికెడు, చింతపండు-రెండు టేబుల్‌స్పూన్లు, కారం- ఒక టీస్పూన్, ధనియాలపొడి - ఒక టీస్పూన్, బెల్లం-రెండు టేబుల్‌స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, కొత్తిమీర- ఒక కట్ట, నూనె - సరిపడా.

**తయారీ విధానం :** చింతపండును నీటిలో శుభ్రంగా కడిగి పులుసు సిద్ధం చేసి పెట్టుకోవాలి. ఒకపాన్‌లో నూనె వేసి కాస్త వేడి అయ్యాక ఆవాలు, జీలకర్ర, మెంతులు వేసి వేగించాలి. కరివేపాకు, పచ్చిమిర్చి వేసి మరికాసేపు వేగనివ్వాలి. ఇప్పుడు ఉల్లిపాయలు వేసి కాస్త ఉప్పు చల్లాలి. ఉల్లిపాయలు వేగిన తరువాత గుమ్మడికాయ ముక్కలు వేసి వేగించాలి. పసుపు, కారం వేసి మరో రెండు నిమిషాలపాటు వేగనివ్వాలి. ఇప్పుడు బెల్లం, చింతపండు రసం పోసి కలియబెట్టాలి. చిన్న మంటపై మరగనివ్వాలి. పులుసు మరుగుతున్న సమయంలో ధనియాల పొడి వేయాలి. రుచి చూసి తగినంత ఉప్పువేసుకోవాలి. చివరగా కొత్తిమీర చల్లి దింపుకొంటే ఘుమఘుమలాడే గుమ్మడికాయ పులుసు రెడీ. ❑

# పూల కోసం బ్యాగులు









టీపాయి, భోజనబల్లపై పెట్టిన ఈ బ్యాగులను చూస్తే అప్పుడే మార్కెట్ నుంచి పూలను కొనొక్కొచ్చి అక్కడ పెట్టినట్లు అనిపిస్తుంది కదూ. ఇవన్నీ సంచుల్లా కనిపించే అందమైన పూలకూజాలు. రంగురంగుల గులాబీలు, చామంతులు, వర్ణబరితమైన తులిప్‌లు, జర్బెరాలతో నిండుగా కనిపిస్తూ ఎక్కడుంచినా చాలు. ఆ చోటంతా అందం పరుచుకుంటుంది. అలాగే చేప పిల్లలు కదలాడుతూ.. నిజమైన అక్వేరియంలా ఉన్న పరాదర్శకమైన బ్యాగులు కూడా ఫవర్‌వాజ్‌లే. ఇటికి కొత్తదనాన్నిస్తున్న ఈ బ్యాగులన్నీ భలేగున్నాయి కదూ.













# వేసవిలో తాటి ముంజల మేలు


వేసవిలో దొరికే ముఖ్యమైన పండ్లలో తాటి ముంజలు కూడా ఒకటి. ఇవి చూడటానికి జెల్లీలా, పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా ఉంటాయి. తియ్యగా నోట్ల వేసుకుంటే కరిగిపోయేలా ఉందే వీటి లోపలి భాగంలో నీరు ఉంటుంది. అలాగే వీటిని కన్నడలో 'తాటి నుంగు' అని తమిళంలో 'నుంగు' నా అంటారు. ఈ పండు శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని ఐస్ యాపిల్ అని కూడా అంటారు ఎండాకాలం ప్రారంభం కాగా తాటి ముంజలు మార్కెట్లో మనకు దర్శనమిస్తాయి. మరి శరీరాన్ని చల్లబరిచే ఈ తాటి ముంజుల్లో ఉండేపోషకాలు. ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి. అవేంటో తెలుసుకుదాం..

**చలువ కోసం ...** ఈ పండు క్యాలరీలు తక్కువ మొత్తంలో, శరీరానికి కావాల్సిన శక్తి ఎక్కువ మొత్తంలో ఉంటాయి. కాబట్టి వేసవిలో చలువ కోసం తాటి ముంజల్ని తినడం చాలా అవసరం. కొంతమందికి ఎండాకాలంలో వేడికి ముఖంపై చిన్న చిన్న మొటిమల్లా వస్తూంటాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే కూడా తాటి ముంజల్ని తినాల్సిందే.

**డీహైడ్రేషన్ నుంచి ఉపశమనం...** ఎండాకాలంలో ఎన్ని నీళ్లుతాగినా అది చెమట రూపంలో బయటికి వెళ్లిపోయి డీహైడ్రేట్ అయిపోవడం సర్వసాధారణం. కాబట్టి ముంజల్లో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల వీటిని తింటే ఈ సమస్య నుంచి మనల్ని కాపాడుకోవచ్చు. వేసవిలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, చక్కెరలను ఇవి బ్యాలన్స్ చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ బి, ఐరన్, క్యాల్షియం శరీరానికి చాలా అవసరం. ఈ పండ్లు ఆకారంలో లీచీ పండును పోలి ఉంటాయి. రుచి లేత కొబ్బరిలా ఉంటుంది.

**గర్భిణులకూ మంచిదే...** ప్రెగ్నెన్సీ సమయంలో కొంతమందికి ఏది తిన్నా జీర్ణం కాక పోవడం లాంటి సమస్య ఎదురవుతుంది. అలాంటి వారు ముంజల్ని తినాలి. ఫలి తంగా జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అంతేకాకుండా.. ఈ సమయంలో ఎదురయ్యే మలబద్ధకం, ఎసిడిటీ.. లాంటి ఆరోగ్య సమస్యల్ని కూడా దూరం చేస్తాయి ఈ పండ్లు.

**బరువునూ తగ్గిస్తాయి..** తాటి ముంజల్లో శరీరానికి కావాల్సిన ఎ,బిసి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం.. వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటి లో అధిక మొత్తంలో నీరు ఉండటం వల్ల శరీర బరువును తగ్గించడంలో ఇవి ఎంతగానో తోడ్పడతాయి. అలాగే చికెన్‌పాక్స్‌తో బాధపడే వారికి దురద నుంచి ఉపశమనం అందించి, శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.



**విషపదార్థాలు మాయం...** తాటి ముంజలు కాలేయ సంబంధ సమస్యల్ని కూడా తగ్గిస్తాయి. ఈ పండులో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విషపదార్థాలను తొలగిస్తుంది.

**క్యాన్సర్ల నుంచి...** తాటి ముంజలు.. వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేసే ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటి వాటిని నిర్మూలిస్తాయి. కాబట్టి ఈ పండుని ఎక్కువగా తినడం వల్ల క్యాన్సర్ల నుంచి కూడా దూరంగా ఉండొచ్చు. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచి.. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలన్స్ చేయడంలో కూడా ముంజులు కీలక పాత్ర పోషిస్తాయి.

**అలసట దూరం...** వేసవిలో అలా కాసేపు బయటికి వెళ్లొస్తేనే అలసిపోతాం కదా! అంతేకాదు.. విపరీతమైన చెమట కూడా పట్టేస్తుంది. ఫలితంగా శరీరం అధిక మొత్తంలో నీటిని కోల్పోతుంది. ఈ క్రమంలో శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించి, అలసట నుంచి ఉపశమనం పొందడానికి ఒక సులువైన మార్గం.. తాటి ముంజల్ని తినడం.

**పొట్టు తీయకుండా తినాలి. ..** చాలా మంది ముంజలపైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయి. అనారోగ్యంతో బాధపడు తున్న వారికి అవి చాలా అవసరం. అలాగే ఈ పొట్టు వల్లే శరీరానికి ఎక్కువ చలువ చేస్తుంది. కాబట్టి తాటి ముంజల్ని పొట్టు తీయకుండా తింటేనే ఆరోగ్యానికి మంచిది. వేసవిలో మాత్రమే దొరికే తాటి ముంజల వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. ❑

# కైలాస పర్వతం



దేవదేవుడైన శంకరుడి మందిరం మణి విభూషితం గానూ, బంగారు మయంగానూ, స్ఫటిక నిర్మితం గానూ ఉన్న గోపురాలతో అలరా రుతూ ఉంటుంది. అక్కడ పట్టు వస్త్రాలను కప్పి ఉన్న మణిమయ సింహాసనాలు ఉంటా యి. ఆ సింహాసనాలపైనే పరమేశ్వరుడు ఆసీనుడై ఉంటాడు. బ్రహ్మ, ఇంద్ర, ఉపేంద్రుల తో పూజలందుకుంటున్న భూతేంద్రులు, ప్రమథ గణాలు అక్కడ ఉంటాయి. భూతేంద్రులు, సిద్ధులు, ప్రమథులు, రుషులు, గంధర్వులు, బ్రహ్మాది దేవతలు మంగళ వాద్య రవళుల నడుమ నిత్యం పరమే శ్వరుడిని కొలుస్తూ ఉంటారు. అక్కడికి సమీపంలో యక్షేశ్వ రుడైన కుబేరుడు నివసిస్తూ ఉంటాడు. కుబేర నగరంలో కోటి సంఖ్యలో యక్షులతోపాటు పుణ్యాత్ములు నివసిస్తుంటారు. కేబుర శిఖరం నుంచి మందాకినీ నది ప్రవహి స్తూ ఉంటుం ది. ఆ నదిలోకి దిగేందు కు అనువుగా కావలసిన చోట్ల బంగారు మెట్లు నిర్మితమై ఉంటాయి. మందాకిని నదిలో సుగంధ భరిత పుష్పాలు వికసించి మనోహరంగా ఉం టాయి. యక్ష, గం ధర్వ, అప్సర స్త్రీలు, దేవ, దానవ, కిన్నెరులు ఆ నదిలో ఆనందంగా సాన్న పానాలను చేస్తుంటారు. మందాకినీ నదికి ఉత్తరభాగంలోను, కనక నందానది కి తూర్పు భాగంలోనూ నందా నదికి నైరుతి దిక్కున ఉండే రుద్రపురిలో సాంబసదాశివుడు అమ్మవారితో హాయిగా విహరిస్తుంటాడు అని లింగ పురాణం ఇలా శివనివాస స్థానాన్ని పేర్కొంటోంది. ❑

ఆధ్యాత్మికం

# చిన్నప్పటి నుంచే వక్తలుగా..

చిన్నారులకు చిన్న ప్పటి నుంచే ప్రసంగ నైపుణ్యాలను నేర్పిం చాలంటున్నారు నిపుణులు. అది వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని సూచిస్తున్నారు. ఎలా శిక్షణనివ్వాలో చెబుతున్నారిలా.



**రాయడంలో...** మనసులోని ఆలోచనలు వ్యక్తీకరించడం చిన్నారులకు రావాలి. ఇందుకోసం ముందుగా తమ అభిప్రాయా లను ఓ కాగితంపై వరుసగా రాయమని చెప్పాలి. ఇలా చేస్తే సరైన పదాలు వినియోగించడం అలవడుతుంది. చిన్న చిన్న పొరపాట్లున్నా విమర్శించకూడదు. ప్రశంసించి సరైన పదాలుంటే మరింత బాగుంటుందని చెప్పాలి. అలా కొత్త పదాలను నేర్పాలి. ఆ తర్వాత ఆ వ్యాసాన్ని చూస్తూ చూదవడం కాకుండా మాట్లాడుతున్నట్టు చెప్పేలా నేర్పాలి. అదే ప్రసంగం అని చెప్పాలి. ఇలా చేస్తుంటే వారి ఆలోచనలను ఇతరులెం దుట స్పష్టంగా, సూటిగా చెప్పడానికి సంకో చించరు. ఇది వారికి మంచి వ్యాయామంలా మారుతుంది.

**పలు రకాలుగా.. వేదిక ఏదైనా సరే..** అందరినీ నవ్వించేలా, అలాగే అసలైన విషయాన్ని వారికి చేరవేసేలా మాట్లాడటం ఓ కళ అని పిల్లలకు తెలియజేయాలి. ప్రసంగం మధ్యలో సందర్భోచితంగా ఓ కథను చెప్పడం నేర్పాలి. అలా ఓ ప్రసంగంలో పలు రకాల హావభావాలుండాలనే నియమం ఉంటుందని అవగాహన కలిగించాలి. ఇందుకోసం సమయం ఉన్నప్పుడల్లా వారితో కథలు చెప్పించాలి. ఇది మాట్లాడే నైపుణ్యాలను పెంచుతుంది. ఇవన్నీ భయాన్ని దూరం చేసి ఎంతమంది ఎదుటైనా ధైర్యంగా మాట్లాడగలిగేలా చేస్తాయి.

**ఇంటికే..** కొందరు పిల్లలు ఇంట్లో అందరి ఎదుట గట్టిగా, ధైర్యంగా మాట్లాడతారు. తీరా బయటకెళ్లేసరికి భయం ఆవరిస్తుంది. లేదా సిగ్గుపడుతూ వెనుకడుగు వేస్తుంటారు. ఇటువంటి వారికి రోజూ చిన్న వ్యాయామంగా స్నేహితుల ముందు ఏదైనా ఒక విషయంపై మాట్లాడమని చెప్పాలి. ఆ అంశంపై ముందుగా వివరాలు సేకరించడం నేర్పాలి. నిర్ణీత సమయం అని లేకుండా సరదాగా సాగేలా చూస్తే చాలు. క్రమేపీ వారిలో కూడా భయం పోతుంది. మంచి వక్తలుగా మారతారు. ❑

# మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ విజయభేరి

## 56 పరుగుల తేడాతో లక్నోసూపర్‌జెయింట్స్ ఓటమి




**అమ్మాదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ విజయ యాత్ర కొనసాగిస్తోంది. ప్రత్యర్థి ఎవరైనా సరే ధీటుగా ఎదుర్కొం టున్నది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌ను హార్థిక్ పాండ్యాసేన చిత్తుగా ఓడించింది. 227 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 171 పరుగులుమాత్రమేచేసింది. దీనితో 56 పరుగుల తేడాతో సూపర్‌విక్టరీకొట్టింది గుజరాత్‌జట్టు. లక్నో బ్యాటర్లలో ఓపె నర్లు డీకాక్ 41 బంతుల్లో 70 పరుగులు, ఏడుఫోర్లుమూడు సిక్సర్లతో చెలరేగాడు. కైల్‌మేయర్స్ 32 బంతుల్లో ఏడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 48 పరుగులుచేసి ఇద్దరుమాత్రమే రాణించారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు.

గుజరాత్ బౌలర్లలో నాలుగు వికెట్లతో మోహిత్‌శర్మ దుమ్మురేపాడు. షమీ, నూర్ అహ్మద్, రషీద్‌ఖాన్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నోసూపర్‌జెయింట్స్‌కు సూపర్‌బోణీ వచ్చింది. ఆజట్టు ఓపెనర్లు రెచ్చిపోయి ఆడారు. క్వింటన్ డీకాక్, కైల్‌మేయర్స్ ఇద్దరూ పోటీపడిమరీ బౌండరీలు బాదేశారు. ఈ ఇద్దరి ధాటికి గుజరాత్ బౌలర్లు డిఫెన్స్‌లో పడ్డారు. ఈ క్రమంలో మొదటి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ప్రమాదకరంగా మారుతున్న ఈజోడికి బ్రేకులు వేసాడు మోహిత్‌శర్మ. 32 బంతుల్లో 48 పరుగులుచేసిన కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాట పట్టాడు. కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాటపట్టాడు. కైల్‌మేయర్స్ ఇచ్చిన క్యాచ్‌ని రషీద్‌ఖాన్ అద్భుతంగా పట్టాడు. దీనితో 88 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాతవచ్చిన దీపక్‌హుడా మళ్లీ నిరాశనే మిగిల్చాడు. 11 బంతుల్లో 11పరుగులుచేసి షమీ బౌలింగ్‌లోక్రీజును వీడాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా డీకాక్ తన అర్థసెంచరీపూర్తిచేసాడు. అయితే ఆత నికి మరో ఎండ్‌లో సహకారంలేదు. మార్కస్ స్టొయినిస్ నాలుగు పరుగులు మాత్రమేచేసి మోహిత్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. దీనితో 130 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. తర్వాత దూకుడు మీదున్న క్వింటన్ డీకాక్‌కూడా 70 పరుగులుచేసి రషీద్‌ఖాన్ బౌలిం గ్‌లో ఔట్ అయ్యాడు.

తర్వాత నికోలస్ పూరన్ మూడు పరుగులుమాత్రమేచేసి నూర్ అహ్మద్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత ఆయుష్ బదోని కాసేపు మెరుపులు మెరిపించాడు. అయితే అప్పటికే ఆలశ్యమయింది. చివరిలో బదోని కృణాల్‌పాండ్యాలను మోహిత్‌శర్మ ఔట్‌చేయడంతో లక్నో కథముగిసింది. అంతకుముందు గుజరాత్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. గుజరాత్‌జోరుకు లక్నో బౌలర్లు అల్లాడిపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 227పరుగులుచేసింది.

గిల్ 51 బంతుల్లో 94 పరుగులుచేసి నాటౌట్‌గానిలతిచాడు. ఏడుసిక్స్‌లు, రెండుఫోర్లుకూడా లాగేసాడు. వృద్ధిమాన్‌సాహా 43 బంతుల్లో 81 పరుగులుచేసాడు. పది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో రాణించాడు. ఇద్దరిధాటికి ఒదశలో గుజరాత్ ఇన్నింగ్స్ 250 పరుగుల దిశగాసాగింది. అఈయితే మిడిల్‌ఓవర్లలో గుజరాత్ బ్యాటర్లు కాస్త స్లో అవడంతో రెండుపరుగుల టార్గెట్‌కుమాత్రమే పరిమితం అయింది. హార్థిక్ పాండ్యా 15 బంతుల్లో 25పరుగులు, డేవిడ్‌మిల్లర్ 12 బంతుల్లో 21పరుగులునాటౌట్‌గా నిలిచాడు. లక్నోబౌలర్లలో మోహిసిన్‌ఖాన్,అవేశ్‌ఖాన్‌లు చెరోవికెట్‌తీయగలిగారు.



## ఆర్సీబీ బౌలర్ సిరాజ్ తీరుపై నెటిజన్ల ఫైర్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్ ఆటతోనే కాకుండా తరచూ ఆటగాళ్లమధ్యజరిగే ఘర్షణలతోనూ వార్తల్లో నిలుస్తోంది లక్నో సూపర్‌జెయింట్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీగంభీర్‌మధ్యజరిగిన గొడవ మర్చిపోకముందే మరోవివాదం తలెత్తింది. ఢిల్లీతోజరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ ఢిల్లీ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తో వాగ్వాదానికి దిగాడు. మధ్యలోకలగచేసుకున్న డేవిడ్ వర్నార్‌తోసైతం గొడవపడ్డాడు. ఢిల్లీకేపిటల్స్ ఓపెనర్లు ఫిల్‌సాల్ట్, డేవిడ్ వార్నర్లు మ్యాచ్‌లో ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లు కొడుతూ స్కోరుబోర్డును పరుగులుపెట్టించారు. ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ బౌలింగ్‌లోనూ దంచికొట్టాడు. బౌండరీతో సిరాజ్‌కు వర్నార్ వెల్కమ్ పలికితే సాల్ట్‌సైతం భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. ఐదో ఓవర్‌లో సిరాజ్ మళ్లీ బౌలింగ్‌కు వచ్చాడు. ఆ ఓవర్‌లో తొలిరెండు బంతులను స్టాండ్స్‌లోకి పంపిన సాల్డ్‌మూడో బంతికి నాలుగుపరుగులుచేసాడు. నాలుగోబంతి ఎత్తులోనుండి వెళ్లడంతో అంపైర్ వైడ్‌గా ప్రకటించకపోవడంతో సాల్ట్ లెగ్ ఎంపైర్‌వైపు చూసాడు. లెగ్ అంపైర్ బంతిని చెక్‌చేసి వైడ్‌అని ప్రకటించాడు. అపుడు సిరాజ్‌నుచూసి సాల్ట్ ఏదో అన్నాడు. దీనితో సిరాజ్ ఆగ్రహంగా సాల్ట్‌పైకి దూసుకెళ్లాడు. మధ్యలోకి వచ్చిన వర్నార్‌కు సిరాజ్‌వేలు చూపిస్తూ వార్నింగ్ ఇచ్చాడు. తర్వాత సాల్ట్‌వైపుచూస్తూ తన నోటిపై వేలుపెట్టి నోరుమూసుకో అనేవిధంగ ఆసైగచేసాడు. అక్కడే ఉన్న ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్ సిరాజ్‌ను అక్కడినుంచి తీసుకెళ్లాడు. దీనితో ఇపుడు సిరాజ్‌పై పలువురు నెటిజన్లు మండిపడుతున్నారు.

## పిన్నవయసులోనే జైస్వాల్ రికార్డు



**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్ ఐపిఎల్ 16వ సీజన్‌లో తన ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఆదివారం ఎస్సా ర్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో జైస్వాల్ కొత్తరికార్డు సాధించాడు. 27 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద ఐపిఎల్‌లో వెయ్యిపరుగులు పూర్తిచేసిన పిన్నవయసు బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. రెండో పిన్నవయస్కుడని జైశ్వాల్‌ను క్రికెటర్లుప్రశ ంసించారు. 21 ఏళ్ల 130 రోజుల్లో 34 ఇన్నింగ్స్‌లో జైశ్వాల్ ఈఫీట్‌సాధించాడు. జైస్వాల్‌కంటేముందు రిషబ్‌పంత్ 20ఏళ్ల 218 రోజులు 35 ఇన్నిం గ్స్‌లో వెయ్యిపరుగులుమార్క్ అందుకుని తొలిస్థానంలోనిలిచాడు.

## దాదాతో కోహ్లీ షేక్‌హ్యాండ్ నెట్టింట వైరల్!



**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ అధ్యక్షుడు టీమిండియా మాజీ సారథి సౌరబ్ గంగూలీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ మధ్యుద్య నెలకొన్న వివాదానికి తెరపడింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో గతనెల 15న ఢిల్లీకేపిటల్స్ రాయల్‌ఛాలెంజర్స్‌జట్లమధ్య జరిగిన తొలిమ్యాచ్ సందర్భంగా గంగూలీకి కరచాలనం ఇచ్చేందుకు విరాట్ విముఖత చూపించాడు. సోషల్‌మీడియాలో ఆసంఘటన వైరల్ అయింది. తాజాగా శనివారం మరోసారి రెండుజట్లమధ్యపోరుజరిగింది. ఇందులో బెంగళూరుపై ఢిల్లీ అద్భుత విజయం సాధించింది. ఈ క్రమంలోనూ ఆర్సీబీ బౌలర్ సిరాజ్ ఢిల్లీ బ్యాటర్‌సాల్ట్‌లమధ్య స్వల్ప వాగ్వాదంచోటుచేసుకుంది. అయితే అంపైర్లు ఆటగాళ్లకు సర్దిచెప్పడంతో ఆది అంతటితో ఆగిపోయింది. మ్యాచ్‌ముగిసిన తర్వాత మాత్రం ఆసక్తికరసంఘటన జరిగింది. గతమ్యాచ్‌లో సౌరభ్ గంగూలీ కోహ్లీ ఒకరినొకరు ఆగ్రహంగా చూసుకోడం కరచాలనంచేసుకోడానికి విముఖత చూపించడంవంటివి జరిగితే ఈసారి మాత్రం గంగూలీ వద్దకువెళ్లిన విరాట్ ఆతడితో కరచాలనంచేసి కాసేపు ముచ్చటించాడు. దీనితో సోషల్‌మీడియాలో ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేసారు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈసారి లక్నోతో మ్యాచ్‌జరిగితే గౌతమ్ గంభీర్ కోహ్లీ ఇలాగే కలిసిపోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షించారు.

## సన్స్‌ఆఫ్ సెహ్వాగ్‌తో కోహ్లీ సరదా!

**మొహాలి:** ఢిల్లీకేపిటల్స్, ఆర్సీబీ జట్లమధ్య జరిగినపోటీలో విరాట్‌కోహ్లీని చూసేందుకు ఢిల్లీనుంచి కూడా అభిమానులు తరలివచ్చారు. గతంలో ఢిల్లీలో కోహ్లీ నివసించడం పశ్చిమ్‌విహార్‌లోని అద్దె ఇంట్లో ఉండే ఆతడితో పరిచయస్తులు అందరూ ఈమ్యాచ్ వీక్షించేందుకువచ్చారు. తర్వాత గుర్‌గాంవ్‌లోని డిఎల్‌ఎఫ్ ఫేజ్‌వన్‌లో సొంత ఇంటికి మారారు. బాలి వుడ్ నటి అనుష్కశర్మతో పెళ్లి తర్వాత తన కాపురం మొత్తం ముంబయికి షిఫ్ట్‌చేసాడు కింగ్‌కోహ్లీ. ఆలిబాగ్ ఏరియాలోని బంగ్లాలో నివసిస్తున్నాడు. ఒకరకంగా విరాట్‌కోహ్లీ లోకల్‌బాయ్‌కావడంతో ఆతడినిచూడటానికి పెద్ద ఎత్తున ఫ్యాన్స్ వచ్చారు. మాజీ క్రికెటర్లుకూడా స్టేడియంలోకనిపించారు. టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్‌కుమారులు స్టేడియానికి వచ్చాఉడ. ఆర్యవీర్ సెహ్వాగ్, వేదాంత్ సెహ్వాగ్ విఐపి బాక్స్‌లోకూర్చుని మ్యాచ్ తిలకించారు. మ్యాచ్‌ముగిసిన తర్వాత ఇద్దరూ కోహ్లీని కలిసారు. వారితో సరదాగా ఫోటోలకు కోహ్లీ ఫోజులిచ్చాడు.

## జట్టులోంచి పోతాడనుకుంటే తల్లకిందులుచేస్తాడు!

### లక్నో జట్టుపై చెలరేగిన వృద్ధిమాన్‌సాహా



**అమ్మాదాబాద్:** ఐపిఎల్ ఆరంభ సీజన్‌నుంచి ఆడుతున్న అతికొద్ది మంది క్రికెటర్లలో వృద్ధిమాన్‌సాహా ఒకడు. వికెట్‌కీపర్ అనే ట్యాగ్‌లైన్ ఉండటంతో సాహా ఇన్నేళ్లయినా ఐపిఎల్‌లోకొనసాగుతూ వస్తున్నాడు. ఈ 16 ఏళ్లలో ఎన్నోజట్లకు ఆడిన సాహా మంచి అను భవం గడించాడు. గతేడాది సాహా గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లడం అరంగేట్రం ఏడాదిలోనే ఆజట్టు ఛాంపియన్‌గా నిలవడంతో సాహా జట్టులో రెగ్యులర్‌ప్లేయర్‌గా మారిపోయాడు.

తాజాగా ఐపిఎల్ 16వ సీజన్‌లో సాహా అంతగా రాణించిందిలేదు. ఒకటో రెండోమ్యాచ్‌ల్లో తన ప్రభావంచూపించిన సాహా త్వరగానే ఔట్ అయ్యాడు. వచ్చీరావడంతో బౌండరీలు సిక్సర్లు కొట్టాలనేప్రయత్నంతో వికెట్ పారేసుకున్నాడు. కెఎస్‌భరత్ లాంటి నాణ్యమైన వికెట్‌కీపర్ ఉన్నా పాండ్యామాత్రం సాహాకే అవకాశం ఇచ్చాడు. సాహాలో ఉన్న ప్రత్యేకత ఇక ఆడటంలేదు. జట్టులోచోటు ఉండదన్న పరిస్థితుల్లో బ్యాటింగ్‌తోరాణిస్తాడు. లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అదేజరిగింది. ఈ సైఈజన్లఓ సాహా తొలిసారి తన బ్యాటింగ్‌పవర్‌చూపించాడు. 43 బంతుల్లోనే 81 పరుగులుచేసినసాహా ఇన్నింగ్స్‌లో పదిఫోర్లు నాలుగుసిక్సర్లు లాగేసాడు.

# క్రెడిట్ కార్డులతో బీమా చెల్లింపులకు నో!

**న్యూఢిల్లీ, మే 7:** నగదు రహిత లావాదేవీలు ఇటీ వల విపరీతంగా పెరిగిపోయాయి. రానున్న మూడేళ్లలో రోజువారీ పేమెంట్స్‌లో సగం డిజి టల్ చెల్లింపులేనని నివేదికలు చెబుతున్నాయి.



క్రెడిట్ కార్డుల వినియోగం మధ్య విపరీతంగా పెరిగిపోతోంది. బీమా చెల్లింపుల నుంచి వివిధ రకాల వ్యాపార లావాదేవీల వరకు వినియోగ దారులు వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే దీనికి అతి త్వరలో బ్రేక్ పడనుంది. బీమా పాలసీపై తీసుకున్న లోన్లు తిరిగి చెల్లింపు విధా నంపై ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ తరహా లావాదేవీల్లో క్రెడిట్ కార్డు ద్వారా పేమెంట్ చేసే ఆప్షన్ నిలిపివేయాలని అన్ని జీవిత బీమా సంస్థ లను ఉద్దేశించి సర్క్యులర్ విడుదల చేసింది. ఈ సూచనను వెంటనే అమల్లోకి తేవాలని ఆదేశిం చింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్, 1999లోని సెక్షన్ 14 కింద ఈ సర్క్యు లర్‌ను ఐఆర్‌డిఎఐ జారీ చేసింది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ కూడా నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) టైర్-2 ఖాతాలలో సబ్‌స్క్రిప్షన్‌లు, కంట్రిబ్యూషన్‌ల కోసం క్రెడిట్ కార్డు చెల్లింపులు ఆమోదించడాన్ని నిలిపివేస్తున్నట్లు ఆగస్టు 2022 లో ప్రకటించింది. అప్పు తీసుకోవడమే పరమా వధి అన్నట్లు అంతగా అవసరంలేకున్నా బీమా పాలసీపై కస్టమర్లు రుణాలకు వెళ్తున్నట్లు ఐఆర్‌డిఎఐ గుర్తించిందని మార్కెట్ వర్గాలు చెబు తున్నాయి. ఈ ప్రక్రియ పేపర్ లెస్‌గా ఉండడం తో చాలాసులభంగా ఈలోన్లు ఆమోదం పొందు తున్నట్లు నిపుణులుపేర్కొంటున్నారు. అత్యవసర ఆర్థిక పరిస్థితుల్లో మిక్కిలి ఉపయోగకరమైన ఎంపికను తక్షణ అవసరాల కోసం ఎక్కువగా యాక్సెస్ చేస్తున్నట్లు రెగ్యులే టరీ దృష్టికి వెళ్లనట్లు భావిస్తు న్నారు.

## లాభాలను పంచుతున్న స్మాల్‌క్యాప్ షేర్లు

**ముంబై, మే 7:** వరుసగా స్మాల్ క్యాప్ షేర్లు తమ ప్రతాపాన్ని నిరూ పించుకుంటున్నాయి. తమను నమ్మి ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడి దారులకు దీర్ఘకాలంలో మంచి రాబడులను అందిస్తున్నాయి. స్టాక్ ఎంపికలోనే ఇదంతా ఉంటుందని నిపుణులు చెబుతుంటారు. మంచి ఫండమెంట్స్ చూసుకుని షేర్లలో పెట్టుబడులు పెట్టడం చాలా ముఖ్యం. కిల్బర్న్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ షేర్లు గడచిన 20 యేళ్ల కాలంలో పెట్టుబడి దారులు డబ్బును ఈ స్మాల్ క్యాప్ కంపెనీ 85 రెట్లు పెంచేసింది. తనను నమ్ముకున్న ఇన్వెస్టర్లకు కనకవర్షం కురిపిస్తూ మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. రూ.382.44 కోట్లు విలువైన స్మాల్‌క్యాప్ కంపెనీ గడచిన మూడు సంవత్సరాల్లో కూడా పెట్టుబడిదారులకు ఏకంగా 740 శాతం రాబడిని అందించింది. ఈ కంపెనీ పారిశ్రామిక ఉత్పత్తులను తయారు చేసే వ్యాపారంలో నిమగ్నమై ఉంది. మూడేళ్ల కిందట బిఎస్‌ఇలో షేర్ విలువ రూ.12.55 వద్ద ఉండ గా, ప్రస్తుతంమార్కెట్లో స్టాక్ ధర రూ. 106.05 వద్ద ఉంది. ఎవరైనా ఇన్వెస్టర్ మూడేళ్ల కిందట కిల్బర్న్ ఇంజినీరింగ్ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం రూ.8.45 లక్షలకు చేరుకుంది. అలాగే ఎవరైనా 20 యేళ్ల కిందట ఈ కంపెనీలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం దీర్ఘకాలం కొనసాగించి నట్లయితే రూ.85.5 లక్షలకు చేరుకుని ఉండేది.




## 10 నెలల గరిష్టానికి విదేశీ నిల్వలు!

**ముంబై, మే 7:** భారత విదేశీ మారక నిల్వలు 10 నెలల గరిష్టానికి చేరాయి. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తాజా గణాం కాల ప్రకారం ప్రస్తుత యేడాది ఏప్రిల్ 28తో ముగి సిన వారానికి విదేశీ మారక నిల్వలు అంతకుముందు వారంతో పోలిస్తే 4.5బిలియన్ డాలర్లు పెరిగి 588.78 బిలియన్ డాలర్లకు చేరాయి. రూపాయి మారకానికి మద్దతిస్తూ ఆర్‌బిఐ జోక్యం చేసుకోవడంతో నిల్వలు పెరిగాయి. విదేశీ మారక నిల్వల్లో సింహా భాగమైన కరెన్సీ ఆస్తుల విలువ 4.996 బిలియన్ డాలర్లు పెరిగి 519.485బిలియన్ డాలర్లకు చేరిందని ఆర్‌బిఐ తెలిపింది. అయితే బంగారం నిల్వలు 494 మిలియన్ డాలర్లు తగ్గి 45.657 బిలియన్ డాలర్లకు చేరాయి. దేశంలో 2021 అక్టోబర్‌లో ఎప్పుడూ లేనంతగా విదేశీ మారకపు నిల్వలు 645 బిలియన్ డాలర్ల గరిష్ట స్థాయికి చేరాయి. అయితే అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయిపై ఒత్తిడి తలెత్తడంతో ఆర్‌బిఐ చర్యలు చేపట్టింది. దానికోసం పెద్ద ఎత్తున డాలర్లు ఖర్చు చేసింది. దాంతో ఇటీవల విదేశీమారకపు నిల్వలు కొంత మేర తగ్గాయి. ఈ క్రమంలో ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడం, ద్రవ్యోల్బ ణం కట్టడి, మూలధన వ్యయంపై దృష్టి, కరెంట్ ఖాతా లోటు తగ్గడం వంటి అంశా లు విదేశీ మారక నిల్వలు పెరి గేందుకు దోహదపడ్డాయని ఆర్‌బిఐ పేర్కొంది.



## అదానీ, టాటా పవర్‌లకు లాభాల జోరు

**ముంబై, మే 7:** దేశంలో ప్రైవేట్ విద్యుత్ రంగ సంస్థ అదానీ పవర్ తాజాగా తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. దీనికి ముందు టాటాల నేతృత్వంలో నడుస్తున్న టాటా పవర్ కూడా అద్భుతమైన ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో అదానీ పవర్ కంపెనీ రూ.5,242 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.4,645.47 కోట్లుగా ఉంది. యేడాది ప్రాతిపదికన 13శాతం అధిక లాభాన్ని నమోదు చేసింది. 2023 మొత్తం ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికాల్లో కలిగి కంపెనీ రూ.10,727 కోట్లను నికర లాభంగా నమోదు చేసింది. ఇక టాటా పవర్ కూడా లాభాల విషయంలో ఏ మాత్రం తగ్గనంటూ మంచి ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో నికర లాభం రూ.939 కోట్లుగా నమోదు చేసింది. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 48శాతం అధికమైంది. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరుపై రూ.2 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి కంపెనీ లాభం 3,810 కోట్ల రూపాయలుగా నిలిచింది.




# వాణిజ్యం

## ఫోన్‌పేలో యుపిఐ లైట్ ఫీచర్

**ముంబై, మే 7:** యుపిఐ చెల్లింపులు రోజురోజుకూ పెరు గుతున్నాయి. చిన్న మొత్తాలకూ యుపిఐని వినియోగించడం ఇప్పుడు సర్వ సాధారణ మైంది. ఏ చిన్న వస్తువు కొన్నా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి బ్యాంకు ఖాతాలోని డబ్బులు చెల్లించొచ్చు. ఇందుకోసం యుపిఐ పిన్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు పిన్ ఎంటర్ చేసే పని కూడా లేకుండా మరింత సులభంగా చెల్లింపుల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) యుపిఐ లైట్ ఫీచర్‌ను తీసుకొచ్చిం ది. గతేడాది సెప్టెంబర్‌లోనే దీనిని ప్రవేశ పెట్టింది. ఇప్పటికే పేటిఎం ఈ ఫీచర్‌ను ప్రారం భించింది. తాజాగా ఫోన్‌పే కూడా అదే జాబితా లో చేరింది. యుపిఐ లైట్ అంటే చిన్న మొత్తాల డిజిటల్ చెల్లింపుల కోసం తీసు కొచ్చిన ఫీచర్. సాధారణంగా పేమెంట్ చేయా లంటే యుపిఐ పిన్ తప్పని సరి. ఈ ఫీచర్ యాక్టివేట్ చేసుకుంటే సింగిల్ క్లిక్‌తో పిన్ ఎంటర్‌చేసే పనిలేకుండా చెల్లిం పులు చేయొచ్చు. ఇందుకోసం వ్యాలెట్‌లో కొంత మొత్తం యాడ్ చేయాల్సి ఉంటుంది. ఒకేసారి గరిష్టంగా రూ.2వేల వరకు అమౌంట్ యాడ్ చేసుకోవచ్చు. ఒకసారి రూ.200 వరకూ లావా దేవీని సింగిల్ క్లిక్‌తో పూర్తి చేయొచ్చు. ఒకవేళ బ్యాంకు సేవల్లో అంతరాయం ఉన్నా పేమెంట్ చేయడానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. సత్వ రమే లావాదేవీ పూర్తి చేయొచ్చు.




## చాట్‌జిపిటికి ఇన్ఫోసిస్ నారాయణ్ మూర్తి ఓకే..

**వాషింగ్టన్, మే 7:** ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో ప్రస్తుతం సంచలనాలు సృష్టిస్తోంది ఏఐ టూల్ చాట్‌జిపిటి. ఇది మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాబోతోందని, లక్షల ఉద్యోగాలు రానున్న కాలంలో పోను న్నాయని వార్తలు వెల్లువెత్తుతున్నాయి. అయితే దీనిపై ఇన్ఫోసిస్ ఫౌండర్ ఎన్ నారాయణ మూర్తి తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. టెక్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన 76 యేళ్ల నారాయణ మూర్తి పెరుగుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలి జెన్స్ ఉపయోగం గురించి మాట్లాడారు. జానాన్ని పెంచుకునేందుకు చాట్‌జిపిటి ఆధునిక కాలంలో మంచి సాధనమని మూర్తి వెల్లడిం చారు. మానవ మెదడు చాలా శక్తి వంతమైనదని, ఇది చాట్‌జిపిటి లాంటి ఏఐ టూల్స్ కంటే అత్యుత్తమంగా అవసరానుగుణంగా మార్పులు చేసుకోగలదని అన్నారు. అందువల్ల వేగంగా చాట్‌జిపిటి విస్తరించడం తో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఇలాగే 80ల దశకంలో కోడ్ జనరేటర్లు వచ్చినప్పుడు యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోతుందని ఆందోళనలు వెల్లువెత్తాయని, అయితే మానవ మేధస్సు వాటి కంటే అత్యుత్తమ పనితీరుతో పెద్ద సమస్యలకు పరిష్కారా లను చూపారన్నారు.




## బ్లూస్టోన్‌లో టీమ్‌సెక్ 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి!

**బెంగళూరు, మే 7:** రతన్ టాటా మద్దతు గత బెంగళూరుకు చెందిన ఆభరణాల కంపెనీ బ్లూస్టోన్‌లో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని సింగపూర్ స్టేట్ ఇన్వెస్టర్ టీమ్‌సెక్ ఆలోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ పెట్టుబడి ద్వారా బ్లూస్టోన్‌లో సుమారు 20శాతం వాటా ఆ కంపెనీకి సొంతం కానుంది. తర్వాత క్రమంగా ఈ పెట్టుబడి 500 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని తెలిసింది. కరోనా మహమ్మారి తర్వాత క్రమంగా ఆభరణాలకు డిమాండ్‌పెరుగుతుంది. చైనా తర్వాత ఇండియా రెండవ అతిపెద్ద ఆభరణాలను వినియోగించే దేశంగా ఉంది. బ్లూస్టోన్ స్టోర్లను విస్తరించడానికి ఇదే సరైన సమయం. ఈ ఒప్పందం ద్వారా భారత్ మార్కెట్లో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ వ్యాపారం పుంజుకుంటుందని బ్లూస్టోన్ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని చర్చలు సఫలమైతే జులై-సెప్టెంబరు నాటికి డీల్ కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. బ్లూస్టోన్ 2024 నాటికి 300 స్టోర్లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ ఒప్పందం గురించి టీమ్‌సెక్ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.